ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్ కార్యకలాపాలు

**ANDHRA PRADESH**
**LEGISLATIVE COUNCIL DEBATES**

అధికార నివేదిక

# OFFICIAL REPORT

శుక్రవారం, ఆగస్టు 07, 2009

తొమ్మిదవ సమావేశము, సంపుటము V, సంబరు 5

విరోధినామ సంవత్సర శ్రావణ బ.1

**FRIDAY, THE 7TH AUGUST, 2009**

**NINTH SESSION, VOLUME V, NO.5**

**16 SRAVAN, 1931 S.E.**

* * * * *

శాసన పరిషత్తు సచివాలయము,
పబ్లిక్ గార్డెన్స్,
హైదరాబాద్ – 500 004.

**LEGISLATURE SECRETARIAT,**
**PUBLIC GARDENS,**
**HYDERABAD - 500 004.**

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| **ఛైర్మన్** | : | డా. ఎ. చక్రపాణి |
| **డెప్యూటీ ఛైర్మన్** | : | శ్రీ మహ్మద్ జానీ |
| **ఉపాధ్యక్షుల పేర్ల పట్టిక** | : | శ్రీ వి. భూపాల్‌రెడ్డి<br>శ్రీ వాసిరెడ్డి వరద రామారావు<br>డా. రాయపాటి శ్రీనివాస్<br>డా. మసాల పద్మజ |
| **కార్యదర్శి** | : | డా. ఎస్. రాజ సదారామ్ |
| **ప్రత్యేక కార్యదర్శి** | : | శ్రీ కె. గోపాల కృష్ణయ్య |
| **సంయుక్త కార్యదర్శులు** | : | శ్రీ డి. శివరావు<br>శ్రీ ఎం.వి.వి. సత్యానందం |
| **ఉప కార్యదర్శులు** | : | శ్రీ డి. నర్సింహులు<br>శ్రీ పి. సత్యనారాయణ<br>శ్రీ కె. సుభాష్ చంద్రబోస్<br>శ్రీ ఎ. రాంరెడ్డి |
| **సహాయ కార్యదర్శులు** | : | శ్రీమతి వి. గిరిజాసుందరి<br>శ్రీ ఎస్. జయరాం<br>శ్రీ కె. సత్యనారాయణరావు<br>శ్రీ మహ్మద్ జహీరుద్దీన్<br>శ్రీమతి ఎ. సత్య సాయి లక్ష్మి<br>శ్రీ జి. వెంకట కృష్ణ<br>శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు<br>శ్రీమతి వి. ప్రభ<br>శ్రీమతి వై. వెంకట రమణమ్మ |
| **మార్షల్** | : | శ్రీ ఆర్. సీతారామారావు |
| **చీఫ్ రిపోర్టర్** | : | శ్రీ ఎల్. తిరుమలరావు |

* * * * *

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు కార్యకలాపములు

## అధికార నివేదిక

**శుక్రవారం, ఆగస్టు 07, 2009**

### విషయ సూచిక


1. సభా కార్యక్రమము ః

విషయము : వాయిదా తీర్మానముల అనుమతి గురించి.

2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానాలు ః

3. స్వల్ప వ్యవధి ప్రశ్నలు ః

4. ప్రత్యేక ప్రస్తావనలు ః

5. అర్జీల సమర్పణ ః

6. సభాకార్యక్రమము ః

విషయము ః ప్రోటోకాల్, సౌకర్యాలు, విశేషాధికారాలతో సహా శాసనపరిషత్తు సభ్యుల విధులు, భాధ్యతలపై లఘుచర్చ చేపట్టడం గురించి.

7. 74 వ నియమం క్రింద హోం మంత్రి దృష్టికి తీసుకురాబడిన అంశం ః

విషయము ః శ్రీమతి నన్నపనేని రాజకుమారి మరో ముగ్గురు ఎం.ఎల్.సి.లు ఇచ్చిన నోటీసు నెం. 116 కు సంబందించిన చర్చ.

8. సంతాప ప్రతిపాదన ః

విషయం : మాజీ శాసనపరిషత్తు సభ్యులు శ్రీ బోళ్ల వెంకట సత్యనారాయణ మూర్తి గారి మృతిపట్ల సంతాప ప్రతిపాదన.

9. సభా సమక్షంలో ఉంచిన పత్రములు ః

10. ప్రభుత్వ ప్రతిపాదనలు ః

విషయము : 2009-2010 సవత్సరపు ఆర్థిక సమితుల సభ్యుల ఎన్నిక గురించి.

11. ప్రకటన ః

విషయము : 2009-2010 సవత్సరపు ఆర్థిక సమితుల ఎన్నికల కార్యక్రమ అనుసూచి గురించి.

12. లఘుచర్చ ః

విషయం : ఉన్నత మరియు సాంకేతిక విద్యపై చర్చ.


*****

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు

**2009, ఆగస్టు 07 వ తేది, శుక్రవారము**

తొమ్మిదవ సమావేశపు పదకొండవరోజు

(సభ ఉదయం గం.10.00 లకు ప్రారంభమయింది. అధ్యక్ష స్థానంలో గౌరవ ఛైర్మెన్ ఉన్నారు.)

## సభాకార్యక్రమము

### వాయిదా తీర్మానముల అనుమతి గురించి

MR. CHAIRMAN: The Adjournment Motion given notice of by Sri Puvvada Nageswara Rao Garu and others regarding acute scarcity of drinking water in Khammam, Nalgonda and Guntur Districts and need to divert drinking water from Nagarjunasagar to those districts has been disallowed.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు (అసెంబ్లి) : అధ్యక్షా, వర్షాలు లేక ప్రజలకు మంచినీళ్లు దొరికే పరిస్థితి లేదండీ. లెఫ్ట్ కెనాల్ కింద నల్గొండ, ఖమ్మం జిల్లాలలో, రైట్ కెనాల్ క్రింద గుంటూరు జిల్లాలో మంచినీళ్ల సమస్య ఉన్నది. ముందు త్రాగునీటి సమస్యను తీర్చాలి. చెరువులకు నీళ్లిచ్చి, ఆయా పరీవాహక ప్రాంతాలలోని ప్రజల దాహార్తిని తీర్చాలని కోరుతున్నాను.

MR. CHAIRMAN: (Addressing Sri Puvvada Nageswara Rao) Yesterday, we have discussed it in the B.A.C. You were there in the B.A.C. We will take up this matter on urgent basis.

The Adjournment Motion given notice of by Sri Cherupally Seetha Ramulu Garu regarding suicide deaths of farmers due to prevailing drought situation and financial problems in the state has been disallowed.

శ్రీ చేరుపల్లి సీతారాములు (అసెంబ్లి) : అధ్యక్షా, నిన్నటిరోజున నిజామాబాద్, ఆదిలాబాద్, మహబూబ్‌నగర్ జిల్లాలలో అయిదుగురు రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. వర్షాభావం వల్ల కరువు ఏర్పడి, వేసిన విత్తనాలు మొలకెత్తకపోవడంతో అప్పులు ఎక్కువై ఆత్మహత్యలకు పాల్పడుతున్న రైతుల సమస్యను సీరియస్ ఇష్యూగా తీసుకుని చర్చించాలని కోరుతున్నాను.

MR. CHAIRMAN: Now, I will not allow any discussion on the subject. We have decided in the B.A.C., to take up discussion on drought. The subject matter will come up for discussion on 19th.

### నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమధానాలు

### ERADICATION OF CORRUPTION

Q. No.91 (2780)

Question No.91 (2780) has been postponed at the request of the Member.

## స్థానిక సంస్థలకు గ్రాంటుల విడుదల

ప్రశ్న నెం. 92 (2518)

శ్రీ వి. భూపాల్ రెడి (మెదక్) ;

గౌరవనీయులైన పంచాయతీరాజ్ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) స్థానిక సంస్థలకు విడుదల చేస్తున్న గ్రాంట్లు చాలా తక్కువగా ఉండి, వాటి నిర్వహణ, అభివృద్ధి పనులకు సరిపోవడం లేదన్న విషయం వాస్తవమేనా;

ఆ) అయితే, వాటిని పెంచడం కోసం తీసుకుంటున్న చర్యలేమిటి;

ఇ) జిల్లా పరిషత్తులకు నేరుగా ఆర్ఆర్ఎం, ఎంఎస్‌పి గ్రాంట్లను విడుదల చేసేందుకు ఏదైనా ప్రతిపాదన ఉన్నదా?

పంచాయతీరాజ్ శాఖామంత్రి (శ్రీ బొత్సా సత్యనారాయణ) :

అ) లేదండీ.

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

ఇ) లేదండీ. అయితే, సంబంధిత జిల్లా ప్రజా పరిషత్తులు గుర్తించిన పనుల కోసం ఆర్ఆర్ఎం గ్రాంటు క్రింద కేటాయించిన 50 శాతం నిధులను ప్రత్యేకించడమవుతున్నది.

శ్రీ వి. భూపాల్‌రెడ్డి : అధ్యక్షా, మీరు ఇచ్చిన గ్రాంట్లు ఆర్ఆర్ఎం క్రింద వస్తున్నాయి. కానీ, స్థానికసంస్థలలో చాలా మంది ప్రజా ప్రతినిధులు ఈ ఫండ్స్ ఏవిధంగానూ ఉపయోగపడడంలేదు, ఇంకా ఏమన్నా అదనంగా ప్రభుత్వం ఇస్తే బాగుండుననే అభిప్రాయం వారిలో ఉన్నది. మీ ద్వారా నేను మంత్రిగారిని కోరేదేమంటే గత సంవత్సరం మండలానికి రూ.90లక్షలు ఇచ్చిన విధంగానే ఈ సంవత్సరం కూడా ఏదన్నా గ్రాంటు ఇస్తున్నారా అని అడుగుతున్నాను.

శ్రీ అరికెల నర్సారెడ్డి (నిజామాబాద్) : అధ్యక్షా, మీ ద్వారా మంత్రిగారిని కోరేదేమంటే ఎమ్‌పిటిసిలకు ఏడాదిన్నర కాలం నుండి గౌరవ వేతనం ఇవ్వడం లేదు. అది నిజమా కాదా, ఎప్పటిలోగా ఇస్తారు? మనం ఇచ్చేదే గౌరవ వేతనం, వారిని అగౌరవపరచేవిధంగా చేయడం కరెక్ట్ కాదు. జడ్‌పిటిసిలకు జిల్లా పరిషత్‌లోని జనరల్ ఫండ్ నుండి ఇచ్చి, ప్రభుత్వం నుండి వచ్చే గ్రాంటును అడ్జస్ట్ చేసుకుంటున్నారు. మా విన్నపమేమంటే ఎమ్‌పిటిసిలకు కూడా మండలంలోని జనరల్ ఫండ్ కింద ఇచ్చేసి గ్రాంట్ వచ్చినప్పుడు అడ్జస్ట్ చేసుకోమని మంత్రిగారికి రిక్వెస్ట్ చేస్తున్నాము.

శ్రీ బొత్సా సత్యనారాయణ : అధ్యక్షా, గౌరవ సభ్యులు గత సంవత్సరం రూ. 90 లక్షలు మండలానికి ఇచ్చారు, ఈ సంవత్సరం కూడా ఇస్తారా అని అడిగారు, ముఖ్యంగా పంచాయితీ రాజ్ వ్యవస్థకు ప్రభుత్వం నుండి రెండు రకాలుగా గ్రాంట్లు వస్తాయి. ఒకటి పంచాయితీరాజ్ కమిషనరేట్‌కు సంబంధించి రాష్ట్రంలో మినరల్స్‌కు

సంబంధించిన సెస్సు , పర్ కాపిటా గ్రాంటు, లేదా స్టేట్ ఫైనాన్స్, 12 వ ఫైనాన్స్ గ్రాంటు వంటివి, అలాగే ఎమ్‌పిటిసిలకు సంబంధించిన గౌరవ వేతనాలు గానీ, ఛైర్మన్లకు సంబంధించిన అలవెన్సులు గానీ, స్టాఫ్ తాలూకు అలవెన్సులు అన్నీ కలుపుకొని సుమారు రూ.1336కోట్ల రూపాయలు వరకు కమీషనరేటుకు వస్తుంది. ఇంజనీరింగ్ విభాగం కూడా ఒకటి ఉన్నది. పంచాయితీరాజ్ పరిధిలోని రోడ్లు గానీ, రహదార్లు, గ్రామాలలోని గ్రామ సచివాలయాలు గానీ రిమోట్ ఏరియాలలో ఉన్న వాటిగురించి గానీ సుమారు మూడువేల కోట్ల రూపాయలవరకు నిధులను రాష్ట్ర ప్రభుత్వం కేటాయించడం జరుగుతున్నది._అయితే, సభ్యులడిన ప్రశ్నకు వచ్చే సంవత్సరం గానీ, పై సంవత్సరం గానీ ఆర్థిక పరిస్థితిని చూసుకొని ఆలోచిస్తామని తెలియచేసున్నాను.

ఎమ్‌పిటిసిలకు ఏడాదిన్నర కాలంనుండి వేతనాలు రావడం లేదని సభ్యులు తెలిపారు. అది వాస్తవమే. ఈ బడ్జెట్ సమావేశాలలో బడ్జెట్ అప్రూవ్ అయిన తరువాత, ఒకటవ తారీఖున పాతవన్నీ కూడా చెల్లించడం జరుగుతుందని తెలియచేస్తున్నాను.

జడ్‌పిటిసిలకు సంబంధించిన గౌరవ వేతనాల, అలవెన్సులు జిల్లా పరిషత్ జనరల్ ఫండ్ నుండి తీసుకొని తరువాత అడ్జస్ట్ చేసుకోమని సభ్యులు తెలిపారు. ఇది మంచి సూచన. దీనిని పరిశీలించి, వీలైతే ఆచరణలో పెట్టడానికి ప్రయత్నం చేస్తాము.

ఉ. 10.10

శ్రీ చేరుపల్లి సీతారాములు :- స్థానిక సంస్థలకు అధికారాల బదలాయింపు విషయంలో 25 సంస్థలకు గాను, ఇప్పటికి 10 మాత్రమే బదలాయించారు. మిగతావి ఎప్పటివరకూ స్థానిక సంస్థలకు అధికారాలు బదలాయిస్తారో తెలియజేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ బొత్సా సత్యనారాయణ :- అధ్యక్షా, గౌరవ సభ్యులు అడిగినది దీనికి రిలేటివ్ కాకపోయినప్పటికీ కూడా 73వ రాజ్యాంగం ప్రకారం జరుగుతున్న స్థానిక సంస్థల అధికారాల గురించి మాట్లాడడం జరిగింది. దీనికి సంబంధించి 21 అధికారాలు ఉంటే, ఇప్పటికే 10 అధికారాల బదలాయింపులకు ప్రభుత్వం జీవోని ఇష్యూ చేయడం జరిగింది. అంతేకాదు, సుమారు నెలరోజుల క్రితం ఈ శాఖకు సంబంధించిన మంత్రులతోను, శాఖాధికారులతోను ఉన్నత స్థాయి సమావేశాన్ని నిర్వహించాము. తద్వారా అధికారాల బదలాయింపుకు సంబంధించి ఇంప్లిమెంట్ అయ్యేటట్లు కూడా ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఇచ్చినటువంటి 10 అధికారాలకి సంబంధించి ఏదైనా ఇంప్లిమెంట్ కాకపోయినా సభ్యుల దృష్టికి వస్తే తప్పకుండా వాటిమీద చర్య తీసుకుని, ఇంకా బాగా జరిగేటట్లుగా ప్రయత్నం చేస్తామని తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

## దేవాదుల ప్రాజెక్టు క్రింద నష్ట పరిహారం

ప్రశ్న నెం. 93 (2668)

సర్వశ్రీ బోదకుంటి వెంకటేశ్వర్లు(అసెంబ్లి), బాలసాని లక్ష్మీ నారాయణ(అసెంబ్లి), ఆరికెల నర్సారెడ్డి ;

గౌరవనీయులైన భారీ, మధ్య తరహా సాగునీటి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) వరంగల్లు జిల్లాలోని దేవాదుల ఎత్తిపోతల ప్రాజెక్టులో భాగంగా ఐనపూర్, అశ్వరావుపల్లి, బొమ్మకూర్ మున్నగువాటి చోట రిజర్వాయర్ల నిర్మాణానికి భూమిని సేకరించిన విషయం వాస్తవమేనా;

ఆ) భూ సేకరణ నష్టపరిహారాన్ని రైతులకు చెల్లించలేదన్న విషయం వాస్తవమేనా;

ఇ) అయితే, రైతులకు ఎప్పటిలోగా నష్టపరిహారాన్ని చెల్లించడమవుతుంది?

భారీ, మధ్య తరహా సాగునీటి శాఖ మంత్రి (శ్రీ పొన్నాల లక్ష్మయ్య) :

అ) జెసిఆర్‌డిఎల్ఐఎస్ ప్రాజెక్టు క్రింద నిర్మాణానికి భూమిని సేకరించడమయింది. అవి

1) ఐనపూర్ రిజర్వాయరు (IIవ దశ ఒప్పందం ప్రకారం తపాసపల్లిగా పేరు మార్చడమయింది) – 355 ఎకరాల భూమిని సేకరించడమయింది.

2) ఆశ్వరావుపల్లి రిజర్వాయరు – 832.241/2 ఎకరాల భూమిని సేకరించడమయింది.

3) బొమ్మకూర్ రిజర్వాయరు – 202 ఎకరాల భూమిని సేకరించడమయింది.

ఆ) లేదండీ.

ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ బోదకుంటి వెంకటేశ్వర్లు : అధ్యక్షా, భూ సేకరణ నష్టపరిహారాన్ని రైతులకు చెల్లించలేదన్న విషయం వాస్తవమేనా అన్న ప్రశ్నకు 'లేదండీ' అని సమాధానం ఇచ్చారు. వాస్తవంగా ఇప్పటికీ ఐనాపూర్‌లో ఒక 20 ఎకరాల వరకూ నష్టపరిహారం ఇవ్వవలసినవసరం ఉంది. ఆ రైతుల పేర్లు కూడా నా దగ్గర ఉన్నాయి. రెండు మాసాల క్రితం 20 ఎకరాల వరకూ పెండింగ్ ఉంటే వారికి ఇచ్చారు. ఇంకొక 20 ఎకరాలు పెండింగ్ ఉన్నది. బొమ్మకూర్ రిజర్వాయర్‌లో కూడా దాదాపు 35 ఎకరాలకు నష్టపరిహారం చెల్లించవలసినవసరం ఉన్నది. అసైన్డ్ భూములున్న రైతులకు పట్టాలు ఇవ్వడం జరిగింది. వాళ్లు కూడా చిన్న చిన్న స్మాల్ ఫార్మర్స్ వాళ్లు అమ్ముకుంటే వాళ్ళకేమో పట్టాపుస్తకాలు ఇచ్చారు. ఎవరైతే కొనుకున్నవారున్నారో వారికి నష్టపరిహారం ఇవ్వలేదు, ఇది వాస్తవమైన విషయమని గౌరవ మంత్రిగారికి మీ ద్వారా తెలియజేస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : లిస్ట్ పాస్ ఆన్ చెయ్యండి.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, తపాసపల్లి రిజర్వాయర్ క్రింద 20 ఎకరాలకు పేమెంట్ చేయనట్లుగా గౌరవ సభ్యులు ప్రస్థావిస్తున్నారు. సుమారు 326 ఎకరాల భూమికి గాను, కేవలం 6.26 ఎకరాలు కోర్టు కేసులో ఉంది. చివరిసారిగా 2006 నుంచి 326 ఎకరాలకు పేమెంట్ చేస్తూ ఉంటే, చివరిసారిగా 11-02-2009 నాడు 1.20 ఎకరాలకు మాత్రమే ఎక్స్‌గ్రేషియా పేమెంట్ చేయడం జరిగింది. మిగతా భూమి కోర్టు కేసులలో ఉన్నందున ప్రభుత్వ రికార్డుల వద్ద ఉన్న భూమి మాత్రమే అనగా సుమారు 6 ఎకరాలకు మాత్రమే, కోర్టు కేసులలో ఉన్నందున పే చెయ్యలేదు. ఏమైనా సమాచారం ఉంటే పంపించమనండి.

బొమ్మకూర్ రిజర్వాయర్‌కు సంబంధించి 35 ఎకరాలకు పేమెంట్ చెయ్యలేదన్నట్లుగా చెపుతున్నారు. ఆ రిజర్వాయర్‌కు సంబంధించి 236 ఎకరాల పై చిలుకు భూమికి మొత్తం నూటికి నూరు శాతం పేమెంట్ చేయడం జరిగింది. ఇందులో 202 ఎకరాలు పట్టా భూమి. మిగిలిన 33 ఎకరాలకు ఎక్స్‌గ్రేషియా చెల్లించడం జరిగింది.

ప్రభుత్వ సమాచారం మేరకు నూటికి నూరు శాతం పేమెంట్ చేసినట్లుగా ఉంది. ఒక వేళ ఏదన్నా పొరపాట్లు ఉంటే సరిదిద్దుకోవడానికి వివరాలు ఇమ్మని కోరుతున్నాను.

<u>అనంతపురం జిల్లాలో పర్యాటకాభివృద్ధి</u>

ప్రశ్న నెం. 94 (2570)

శ్రీ జి. తిప్పే స్వామి(అసెంబ్లి);

గౌరవనీయులైన పర్యాటక శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) రాష్ట్రంలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి;
ఆ) అనంతపురం జిల్లాలో పర్యాటకాన్ని అభివృద్ధి చేయడానికి ఏవైనా కొత్త విషయాలను తీసుకోవడం జరుగుతుందా; అందు నిమిత్తం కేటాయించిన మొత్తం ఎంత?

పర్యాటక శాఖ మంత్రి (డా. జె. గీతారెడ్డి) :

అ) రాష్ట్రంలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం ఈ క్రింది చర్యలను చేపట్టింది.

- కొత్త పర్యాటక గమ్యాలు, సర్క్యూట్లు, భారీ ఆదాయాన్ని సమకూర్చే ప్రాజెక్టులు, గ్రామీణ పర్యాటక కేంద్రాలను గుర్తించి, కేంద్రప్రభుత్వ ఆర్థిక సహాయంతోను, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సహాయంతోను అభివృద్ధి చేయడం.
- హోటళ్లు, రెస్టారెంట్లు, రహదారుల వెంబడి సౌకర్యాలు (వే-సైడ్ ఎమినిటీస్), పర్యాటక బస్సులు, వాటర్ ఫ్లీట్ వంటివాటి విషయంలో ప్రస్తుతమున్న సదుపాయాలను అంతర్జాతీయ ప్రమాణాలకు అప్‌గ్రేడ్ చేస్తూ కొత్త సదుపాయాలను కల్పించడం.
- ఆంధ్రప్రదేశ్‌లోని పర్యాటక సదుపాయాలపై అవగాహన కోసం మనదేశంలో, ఇతర దేశాలలో ప్రకటనల ద్వారా, వేడుకలు, ఉత్సవాలను ఏర్పాటు చేసి, విస్తృతంగా ప్రచారాన్ని ఇవ్వడం.

ఆ) అవునండీ.

అనంతపురం జిల్లాలో ఈ క్రింది కొత్త పర్యాటక ప్రాజెక్టులను చేపట్టాలని ప్రతిపాదించడమయింది.

(1) ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థ తాడిపత్రి వద్ద రూ.40 లక్షల ఖర్చుతో రహదారుల వెంబడి సౌకర్యాలను (వే-సైడ్ ఎమినిటీస్) ఏర్పాటు చేయడానికి ప్రతిపాదిస్తున్నది.

(2) గ్రామీణ పర్యాటకం క్రింద, రూ.100.00 లక్షల వ్యయంతో, ధర్మవరం ప్రాజెక్టును చేపట్టడమవుతుంది.

(3) రూ.50 లక్షల ఖర్చులతో అల్లూరుకోన/అల్లూరులోని కోన రంగనాథస్వామి దేవాలయంలో కొత్త ప్రాజెక్టులను చేపట్టాలని ప్రతిపాదించడమయింది.

(4) రూ.30 లక్షల వ్యయంతో శివరాంలోని శివ మయలేశ్వరస్వామి దేవాలయంలోనూ,

(5) రూ.40 లక్షల వ్యయంతో పూత్తూరు మండలం, కడవకల్లులోని చెన్నకేశవ దేవాలయంలోనూ,

(6) రూ.25 లక్షల వ్యయంతో కంబదూరులోని అక్కమ్మ దేవాలయంలోనూ,

(7) రూ.25 లక్షల ఖర్చుతో మలయనూరులోని శివ దేవాలయంలోనూ,

(8) రూ.100.00 లక్షలతో కోనకొండ్లలోని జైన్ సైట్‌లోనూ,

(9) రూ.50.00 లక్షలతో అనంతపురంలోని కల్లూరి సుబ్బారావు ప్రభుత్వ పురావస్తు మ్యూజియంలోనూ,

(10) రూ.25.00 లక్షల వ్యయంతో కోములి చెన్నకేశవస్వామి దేవాలయంలోనూ,

(11) రూ.150 లక్షల ఖర్చుతో అనంతపురంలో శిల్పాలయంలోనూ కొత్త ప్రాజెక్టులను చేపట్టాలని ప్రతిపాదించడమయింది.

శ్రీ జి. తిప్పే స్వామి ః అధ్యక్షా, చాలా సంతోషం. మంత్రిగారు మాట్లాడుతూ అనంతపురం జిల్లాలో ఏ.పి. టూరిజంకు సంబంధించి శాన్‌క్షన్ అయిన వివరాలు తెలియజేశారు. గౌరవనీయులు శ్రీ రాజశేఖర్ రెడ్డి గారు ముఖ్యమంత్రి అయిన తరువాత, పర్యాటక రంగానికి సంబంధించి గతంలో ఎన్నడూ లేనివిధంగా అనేకమైన నిధులను మంజూరు చేయడం జరిగింది. వారికి ఈ సందర్భంలో అభినందనలు తెలియజేస్తున్నాను. అనంతపురంజిల్లాలోని హైమవతి, రత్నగిరి, లేపాక్షి టూరిజమునకు సంబంధించి చాలా ప్రసిద్ధమైనటువంటి దేవాలయాలు. వీటిని సందర్శించినప్పుడు ఎటువంటి సౌకర్యాలు లేక చాలా అవస్థలు పడుతున్నారు. అనంతపురం జిల్లా మడకశిరలో ఒక కాటేజీ, రెస్టారెంట్‌ను నిర్మించవలసిందిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

డా. జె. గీతారెడ్డి ః అధ్యక్షా, అనంతపురం జిల్లాకి ఇంత శాన్‌క్షన్ చేసినా, ఇంకా కొరత ఉన్నట్లున్నది, సభ్యులు ఇంకా అడుగుతున్నారు. దాదాపు రూ.5 కోట్ల 40 లక్షలు ఇచ్చాము. ఇవ్వబోయేది సుమారు రూ.6 కోట్ల 35 లక్షలు, అనగా మొత్తం రూ.11 కోట్ల రూపాయలు రాజశేఖర్ రెడ్డి గారి ప్రభుత్వ హయాములో అనంతపురం జిల్లాకు కేటాయిస్తున్నాము. ఈ విధంగా పర్యాటక రంగంలో ఎప్పుడూ జరగలేదు. సభ్యులు అడగకముందే ఇవన్నీ గమనించిన టూరిజం శాఖ అనంతపురం జిల్లాకు సంబంధించి పలు చర్యలు చేపట్టడం జరిగింది. లేపాక్షిలో వే-సైడ్ ఎమినిటీస్‌కి సంబంధించి ఆల్‌రెడీ ఫన్‌క్షనింగ్ జరుగుతోంది, ఇందుకోసం 50 లక్షలు మంజూరు చేయడం జరిగింది. రత్నగిరి, హైమవతి, లేపాక్షిలో ఆర్చ్ గేట్, రెండు లక్షల రూపాయలతో టాయ్‌లెట్స్ కట్టించాము. హైమవతి, రత్నగిరులలో టూరిస్ట్ ఫెసిలిటీస్‌కి ఆల్‌రెడీ 50 లక్షలు ఖర్చు పెట్టడం జరిగింది. సిద్ధేశ్వరస్వామి ఆలయంలో ఒక మల్టీపర్పస్ హాల్ కట్టాము. సభ్యులు అడిగినట్లుగా మూడు ప్రాంతాలలో కట్టడం జరిగింది.

ఉ. 10.20

మీరు చెప్పినటువంటి మూడు ప్రాంతాల్లో ఆల్‌రెడీ కట్టడం జరిగింది. అయితే అన్నిటికి కలిపి కట్టమని అంటే అది సమంజసం కాదని నేను మనవి చేసుకుంటున్నాను.

శ్రీ జి. తిప్పేస్వామి : కాటేజ్‌స్ మేడమ్.

డా.జె. గీతా రెడ్డి : ప్రతి చోట అన్నీ ఉన్నాయి.

శ్రీ సింగం బసవ పున్నయ్య (అసెంబ్లి) : అధ్యక్షా, ఇటువంటి సెంటర్స్ ప్రతి జిల్లాలో ఉన్నాయి. కాబట్టి వాటి వివరాలన్నింటిని కన్సాలిడేటెడ్ చేసి గవర్నమెంట్‌కు రిపోర్టు ఇస్తే బాగుంటుంది. కాబట్టి మంత్రిగారిని కోరేదేమిటంటే, జిల్లా కలెక్టర్లకు డైరక్షన్ ఇచ్చి, స్థానిక ప్రజాప్రతినిధులతో కూర్చొని టూరిజం సెంటర్స్ ఏయే ఏజిల్లాల్లో ఏమేమి ఉన్నాయో కన్సాలిడేట్ చేసి ఒక రిపోర్టు తెప్పించుకుంటే బాగుంటుంది. అన్ని జిల్లాల నుండి ఆ విధంగా రిపోర్టులు తెప్పించుకోండి.

డా.జె. గీతారెడ్డి : తప్పకుండా తెప్పించుకుంటాము. చాలా చేశాం కాబట్టి మీ అందరికీ కూడా తెలియచేయవలసిన అవసరం ఉంది.

శ్రీ సింగం బసవ పున్నయ్య : మా అమరావతి గురించి పట్టించుకోండి.

డా.జె. గీతారెడ్డి : అమరావతిని పట్టించుకుంది మేమే. రాజశేఖర్‌రెడ్డిగారు మొట్టమెదటిసారి ముఖ్యమంత్రి అయినపుడు ఎంతో అభివృద్ధి పరిచారు.

(శ్రీ జి. తిప్పేస్వామి నుండి అంతరాయం)

మీరు (శ్రీ తిప్పేసామినుద్దేశించి) కోరుకునేది ఏమిటి?

శ్రీ జి.తిప్పేస్వామి : మడకశిరలో కాటేజ్‌స్ కట్టించాలి.

డా. జె. గీతారెడ్డి : పరిశీలిస్తామని మాత్రం చెప్పగల్గుతాను. అయితే మీకొక సజేషన్ ఏమిటంటే, అక్కడ మీరు ఫ్రీగా ల్యాండ్ ఇప్పించండి, అప్పుడు పబ్లిక్-ప్రయివేట్ పార్టనర్‌షిప్ కింద చేయిస్తాము.

శ్రీ కె. రోశయ్య (ఆర్థిక శాఖమంత్రి) : అధ్యక్షా, వాస్తవానికి ఈరోజు నాకు అసెంబ్లీ వర్కింగ్ డే. అయితే ఈ రోజు విద్యుత్‌శాఖకు సంబంధించిన ప్రశ్న నంబరు 98 పోస్ట్ చేశారు. ముఖ్యమంత్రిగారే విద్యుత్ శాఖను చూస్తున్నారు. అయితే ఈ సమావేశాల్లో ఆ శాఖకు సంబంధించిన ప్రశ్నలకు నేను సమాధానం చెప్పే విధంగా డెలిగేట్ చేశారు. అయితే నేను అసెంబ్లీకి వెళ్లాలి కాబట్టి, మీరు అనుమతిస్తే, ముందుగా 98 ప్రశ్నను టేకప్ చేయవలసిందిగా కోరుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : ఒ.కే.

## సి.పి.డి.సి.ఎల్. బకాయిలు

ప్రశ్న నం. 98 (2381)

శ్రీ బి. చెంగల్ రాయుడు (అసెంబ్లి) ;

గౌ.ముఖ్యమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా;

(అ) విద్యుత్ చౌర్యం బకాయిలను ప్రభుత్వం రద్దు చేసిన విషయం వాస్తవమేనా; అయితే ఆ వివరాలేమిటి;
(ఆ) దాని వల్ల లబ్ది పొందిన వినియోగదారులు ఎంత మంది;
(ఇ) సిపిడిసిఎల్ కాంపౌండింగు ఫీజుతోపాటు చౌర్యం బకాయిలను వసూలు చేస్తున్న విషయం కూడా నిజమేనా?

ముఖ్యమంత్రి తరపున ఆర్థిక మరియు శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి (శ్రీ కె.రోశయ్య):

(అ) లేదండీ. విద్యుత్ చౌర్యం బకాయిలు రెండు తరహాలుగా ఉన్నాయి. అంటే (ఎ) కాంపౌండింగు ఫీజు (బి) అసెస్‌మెంట్ మొత్తాలు, కాంపౌండింగు ఫీజు మాత్రమే మాఫీ చేస్తూ, 31-3-2008 తేదీ నాటికి విచారణలో ఉన్నట్టి 250 వాట్ల కనెక్టడ్ లోడ్ వరకు, రాష్ట్రంలోని 88,318 మంది గృహ వినియోగదారులపై పెండింగులో ఉన్న కేసుల్ని ఉపసంహరించుకోవలసిందిగా డిస్కామ్‌లను ఆదేశిస్తూ, ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేసింది. సుమారుగా రూ. 4.42 కోట్ల కాంపౌండింగు ఫీజును ప్రభుత్వం వసూలు చేయడం జరగదు. డిస్కామ్‌ల అంతర్గత సామర్థ్యాన్ని మెరుగుపరచుకోవడం ద్వారా లోటును తమ బడ్జెట్ కేటాయింపు నుండి రూ. 7.37 కోట్ల అసెస్‌మెంట్ మొత్తాన్ని భరించుకోవలసి ఉంటుంది. ఆ విధంగా ప్రభుత్వం విద్యుత్ చౌర్య అసెస్‌మెంట్ బకాయిలను మాఫీ చేయలేదు. 26-11-2008 తేదీ గల ఇంధనం శాఖ జి.ఓ.ఆర్.టి. నెం.379 ద్వారా, 88,318 మంది గృహ వినియోగదారుల కాంపౌండింగు ఫీజును మాత్రమే మాఫీ చేసింది.

(ఆ) ఆంధ్రప్రదేశ్‌లో 250 వాట్ల కంటే తక్కువ వాడుతున్న కేసులకు సంబంధించి 88,318 మంది గృహ వినియోగదారులు లబ్ది పొందుతున్నారు. అదే విధంగా, 250 వాట్లు, 1000 వాట్ల మధ్య ఉన్న కేసులలో, 18,094 మంది గృహ వినియోగదారులు లబ్ది పొందుతన్నారు. నాలుగు డిస్కామ్‌లలో మొత్తం 1,06,412 మంది గృహ వినియోగదారులు లబ్ది పొందుతున్నారు. ఎసిసిపిడిసిఎల్‌లో 250 వాట్ల కంటే తక్కువ వాడుతున్న కేసులలో 58,348 మంది గృహ వినియోగదారులు లబ్ది పొందుతున్నారు. అదే విధంగా, 250 వాట్లు 1000 వాట్ల మధ్య వాడుతున్న కేసులలో, 12,647 మంది గృహ వినియోగదారులు లబ్ది పొందుతున్నారు.

(ఇ) లేదండీ. 26-11-2008, జి.ఓ.ఆర్.టి. నం. 379 లో తెలియచేసిన పై కేసులలో సిపిడిసిఎల్ కాంపౌండింగు ఫీజును వసూలు చేయడం లేదు. అయితే పై జి.ఓ. వర్తించనట్టి నిందితుల నుండి, చౌర్యం కేసులలోని ఇతర కేటగిరీల వారి నుండి అసెస్‌మెంట్ మొత్తాలను కాంపౌండు ఫీజును వసూలు చేయడమవుతున్నది.

శ్రీ బి. చెంగల్ రాయుడు : అధ్యక్షా, కాంపౌండింగు ఫీజును వసూలు చేస్తూనే ఉన్నారు గవర్నమెంట్ జి.ఓ. జారీ చేసినప్పటికీ. హరిజన, గిరిజన బస్తీల్లో మీటర్లు ఇవ్వకుండానే విద్యుత్ ఛార్జీలు వసూలు చేస్తున్నారు. వారు రూ. 125 లు కట్టినా కూడా ఇంతవరకు మీటర్లు ఇవ్వలేదు. రాజశేఖర్‌రెడ్డిగారు ముఖ్యమంత్రి అవుతూనే లిటిగేషన్లో ఉన్న బకాయి కేసులన్నింటిని రద్దు చేసి, రిలీఫ్ ఇచ్చారు. అయితే ఇప్పుడు కొత్త సమస్య వచ్చి పడింది. ఈ సమస్య కేవలం సిపిడిసిఎల్ లోనే కాదు, నార్తరన్, ఈస్టర్న్, వెస్టర్న్ డిస్కామ్‌ల్లో కూడా ఉంది. మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరేదేమిటంటే, ఇప్పుడు ఏదయితే మీరు కాంపౌండింగు ఫీజు రద్దు చేశారో, అదే విధంగా హరిజన, గిరిజన బస్తీలతో పాటు, మిగతా వారికి కూడా వర్తింప చేయాలి. హరిజన, గిరిజన బస్తీల్లో పదిహేను, ఇరవై రోజులపాటు కరెంట్ ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారు. కడప జిల్లాలోనే కాదు, చిత్తూరు జిల్లాలో కూడా ఇదంతా జరుగుతున్నది. కాబట్టి తగు చర్య తీసుకుని, అవసరమైతే బకాయిలను ఇన్‌స్టాల్‌మెంట్లో అయినా వారి దగ్గర నుండి కట్టించుకోవాలని కోరుతున్నాను.

శ్రీమతి పుల్లా పద్మావతి (అసెంబ్లి) : అధ్యక్షా, వరంగల్ జిల్లాలోని అనేక ఎస్సీ కాలనీల్లో ముందుగా ఎటువంటి నోటీసులివ్వకుండా, పది, పదిహేను రోజుల పాటు కరెంట్ తీసేస్తున్నారు. మేము అధికారులతో మాట్లాడిన తర్వాత ఇవ్వడం జరుగుతోంది. మీ ద్వారా మంత్రిగారిని కోరేదేమిటంటే, విద్యుత్ బకాయిల్ని పూర్తిగా మాఫీ చేయడం గాని లేదా ఇన్‌స్టాల్‌మెంట్లో కట్టించుకునే ఆలోచన ఉందా?

శ్రీ చేరుపల్లి సీతారాములు : అధ్యక్షా, ఈ సమస్య అన్ని జిల్లాల్లో ఉంది. నాకున్న అభిప్రాయం ప్రకారం రైతులు కరెంటు బిల్లులు కట్టకపోతే ఇంటి కనెక్షన్లు కూడా డిస్‌కనెక్టు చేసేస్తున్నారు. ఇదేమైనా ప్రభుత్వ దృష్టికి వచ్చిందా? నల్గొండ జిల్లా మిర్యాలగూడ నియోజకవర్గంలో ఈ విధంగా ఇంటి విద్యుత్ కనెక్షన్లు డిస్‌కనెక్టు చేశారు. ఈ విషయం జిల్లా పరిషత్ సమావేశాల్లో కూడా చర్చకు వచ్చింది. చర్యలు తీసుకుంటామన్నారు. ఇంతవరకు తీసుకోలేదు. చర్యలు తీసుకునే ఆలోచన ఏమైనా ఉందా?

ఉ. 10.30

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, చెంగల్రాయుడు, పద్మావతి గార్లు అడిగినట్లు ఇది ఎస్ ఎస్‌టి బిసి క్యాటగరీ కాదు. క్వాంటమ్ ఆఫ్ కన్సంప్షన్ 250 వాట్స్ లోపల వాడేవారికి కనెక్షన్ తీసివేయడం ఉండదు. ఇందులో ఎన్నో క్యాటగరీలు ఉన్నాయి . 250 వాట్స్ వాడే కేసులలో 1894.. మంది ఉన్నారు . వారికి ఆ సదుపాయం ఉంది . ఇవి కాకుండా స్పెసిఫిక్‌గా ఉంటే ఇవ్వండి . తప్పకుండా తగు సమాచారం తెప్పించి అవసరమైతే తగుచర్యలు తీసుకోడానికి అభ్యంతరం లేదు.

శ్రీ చేరుపల్లి సీతారాములు : అధ్యక్షా, స్పెసిఫిక్‌గా మేము జడ్‌పి లో ఇచ్చాము . రైతులు కరంటు బిల్లు కట్టకపోతే ఇంటి కనెక్షన్ తీసివేశారు . ఆ సమాచారం ఇచ్చాము . అధికారులు మాకు అలాంటి అధికారం ఉంది, బిల్లులు కట్టకపోతే ఇంటి కనెక్షన్ తీసివేస్తామని చెబుతున్నారు .

శ్రీ కె . రోశయ్య : అధ్యక్షా, జడ్‌పి అనేది డిఫరెంట్ బాడీ . అక్కడ జరిగే చర్చల సారాంశం అధికారులు జవాబు చెప్పేది మన వద్దకు రాదు . మనం చేసుకునే చర్చలు ఇవి పార్లమెంటుకు పోవు . ఇవన్నీ రకరకాల బాడీస్‌గా ఎక్కడ ఏమి మాట్లాడారో, అక్కడ జరిగిన డిస్కషన్ చెప్పిన సమాధానం మన దగ్గర రికార్డులలో ఉండవు . మీ అందరికి తెలుసు, కొంచెం డబ్బు కలిగినవాళ్లు 7 గంటల ఉచిత

విద్యుత్ అర్హులైన రైతాంగానికి ఇస్తున్నాము . వారి దగ్గర బిల్ కట్టని పరిస్థితి లేదు . అర్హత లేకుండా పెద్ద పెద్ద మోటార్లు వుండి, వ్యవసాయ రంగానికి వాడుకునేప్పుడు కట్టకపోతే అనేక రకాలుగా అడుగుతారు . ఆ సందర్భంలో నేను కూడా వూహించి చెబుతున్నాను తప్ప ఇక్కడ సమాచారం ఉండిమాత్రం కాదు . ఇంటి కరంటు డిస్‌కనెక్ట్ చేస్తే అప్పుడైనా వచ్చి కడతారనే ఉద్దేశ్యం ఉండవచ్చు గానీ పేదవాడికి డిస్‌కనెక్ట్ చేసే ప్రశ్న లేదు . ఉచితవిద్యుత్తు పొందే అర్హత లేకుండా ఎలక్ట్రిసిటి బిల్స్ కట్టకపోతే మీకు తెలుసు 2004, మే, 14 వ తేదీని డా వై ఎస్ రాజశేఖర రెడ్డిగారు ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసే నాటికి విద్యుత్ బకాయిలు రు . 1287 కోట్లు ఉన్నాయి . వీటిన్నింటిపైన అప్పటి ప్రభుత్వం కొన్ని వేల కేసులు పెడితే వాటిని ఒక కలంపోటుతో రద్దుచేసి వారికి వెసులుబాటు కల్పించడంతో పాటు, ఉచితంగా ఇచ్చిన ప్రభుత్వం ఇది . ఎవరికయినా ఇబ్బంది ఉందని అంటే అది ఏ క్యాటగరిలో ఉందో తెలుసుకోవాలి . అలాంటిది ఉంటే సమాచారం ఇవ్వండి . అంతకంటే ఏమీ లేదు .

శ్రీ చేరుపల్లి సీతారాములు : అధ్యక్షా, నిబంధన ఉందని అధికారులు అంటున్నారు . దానిని మార్చే అవకాశం ఉందా ?

శ్రీ కె . రోశయ్య : అధ్యక్షా, వారు స్పెసిఫిక్‌గా కేసు ఏదన్నా చెబితే జవాబు చెబుతాను తప్ప వూహించి జవాబు చెప్పలేను .

<u>ప్రకాశం జిల్లాలో ఖనిజ సంపద</u>

ప్రశ్న నెం. 95 (2616)

సర్వశ్రీ దాచూరి రామిరెడ్డి (ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు), విటపు బాలసుబ్రమణ్యం (ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు), కె.ఎస్. లక్ష్మణరావు (కృష్ణా, గుంటూరు);

గౌరవనీయులైన గనులు, భూగర్భ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) ప్రకాశం జిల్లాలో లభ్యమయ్యే ఖనిజాల గురించి జీవావరణ శాఖ ఏదేని సర్వేను నిర్వహించిందా;
ఆ) అయితే, అక్కడ గుర్తించిన ఖనిజాల రకాలు ఏమిటి;
ఇ) చీమకుర్తి, మార్కాపురం గనుల నుండి వసూలు చేసిన సీనరేజి మొత్తం?

గనులు, భూగర్భ శాఖ మంత్రి (బి. శ్రీనివాసరెడ్డి) :

అ) అవునండి.
అ) ప్రకాశం జిల్లాలో భారత భూగర్భ సర్వే శాఖ గుర్తించిన ఖనిజాల రకాలను సభా సమక్షంలో వుంచ డమయింది.
ఇ) చీమకుర్తి, మార్కాపురం గనుల నుండి వసూలు చేసిన సీనరేజి ఫీజు వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

రూ. కోట్లలో

| ప్రదేశం | 2007 - 08 | 2008 - 09 |
|---|---|---|
| చీమకుర్తి (గెలాక్సీ గ్రానైట్) | 79.52 | 71.64 |
| మార్కాపురం (పలకలు) | 0.82 | 0.48 |

**ఖనిజాల మొత్తం ఆదాయం**

రూ. కోట్లలో

| కార్యాలయం | 2007 - 08 | 2008 – 09 |
|---|---|---|
| ఎడిఎంజి ఒంగోలు | 106.19 | 99.09 |
| ఎడిఎంజి మార్కాపురం | 5.53 | 3.05 |

శాసన పరిష్తతు ప్రశ్న నెం. 2616 లోని (బి) అనుబంధ ప్రశ్నకు సమాధానంగా సభా సమక్షంలో వుంచిన వివరణ.

మండలం వారీగా ఖనిజాల వివరాలు ( ప్రకాశం జిల్లా )

| వరుస సంఖ్య | మండలం పేరు | లభ్యంగా ఉన్న ఖనిజాలు | |
|---|---|---|---|
| 1 | ఒంగోలు | ఇనుప ధాతువు | గ్రావెల్ |
| 2 | టంగుటూరు | ఇనుప ధాతువు, మెకాసియస్ హెమటైట్ | గ్రావెల్ |
| 3 | కొత్తపట్నం | సిలికా ఇసుక | సాదారణ ఇసుక |
| 4 | ఎన్.జి.పాడు | ---- | ---- |
| 5 | చీమకుర్తి | గార్నెట్ | నల్ల గెలాక్సీ గ్రానైట్, రంగు గ్రానైట్ రోడ్ మెటల్, సాదారణ ఇసుక |
| 6 | మద్దిపాడు | ఇనుప ధాతువు | సాధారణ ఇసుక |
| 7 | ఎస్.ఎన్.పాడు | ఇనుప ధాతువు, గార్నెట్ | --- |
| 8 | అద్దంకి | ఇనుప ధాతువు | రోడ్ మెటల్ |
| 9 | కొరిసపాడు | ఇనుప ధాతువు | రోడ్ మెటల్ |
| 10 | జె. పంగుళూరు | --- | రోడ్ మెటల్, గ్రావెల్ |
| 11 | బల్లికురవ | --- | రంగు గ్రానైట్, రోడ్ మెటల్ |
| 12 | సంతమగులూరు | --- | నల్ల గ్రానైట్, రంగు గ్రానైట్, రోడ్ మెటల్ |
| 13 | మార్టూర్ | --- | రోడ్డు మెటల్, గ్రావెల్ |
| 14 | యెద్దనపూడి | --- | --- |
| 15 | చీరాల | సిలికా ఇసుక | సాధారణ ఇసుక |
| 16 | వేటపాలెం | సిలికా ఇసుక | సాధారణ ఇసుక |
| 17 | చినగంజం | సిలికా ఇసుక | సాధారణ ఇసుక |
| 18 | ఇంకొల్లు | ---- | --- |
| 19 | పర్చూర్ | --- | --- |

-2-

| వరుస సంఖ్య | మండలం పేరు | లభ్యంగా ఉన్న ఖనిజాలు | |
|---|---|---|---|
| 20 | కారంచేడు | --- | --- |
| 21 | కందుకూర్ | క్వార్ట్జ్, ఫెల్‌స్పార్ | --- |
| 22 | గుడ్లూరు | ఇనుప ధాతువు | --- |
| 23 | వి.వి.పాలెం | క్వార్ట్జ్ | రోడ్ మెటల్ |
| 24 | పొన్నలూరు | --- | |
| 25 | కొండెపి | క్వార్ట్జ్ | ---- |
| 26 | జరుగుమల్లి | --- | సాధారణ ఇసుక |
| 27 | ఎస్. కొండ | లాటరైట్ | గ్రావెల్ |
| 28 | ఉలవపాడు | --- | గ్రావెల్ |
| 29 | ఎల్. సముద్రం | క్వార్ట్జ్ | --- |
| 30 | కనిగిరి | క్వార్ట్జ్ | నల్ల గ్రానైట్, రోడ్ మెటల్ |
| 31 | హెచ్. ఎం. పాడు | క్వార్ట్జ్ | --- |
| 32 | పామూరు | క్వార్ట్జ్ | రంగు గ్రానైట్, రేమట్టి |
| 33 | వెలిగండ్ల | క్వార్ట్జ్ | రంగు గ్రానైట్ |
| 34 | సి.యస్.పురం | క్వార్ట్జ్ | --- |
| 35 | పి.సి.పల్లి | క్వార్ట్జ్ | నల్ల గ్రానైట్ |
| 36 | పొదిలి | క్వార్ట్జ్ | నల్ల గ్రానైట్ |
| 37 | కె.కె. మిట్ల | క్వార్ట్జ్ | పలక |
| 38 | మర్రిపూడి | --- | నల్ల గ్రానైట్ |
| 39 | దర్శి | క్వార్ట్జ్ | నల్ల గ్రానైట్, రంగు గ్రానైట్ |
| 40 | తాళ్లూరు | --- | నల్ల గెలాక్సీ, రంగు గ్రానైట్, రోడ్ మెటల్ |
| 41 | ముండ్లమూరు | --- | బ్లాక్ గ్రానైట్, రంగు గ్రానైట్ |
| 42 | దొనకొండ | బారైట్స్, క్వార్ట్జ్, పలక | పలక |
| 43 | కురిచేడు | క్వార్ట్జ్ | రోడ్ మెటల్ |
| 44 | తర్లుపాడు | బారైట్స్, క్వార్ట్జ్, పలక | పలక |

-3-

| వరుస సంఖ్య | మండలం పేరు | లభ్యంగా ఉన్న ఖనిజాలు | |
|---|---|---|---|
| 45 | మార్కాపురం | బా'రైట్స్, క్వార్జ్, పలక | పలక |
| 46 | దోర్నాల | --- | రోడ్ మెటల్ |
| 47 | పెదరావీడు | క్వార్జ్ | పలక |
| 48 | ఎర్రగొండపాలెం | బా'రైట్స్ | --- |
| 49 | త్రిపురాంతకం | ఇనుప ధాతువు | పలక |
| 50 | పుల్లలచెరువు | --- | పలక |
| 51 | గిద్దలూరు | బా'రైట్స్, క్వార్జ్ | రేమట్టి, రోడ్ మెటల్ |
| 52 | రేచర్ల | క్వార్జ్ | --- |
| 53 | కొమరోలు | క్వార్జ్ | --- |
| 54 | బెస్తవారిపేట | బా'రైట్స్, ఇనుప ధాతువు | పలక |
| 55 | కంభం | --- | పలక |
| 56 | అర్ధవీడు | బా'రైట్స్, ఇనుప ధాతువు | పలక |

బి. శ్రీనివాస రెడ్డి,
గనులు, భూగర్భ, చేనేత, జౌళి,
నూలు మిల్లుల శాఖ మంత్రి.

శ్రీ దాచూరి రామి రెడ్డి : అధ్యక్షా, మంత్రిగారు వివరంగా సమాధానం ఇచ్చినందుకు ధన్యవాదాలు . ఇందులో ముఖ్యమైనవి నాలుగు ప్రశ్నలు ఉన్నాయి . ఒకవైపు ప్రభుత్వం ఆదాయం పెంచుకోవాలని ప్రయత్నం చేస్తున్నది . మరొకవైపు గ్రానైట్స్ నుండి ఆదాయం తగ్గినట్లుగా మీరు ఇచ్చిన లెక్కలలో ఉంది . మొట్టమెదట ఈ పశువులకు సంబంధించిన పొలాన్ని గ్రానైట్ కంపెనీగా మార్చి నపుడు ఎంత డబ్బు సీలింగ్గా పెట్టాలని అనుకున్నారు ? తరువాత ఎప్పుడెప్పుడు తగ్గించారు ? ఈ రోజు క్యూబిక్మీటరు మీద ఎంత వసూలుచేస్తున్నారు? తగ్గించినందుకు ఆదాయం తగ్గిందా లేక ఉత్పత్తి తగ్గినందుకు ఆదాయం తగ్గిందా ? అనే విషయం అడుగుతున్నాను. జిల్లాలో చాలాచోట్ల ఇనుప ఖనిజం ఉన్నట్లు చెప్పారు . దానిని ఎవరయినా కంపెనీకి ఎంవోయు ఇచ్చి త్రవ్వకం చేయిస్తున్నారా ? గనులలో పనిచేసే కార్మికులు ఇతర రాష్ట్రాల ప్రాంతాల నుండి వచ్చి వున్నవారు చాలామంది ఉన్నారు . వారికి ఇండ్లు ఉండవు, కనీసం షెడ్లు, టాయిలెట్స్, మంచినీరు సౌకర్యాలు లేక క్వారీల పక్కన ఉన్న మురికినీళ్లలో కాపురాలు చేస్తూ, అనేక వ్యాధులకు గురి కావడంతో పాటు, ఎయిడ్స్ వంటి రోగాల బారిన కూడా పడి చాలామంది ఉన్నారు . కార్మిక చట్టం క్రింద వారికి పిఎఫ్, వంటి సదుపాయాలు కలుగుజేస్తారా? ఆర్ ఎల్ పురం పంచాయతీకి 5 శాతం రాయల్టీ చెల్లించారా ? చెల్లించకపోతే ఎప్పటిలోగా చెల్లిస్తారు ?

శ్రీ బి . శ్రీనివాస రెడ్డి : అధ్యక్షా, సభ్యులు చెప్పిన ప్రశ్నకు సమాధానం ఈ పశు క్షేత్రానికి సంబంధించి లీజు తగ్గించామని చెబుతున్నారు . వాస్తవానికి ఇందులో 7 బ్లాకులు క్యూబిక్ మీటరుకు రూ.10, 100 నుండి రూ. 44,900 వరకు వరకు గతంలో ఆఫర్ వచ్చింది . 7 బ్లాకులకు సంబంధించి లైసెన్సులు 18.12.2005 లో ఇచ్చి 1.9.2001 నుండి 18.12.2005 వరకు బదలాయింపు చేయడం జరిగింది . కానీ 5 బ్లాకులలో టెండర్లు తీసుకున్న తరువాత వివాదం లేపి వారు తీసుకున్న సొమ్మును తిరిగి చెల్లించనందున కార్పొరేషన్ ఆ ఎగ్రిమెంట్ క్యాన్సిల్చేశారు . ఇది ఇది టిడిపి టైంలో వారికి ఇచ్చినదానిని 17.3.2003 న రద్దుచేశారు. డైరెక్టరు, గనులు, భూగర్భ శాఖవారు లీజు బదలాయించి గనుల రద్దు పరచి తిరిగి ఖనిజాభివృద్ధి సంస్థకు 19.6.2003 న మంజూరుచేశారు. వారు హైకోర్టుకు వెళ్లగా మైనింగ్ ఫ్రాంచైజ్ ఫీజు ఖనిజాభివృద్ధి సంస్థకు చెల్లించే విషయంలో హైకోర్టు ఇందులో వారి వాదనతో ఏకీభవించక దానికి అనుకూలంగా తీర్పు ఇచ్చింది . ఈ రెండు వివాదాలపై డివిజన్ బెంచ్కి టెండరు దారులు, కార్పొరేషన్ అప్పీలు చేసి వున్నారు . ఈ రెండు అపీల్స్లో ఖనిజాభివృద్ధి సంస్థకు అనుకూలంగా తీర్పు వచ్చింది . దీనిని అనుసరించి టెండరు రద్దు చేసి దాదాపు 2 కోట్ల 51 లక్షల రూపాయల మైనింగ్ ఫీజు, రూ.2 కోట్ల 13 లక్షల వడ్డీ డిమాండ్ చేశాము. మళ్లీ ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ల్యాండ్స్ గ్లోబల్ టెండర్లు పెట్టడం జ రిగింది . మనకు దక్కిన మూడు బ్లాకులకు కలిపి 82 . 68 హెక్టార్లు మరియు కార్పొరేషన్ పి ఓబి ల్యాండ్ 19 . 43 హెక్టార్లకు కూడా కొత్త నిబంధన ప్రకారం ఆసక్తి వ్యక్తీకరణ నోటిఫికేషన్ జారీచేశారు . దానికి సంబంధించి 4 బ్లాకులు చేశారు . 1వ బ్లాకు 37 . 3 హెక్టార్ల విస్తీర్ణం . 11 దరఖాస్తులు వచ్చాయి . రెండవ బ్లాకు 33 . 14 హెక్టార్ల విస్తీర్ణం కలిగి ఉంది . దానికి ఒక దరఖాస్తు వచ్చింది . మూడవ బ్లాకుకు సంబంధించి 12 . 51 హెక్టార్ల విస్తీర్ణర కలిగి ఉంది . దీనికి ఎవరూ అప్లికేషన్ పెట్టలేదు . నాలుగవ బ్లాక్కు సంబంధించి 19 . 43 హెక్టార్ల విస్తీర్ణ కలిగిన దాంట్లో 9 మంది అప్లికేషన్ పెట్టడం జరిగింది . ఈ పై అప్లికేషన్లతో 1 . 4 కేటాయింపులు జివో నెం . టి 678, తేదీ 4 . 10, 2005 నాడు ఉన్నతస్థాయి కమిటీని నియమించి వారు నిర్ణయిచిన మేరకు చేయడం జరిగింది .

ఉ. 10.40

ఈ కమిటీలో ఈ క్రింది అధికారులు వున్నారు. సెక్రటరీ టు గవర్నమెంట్ ఇండస్ట్రీస్ అండ్ కామర్స్ – చెయిర్ పర్సన్, సెక్రటరీ, ఆర్థిక శాఖ – మెంబర్, విసి అండ్ ఎండి ఎపి ఎండిసి – మెంబర్, డిఎంజి మరియు విసి అండ్ ఎండి, ఎపిఎండిసి, మెంబర్. దానికి సంబంధించి ...

శ్రీ దాచూరి రామిరెడ్డి : టైమ్ తక్కువగా వుంది కాబట్టి, ఆ వివరాలను తరువాత పంపించండి. అయితే రాయల్టీ రేటును ఎప్పుడెప్పుడు తగ్గించారు, ఈ రోజుకు వున్న రేటు ఎంత అనేది చెప్పండి.

శ్రీ బి. శ్రీనివాస రెడ్డి : అధ్యక్షా, ఇటీవల సంభవించిన ఆర్థిక మాంద్యం వల్ల తమకు నష్టాలు వస్తున్నాయని, అందువల్ల అనేక సమస్యలు ఏర్పడి పనులన్నీ ఆగిపోతున్నాయని, గెలాక్సీ గ్రానైట్ కంపెనీల వారందరూ గౌరవ ముఖ్యమంత్రి గారి దగ్గరకు వచ్చి, తమకు ఏదైనా రాయితీ కల్పించాలని కోరిన వెంటనే 40 శాతం రిడక్షన్ ఇవ్వడం జరిగింది, వచ్చే సంవత్సరానికి 20 శాతం రిడక్షన్ ఇవ్వడం జరిగింది.

ఐరన్ ఓర్ గురించి కూడా అడిగారు. జింపెక్స్ కంపెనీ ఎక్కువ కోట్ చేయడం వల్ల వారికి ఐరన్ ఓర్ ఇవ్వడం జరిగింది.

శ్రీ జూపూడి ప్రభాకర రావు (నామినేటెడ్) : అధ్యక్షా, చీమకుర్తి గెలాక్సీ గ్రానైట్ కంపెనీ ప్రపంచ వ్యాప్తంగా పేరు గాంచింది. గ్లోబలైజేషన్ ఎఫెక్ట్ ఏ విధంగా వుంటుందనేదానికి ఒక చక్కని ఉదాహరణ ఇది. అక్కడ గనులు త్రవ్వడం వల్ల చుట్టుప్రక్కల మంచినీరు దొరకడంలేదు. అందువల్ల ఆ గ్రామంలో మంచినీటిని సరఫరా చేసే అవకాశం వుందా?

రెండో విషయం ఏమిటంటే, ఒంగోలు, సూరాయరెడ్డిపాలెం రైల్వే స్టేషన్ దగ్గర పెద్ద పెద్ద గ్రానైట్ బ్లాక్సను ఎక్స్‌పోర్ట్ చేయడం కోసం రోడ్లు ప్రక్కన పెట్టి వుంచడం వల్ల ఆ రైల్వే ట్రాక్ దాటి వెళ్లవలసిన గ్రామాలకు, అక్కడ ఫ్లైఓవర్ లేకపోవడం వల్ల, గంటల తరబడి బస్సులు, ఇతర ట్రాఫిక్ ఆగిపోతోంది. కాబట్టి అక్కడ ఒక బ్రిడ్జిని నిర్మించినట్లయితే బాగుంటుందని నేను మనవి చేస్తున్నాను.

ఇక మూడో విషయం ఏమిటంటే, ......

MR.CHAIRMAN: I am not allowing you. I have allowed 15 minutes on this subject. I have said that I will allow six supplementaries. Mr.Yadagiri you do not argue on this subject. Please, take your seat. I have decided not to give further time on this subject.

( అంతరాయం )

శ్రీ బి. శ్రీనివాసరెడ్డి : అధ్యక్షా, ప్రభాకర రావు గారు అడిగిన ప్రశ్నకు సమాధానం, చీమకుర్తికి మరియు ఆ చుట్టు ప్రక్కల గ్రామాలకు మంచినీటి సరఫరాకు సంబంధించి, ఈ మధ్యనే మన ముఖ్యమంత్రి డా. వైఎస్ రాజశేఖర రెడ్డి గారు రామతీర్థం రిజర్వాయర్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. దాని ద్వారా ఆ చుట్టుప్రక్కల వున్న గ్రామాలకు మంచినీటి సౌకర్యాన్ని కల్పించడం జరుగుతుంది. ఇక రెండో ప్రశ్న, ఫ్లై ఓవర్ గురించి అడిగారు, అది నాకు సంబంధించింది కాదు.

## వృత్తి విద్యాకోర్సులలో ఫీజు పెంపుదల

ప్రశ్న నెం. 96 (2599)

శ్రీ గిడుగు రుద్రరాజు (తూర్పుగోదావరి) ;

గౌరవనీయులైన న్యాయ, కోర్టులు, సాంకేతిక విద్య, ఐటిఐల శాఖా మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

(అ) ఇంజనీరింగ్ కళాశాలల్లో ఫీజులు పెంచడానికి ప్రభుత్వం నిర్ణయించిన విషయం వాస్తవమేనా;
(ఆ) అయితే ఆ వివరాలు ఏమిటి?

న్యాయ, కోర్టులు, సాంకేతిక విద్య, ఐటిఐల శాఖా మంత్రి (శ్రీ మోపిదేవి వెంకట రమణా రావు):

(అ) లేదండీ
(ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు

శ్రీ గిడుగు రుద్రరాజు : అధ్యక్షా, ప్రైవేటు ఇంజనీరింగ్ కళాశాలల్లో ఫీజు రీఎంబర్స్‌మెంట్ ద్వారా ఈ రాష్ట్ర ప్రభుత్వం సుమారు రు.2000 కోట్ల పైచిలుకు విద్యార్థులందరికీ సహాయం చేస్తోంది. అందుకు గాను రాష్ట్ర ప్రభుత్వాన్ని, మన రాష్ట్ర ముఖ్యమంత్రి గారిని మేము అభినందిస్తున్నాము. రాష్ట్రంలో ఎన్ని ఇంజనీరింగ్ కాలేజీలు వున్నాయి, అందులో క్యాటగిరీ ఎ – అంటే కన్వీనర్ కోటా క్రింద భర్తీ చేస్తున్న వివరాలు ఏమిటి, ఇక క్యాటగిరీ బి క్రింద ఎన్ని సీట్లు వున్నాయి, అట్లాగే ఫీజులు పెంచడం కోసం ఈ రాష్ట్ర ప్రభుత్వం ఏమైనా ఒక కమిటీని వేసిందా?

శ్రీ చుక్కా రామయ్య (నల్గొండ, వరంగల్, ఖమ్మం) : అధ్యక్షా, ఎన్ఐటిస్‌లో మీరు స్పెసిఫై చేసిన ఫీజు కన్నా రూ.10000 ఎక్కువ తీసుకుంటున్నారనే విషయం మీ దృష్టికి వచ్చిందా? ఒకవేళ మీ దృష్టికి వచ్చినట్లయితే ఫీజు రీఎంబర్స్ చేయాలనే అభిప్రాయం మీకు వుందా ?

శ్రీ బి. మోహన్ రెడ్డి : అధ్యక్షా, చాలా ఇంజనీరింగ్ కళాశాలల్లో బోధించేందుకు లెక్చరర్లు, ప్రొఫెసర్ల కొరత వున్న విషయం వాస్తవమేనా, అయినట్లయితే ఆ సమస్యను ఎట్లా అధిగమిస్తారు?

శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు : అధ్యక్షా, ఇంజనీరింగ్ కాలేజీలు ఇబ్బడి ముబ్బడిగా అయిపోయాయి. పుట్ట గొడుగులలాగా, భవనాలు లేకుండానే కొత్తగా ఇంజనీరింగ్ కాలేజీలు వచ్చాయి. అధ్యాపకుల కొరత వుంది. నేను రాష్ట్ర ప్రభుత్వాన్ని తమరి ద్వారా అడిగేదేమిటంటే, మనకు వరల్డ్ బ్యాంకు స్కీమ్ ఒకటుంది. అక్రిడిటెడ్ ఇంజనీరింగ్ కాలేజీలకు వరల్డ్ బ్యాంక్ స్కీమ్ తీసుకొచ్చి ఎక్కువ కళాశాలలకు వరల్డ్ బ్యాంకు లోన్స్ ఇప్పించి, తద్వారా ఆర్ అండ్ బి డవలప్ చేసినట్లయితే ఈ రాష్ట్రంలో మంచి ప్రొఫెసర్స్‌ను తయారు చేసుకునే అవకాశం వుంది.

ఈ రాష్ట్రంలో మూడు ఇంజనీరింగ్ కళాశాలలకు మాత్రమే వరల్డ్ బ్యాంక్ స్కీమ్ మంజూరైంది. అవి బాపట్ల, నంద్యాల, ఘటకేసర్ కళాశాలలు. అందువల్ల అక్రెడిటెడ్ కళాశాలలకు వరల్డ్ బ్యాంకు స్కీమ్ను తీసుకొచ్చే ఆలోచన ఈ ప్రభుత్వానికి ఏమైనా వుందా అనేది చెప్పాలని తమరి ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

డా. కె. నాగేశ్వర్ (మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాదు) : సర్, మేనేజ్‌మెంట్ కోటా క్రింద ఫిల్ అవుతున్న సీట్లలో ప్రభుత్వం నిర్దేశించిన ఫీజుల కన్నా చాలా ఎక్కువ వసూలు చేస్తున్నారని గతంలో ఈ సభలో సుధాకర రెడ్డి గారు అడిగినపుడు నేను సాక్ష్యాధారాలతో, ఆర్.చెంగారెడ్డి గారు మంత్రిగా వున్నపుడు చూపించాను. దానిపైన చర్యలు తీసుకుంటాని అన్నారు కాని, ఇంత వరకూ ఏ చర్యలు తీసుకున్నారో మాకు చెప్పలేదు, సభకు చెప్పలేదు. మేము మాట్లాడుతున్నాము, మంత్రులు పరిశీలిస్తామని అంటారు, సమావేశాలు పెడతామని అంటారు.

ఆ పరిశీలనా లేదు, సమావేశాలూ లేవు, చర్యలూ లేవు. మేము టాకింగ్ క్లబ్స్‌లో మెంబర్స్‌గా మారిపోతున్నాము. దయచేసి ఈ విషయంలో ప్రభుత్వం ఏ చర్యలు తీసుకుందో చెప్పాలని తమరి ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డి (కడప, అనంతపూర్, కర్నూలు) : అధ్యక్షా, మేనేజ్‌మెంట్ కోటాలో ఎంసెట్ వ్రాయని విద్యార్థులకు, అట్లాగే క్వాలిఫై కాని విద్యార్థులను లక్షలాది రూపాయలను డొనేషన్ల రూపంలో తీసుకుని చేర్చుకున్న విషయం వాస్తవమేనా?

ఉ. 10.50

(అంతరాయం)

శ్రీ తేలుకుట్ల గోపాల వెంకట కృష్ణారెడ్డి : అధ్యక్షా, టాకింగ్ క్లబ్‌అనే మాట అభ్యంతరకరం. తమరు పరిశీలించి రికార్డుల నుండి తొలగించాలని కోరుతున్నాను.

డా. కె. నాగేశ్వర్: అధ్యక్షా, రికార్డుల నుండి దానిని తొలగించండి. నేను దానిని ఉపసంహరించుకుంటు న్నాను. దానికిగాను క్షమించమంటున్నాను. కానీ నేను అడిగిన దానికి సమాధానం చెప్పమనండి. తీసుకున్న చర్యలు చెప్పమనండి.

మిస్టర్ ఛైర్మన్: ' టీ 'బ్రేక్‌లో పంపిస్తారు.

శ్రీ ఎం.వి. వెంకటరమణారావు: గౌరవ సభ్యులు రుద్రరాజుగారు అడిగిన దానికి సమాధానం 2009-10 సంవత్సరానికిగాను ఆంధ్ర రాష్ట్రంలో 639 ఇంజనీరింగ్ కాలేజీలు వచ్చాయి. మొత్తం మీద 2,18,765 ఇంజనీ రింగ్ సీట్లు రాష్ట్రంలో ఉన్నాయి. 270 కాలేజీలలో 16,115 సీట్లు అవైలబిలిటి ఉంది. అందులో కన్వీనర్ కోటా కింద 70 శాతం, మేనేజ్‌మెంట్ కోటా క్యాటగిరి 'బి' క్రింద 30 శాతం సీట్లు పెట్టించడం జరుగుతుంది. ఈ ఫీజు పెంచే విధానానికి సంబంధించి రాష్ట్రంలో సుప్రీం కోర్ట్ డైరెక్షన్ ఆధారం చేసుకొని 2003-04వ సంవత్సరంలో అడ్మి షన్ ఫీజ్ రెగ్యులేషన్ కమిటి కాన్స్‌టిట్యూట్ చేయడం జరిగింది. ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి కూర్చొని రాష్ట్రం మొత్తం కాకుండా దేశం మొత్తం మీద ఇంజనీరింగ్ కాలేజీలు ఇతర ఇన్‌ట్యూషన్స్ ఫీజులు పెంచే విషయంలో సమావేశాన్ని నిర్వహిస్తుంది. దానిని ఆధారం చేసుకొని జి.ఓ.ఆర్.టి. నెం:371 ఉన్నత విద్యాశాఖ డిపార్ట్‌మెంట్

17.5.07న ప్రొఫెషనల్ కోర్సులు బోధిస్తున్న ప్రైవేట్ అన్ఎయిడెడ్ విద్యాసంస్థలలో ట్యూషన్ ఫీజు క్రమబద్ధీకరించడానికి రెగ్యులేటరీ కమిటి ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కమిటి 2006-07, 2007-08,2008-09, 2009-10కిగాను ప్రైవేట్ అన్ఎయిడెడ్ ప్రొఫెషనల్ కాలేజీలలో ఇంజనీరింగ్, ఆర్కిటెక్చర్, ఫార్మసీ, ఎంబిఏ., ఎంసిఏ., కోర్సులలో ఫీజు నిర్ధారించడం జరుగుతుంది. అన్ఎయిడెడ్ మైనారిటి, నాన్ మైనారిటి విద్యాసంస్థలలో ఫీజు నిర్ధారించడానికి కమిటి ఉంటుంది, కానీ ఈ ఫీజు పెంచే విధానంలో ప్రభుత్వ ప్రమేయం లేదు. 2009-10కి ఈ ఫీజు పెంచరాదని నిర్ధారణ చేయడం జరిగింది. ఈ కమిటి తీసుకున్న అంశాలలో భాగంగా యుజిసి., పే స్కేల్స్ ఇంప్లిమెంట్ చేయకపోవడం ఒక అంశం. అలాగే ఇన్ఫ్లేషన్ ప్రభావం దృష్టిలో పెట్టుకొని ఈ సంవత్సరానికి ఫీజు పెంచకూడదని కమిటి నిర్ధారణ చేయడం జరిగింది. గౌరవ సభ్యులు చుక్కా రామయ్యగారు మాట్లాడారు. మేనేజ్మెంట్ బిల్డింగ్ కన్స్ట్రక్షన్ పేరుతో లేకుంటే, ఎన్ఐటిలలో రూ.10,000 వసూలు చేస్తారనే అంశాలు వారు తెలిపారు. గౌరవసభ్యుల ద్వారా ఈ అంశాన్ని తెలుసుకున్నాము. దానిని పరిశీలన చేస్తాము. రూ.10,000 ఫీజు రీఇంబర్స్మెంట్ అనేది లేదు. స్పెసిఫిక్గా అంశాన్ని వారు తెలిపారు. పరిశీలన చేసి గౌరవసభ్యులకు తగిన సమాధానాన్ని తెలియచేస్తాను. మోహన్రెడ్డిగారు మాట్లాడుతూ, చాలా కాలేజీలు రాష్ట్రంలో పని చేస్తున్నాయి, సరైన స్టాఫ్ లేదన్నారు. ఈ స్టాఫ్ రిక్రూట్మెంట్కి సంబంధించి ఉన్న కాలేజీలు, పాత కాలేజీలు, సరైన ఫాకల్టీ ఫెసిలిటి, ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఉందా లేదాఅనే అంశాల మీద గౌరవ ముఖ్యమంత్రిగారి సమక్షంలో ఈ మధ్యనే ఒక టాస్క్ ఫోర్స్ కమిటి ఏర్పాటు చేయాలనే ఆలోచన చేయడం జరిగింది. ఈ కమిటిలో నిపుణులైన వారిని సభ్యులుగా చేసి, సదరు కమిటి రాష్ట్రంలో ఉన్న కాలేజీలను తనిఖీ చేసి ప్రభుత్వం నిర్ణయించిన నిబంధనలకు అనుగుణంగా నడుస్తున్నాయా లేదా పరిశీలన చేసి ఆ నిబంధనల పరిధిలో రాకుండా నడుస్తున్న కాలేజీలన్నింటి మీద తప్పకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

డా. కె. నాగేశ్వర్: అధ్యక్షా, ఇందాక నేను అన్న మాట అభ్యంతరకమైనదని అంటే నేను క్షమాపణ అడిగాను. మరి దాని మీద తీసుకున్న చర్యలేమిటని అంటే, చెప్పలేదు. నేను అడ్మిషన్ లిస్ట్ సభ ముందు ఉంచి తమకు అందించాను. ఎక్కడ చూసినా, తండ్రి పేరు, అభ్యర్థి పేరు తప్ప మరేమీ లేదు. రిజిస్ట్రేషన్ ఫీజు తీసుకుంటున్నారని మంత్రిగారికి డి.డి. చూపించాను. పేపర్ అడ్వైర్టైజ్మెంట్ కూడా కాపీ ఇచ్చాను. సభలో మంత్రిగారు ఏమయ్యిందో, చర్య తీసుకుంటామన్నారు. ఇప్పటికీ సమాధానం చెప్పడం లేదు. ఇందాక మేము ఆవేదనతో అన్న పదం, ఎవరినీ అవమానపరచే పదం కాదు. ప్రజలకు న్యాయం జరగడం లేదు. అందుకే అన్నాము.

శ్రీ ఎం.వి. వెంకటరమణారావు: గౌరవసభ్యులు నాగేశ్వర్, మోహన్రెడ్డి, చుక్కా రామయ్య, సుబ్బారెడ్డి మొదలైన సభ్యులందరూ లేవనెత్తిన అంశాలు ఫీజు, డొనేషన్, సరైన సదుపాయాలు మొదలైన కామన్ అంశాల మీద మాట్లాడడం జరిగింది. వాటన్నింటిని దృష్టిలో పెట్టుకొన్నాము. ఇంజనీరింగ్ కాలేజీలు ఇప్పటివరకూ సర్వైవల్ అవుతున్నాయంటే, గౌరవ ముఖ్యమంత్రిగారిచ్చిన ఫీజ్ రీఇంబర్స్మెంట్. దాని ద్వారా దాదాపు రాష్ట్రంలో ప్రతీ పేదవాడు సాంకేతిక విద్యా రంగంలో ముందు వెళ్లడానికి ప్రభుత్వం ప్రోత్సాహం ఇస్తున్నది. సహాయ సహకారాలను అందిస్తోంది.

(అంతరాయం)

అన్ని రకాల సౌకర్యాలు ప్రభుత్వం ద్వారా కల్పిస్తున్నప్పటికీ ఈ సంవత్సరం రూ.2,000కోట్లు ఫీజ్ రీఇంబర్స్మెంట్ కల్పిస్తున్నా కొన్ని కొన్ని కాలేజీలు మిస్యూజ్ చేస్తున్నాయి. గౌరవ సభ్యులకు తెలియచేసేదేమంటే, అనేక అంశాలలో తప్పులు జరుగుతున్నాయన్నారు. వాటన్నింటిని క్రమబద్ధీకరణ చేస్తూ అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తూ, వాటి

తోబాటు ప్రభుత్వం కలగచేస్తున్న ఫీజ్ రీఇంబర్స్‌మెంట్ ద్వారా విద్యార్థులు లబ్ధిపొందాలనే దృక్పథంతో టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయడం జరిగింది. దీని ద్వారా లేవనెత్తిన అంశాలు పరిగణనలో తీసుకొని అటువంటి అంశాలు, ఏఐ సిటి., నిర్ణయించిన నిబంధనలకు లోబడకుండా ఉన్న కాలేజీలు ఉంటే వాటిపై చర్య తీసుకోవడం జరిగింది. నాగేశ్వ ర్‌గారు లేవనెత్తిన అంశం, గత సభలో సాక్ష్యాధారాలతో లేవనెత్తాను, సరైన సమాధానం ఇవ్వలేదన్నారు. గతంలో జరిగిన అంశం ప్రస్తుతం నా నోటీసులో ఆ సబ్జక్ట్ లేదు. అయినా, గౌరవసభ్యులు ఈ అంశం లేవనెత్తారు కాబట్టి సంబంధిత అధికారులతో మాట్లాడి అటువంటి అంశం జరిగి ఉంటే పరిశీలన చేసి తప్పకుండా న్యాయమైన చర్య తీసుకోవడం జరుగుతుందని తమ ద్వారా తెలియచేస్తున్నాను.

( అంతరాయం )

శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డిః పరీక్ష రాయని వారిని కూడా తీసుకున్నారు.

(అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్ః రికార్డులోకి ఏదీ రాదు. అంతే. వారు చెప్పారు, పరిశీలిస్తానన్నారు.

## <u>ఫ్లోరైడు బాధిత గ్రామాలకు రక్షిత మంచినీరు</u>

ప్రశ్న నెంః 97 (283)

సర్వశ్రీ పువ్వాడ నాగేశ్వరరావు, జల్లి విల్సన్(అసెంబ్లి), పోచింరెడ్డి సుబ్బారెడ్డి;

గౌ. గ్రామీణ నీటి సరఫరా శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా;

అ) ఫ్లోరైడుకు గురయిన గ్రామాలకు రక్షిత త్రాగునీటిని సమకూర్చడానికి ప్రభుత్వం ఇటీవల ఏవేని ప్రత్యేక పథ కాలను రూపొందించిందా;

ఆ) అయితే, ఆ వివరాలేమిటి;

ఇ) ఫ్లోరైడుకు గురైన వ్యక్తులు, రోగులను రక్షించడానికి తీసుకోదలచిన చర్యలేమిటి?

గ్రామీణ నీటి సరఫరా శాఖ మంత్రి (శ్రీ పి. విశ్వరూప్):

అ) అవునండి

ఆ) 1. ప్రభుత్వం రూ.1,886.28 కోట్ల అంచనా వ్యయంతో ఫ్లోరైడుకు గురయిన ప్రభావిత జనా వాసా లకు వర్తింప చేస్తూ 88 సిపిడబ్ల్యుఎస్ కేంద్ర రక్షిత నీటి సరఫరా పథకాలను చేపట్టింది.

2. ప్రభుత్వం రూ.59.76 కోట్ల అంచనా వ్యయంతో 839 ఫ్లోరైడుకు గురైన జనావాసాలకు వర్తింప చేస్తూ పిడబ్ల్యుఎస్ (రక్షిత నీటి సరఫరా) పథకాలను చేపట్టింది.

3. రూ.9.00 కోట్ల వ్యయంతో 3,000 వరదపు నీటిని వడిసిపట్టే నిర్మాణాలు మంజూరు అయ్యాయి. వాటి పని అమలు జరుగుతున్నది.

4 ఫ్లోరైడుకు గురయిన 35 జనావాసాలలో సురక్షిత త్రాగునీటిని సమకూర్చడానికి నల్గొండ జిల్లాలో రూ.2.10 కోట్ల వ్యయంతో 35 ఉరనీలను మంజూరు చేయడమయింది.

5 ఫ్లోరైడుకు గురైన జనావాసాలలో రూ.15.50 కోట్ల అంచనా వ్యయంతో 150 ఆర్.ఓ. ప్లాంట్లను చేపట్టడమయింది.

6 విడవిడిగా కుటుంబాలకు 90,000 గృహ అవసరాల ఫ్లోరైడ్ నిరోధక ఫిల్టర్లను (డొమెస్టిక్ డిఫ్లోరిడేషన్ ఫిల్టర్సును) కూడా పంపిణీ చేయడమయింది.

ఇ) ఫ్లోరైడుకు గురైన జిల్లాలలో ప్రజారోగ్యాన్ని పరిరక్షించడానికి పైన పేర్కొన్న చర్యలను చేపట్టడమయింది.

ఉ.11.00

అధ్యక్షా, ఫ్లోరైడ్ ఎఫెక్ట్ కాకముందే నివారణ చర్యలలో భాగంగా రక్షిత మంచినీరు త్రాగించాలి తప్ప ఫ్లోరైడ్‌కు ఒకసారి గురైన రోగులకు ఏ విధమైన రోగ నివారణ లేదని ఈ సందర్భంగా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు : అధ్యక్షా, ఒక ప్రమాదకరమైన సమస్యను పరిష్కరించడానికి తగిన పథకాలు రాష్ట్రంలో చేపట్టామని మంత్రి గారు చెప్పారు. ప్రస్తుతం ఫ్లోరైడ్ వాటర్ త్రాగడం వల్ల రాష్ట్రంలోని అనేక జిల్లాలలో నివసిస్తున్న కొన్ని లక్షల మంది కాళ్ళు వంకరతో, కీళ్ల నొప్పులు, మోకాళ్ల నొప్పులతో బ్రతికి ఉండగానే జీవచ్ఛవంలాగా బ్రతుకు వెళ్లతీస్తున్నారు. మంత్రిగారు మేము అడిగిన చివరి ప్రశ్నకు జవాబు చెప్పారు. చాలా సంతోషం. రక్షిత మంచినీరు సరఫరా చేయనందువల్ల ఫ్లోరైడ్ ఎఫెక్ట్ అయినంటి రోగులకు జబ్బు నయమయ్యే ప్రశ్నే లేదని మంత్రి గారు చెప్పారు. అంటే క్యూర్ అయ్యే ప్రశ్న లేదని చెప్పారు. మంత్రి గారు వాస్తవాన్ని ఒప్పుకున్నందులకు నాకు చాలా సంతోషంగా ఉంది. రాష్ట్రంలో నల్గొండ, గుంటూరు జిల్లాల్లో మరియు విస్తారమైనటువంటి కొన్ని మెట్ట ప్రాంతాల్లో రక్షిత మంచినీరు లేక అందుబాటులో ఉన్న నీటిని త్రాగుట ద్వారా ఫ్లోరైడ్ ఎఫెక్ట్ అయి లక్షల మంది ప్రజానీకం ఇబ్బందులు పడుతున్నారు. దీనికి పరిష్కారంగా, డా. రాజశేఖర రెడ్డి గారి ప్రభుత్వం వచ్చిన తరువాత రక్షిత త్రాగు నీటి కోసం పెద్ద ఎత్తున పథకాలను చేపట్టింది. నాకు తెలిసినంతవరకు రూ.1886 కోట్లతో చేపట్టిన కేంద్ర రక్షిత మంచినీటి పథకం కానివ్వండీ లేక రూ.59 కోట్లతో చేపట్టిన రక్షిత మంచినీటి పథకం కానివ్వండీ ( నేను కావాలనే ఒత్తి చెప్పుతున్నాను) మరియు 35 జనావాసాలలో చేపట్టిన సురక్షిత త్రాగునీటి పథకం కానివ్వండీ ఇంకా కొన్ని వాటర్ హార్వెస్టింగ్ పథకాలను దాదాపు రూ. 2000 కోట్లతో చేపట్టడం జరిగింది. ఈ పథకాలన్నింటిని ఎప్పటి లోపు పూర్తి చేస్తారు? రూ.9 కోట్ల వ్యయంతో 3000 వరద నీటిని వడిసిపెట్టే నిర్మాణాలను మంజూరు చేసినట్లు, వాటికి సంబంధించిన పనులు అమలు జరుగుతున్నట్లు మేము అడిగిన ఒక్క ప్రశ్నకు మాత్రమే మంత్రి గారి సమాధానం ఉంది. మిగతా పథకాలకు సంబంధించిన పనుల ఏ స్థాయిలో ఉన్నాయో తెలియచేయలేదు. అంటే, మిగిలిన పథకాలకు గ్రౌండ్ చేశారా చేస్తే ఏ దశలో ఉన్నాయి. ఎప్పటిలోపు అన్ని గ్రామాలకు రక్షితమంచినీటిని అందిస్తారో చెప్పవలసిందిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

అధ్యక్షా, నేను ఏదో మీకు అడ్డు వచ్చానని కాదు. మెయిన్ క్వశ్చన్‌కు ఉప ప్రశ్నలు వేసిన తరువాత సప్లమెంటరీకి అన్సర్ చేయించండి. తరువాత మరేదైనా సప్లమెంటరీని మీ అధికారంతో చేపట్టండి.

MR. CHAIRMAN: That is why, I allowed you first.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు : అధ్యక్షా, అష్టావధానం చేయించడం అనేది I think, no proper answer for any of the signatory will come.

MR. CHAIRMAN: The answer is with you, but you are not following That is the big problem.

శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డి : అధ్యక్షా, రక్షిత మంచినీటి సరఫరా విషయంలో హైకోర్టు స్పందించినట్లు ఈరోజు పత్రికలలో చూశాను. ఇది వాస్తవమేనా? ఫ్లోరైడ్ బాధితులందరికీ రోజుకు 5 లీటర్ల రక్షిత మంచినీటిని సరఫరా చేయడానికి ఆదేశాలు ఇచ్చిన మాట వాస్తవమేనా?

శ్రీ జల్లి విల్సన్ : అధ్యక్షా, జాతిని వేదిస్తున్న సమస్యలలో ఫ్లోరైడ్ సమస్య ఒకటని మనందరికి తెలుసు. దీని నివారణకు ప్రభుత్వం తీసుకుంటున్న అనేక చర్యలు బాగానే ఉన్నాయి. కృష్ణా జిల్లాలో కూడా కొన్ని గ్రామాలలో ఫ్లోరైడ్ సమస్య ఉన్నట్లు సమాచారం ఉంది. ఫ్లోరైడ్ సమస్య రాష్ట్రంలో ఏయే జిల్లాలలో, ఎన్ని గ్రామాలలో ఉంది, అలానే, ప్రభుత్వం చేపట్టిన 88 సిపిడబ్యుఎస్ పథకాలు ఏ స్థాయిలో ఉన్నాయి, అంటే, ప్రారంభంలో ఉన్నాయా, పేపర్ మీద ఉన్నాయా, ప్రాక్టికల్‌కు వచ్చాయా, ప్రజలకు ఉపయోగపడుతున్నాయా, అలాగే, రాష్ట్రంలో చేపట్టిన పిడబ్యుఎస్ పథకాలు కూడా ఏ స్థాయిలో ఉన్నాయనే దాని గురించి సమాధానం తెలియచేయాలి, ఇంత పెద్ద ఎత్తున ఉన్న ఫ్లోరైడ్ బాధితులకు ఆరోగ్యపరమైనటువంటి చర్యలు తీసుకోవడానికి అన్వేషించే దశలో మన ప్రభుత్వం ఏమైనా ఉందా అని తమ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ అరికెల నర్సారెడ్డి : అధ్యక్షా, గతంలో రెండు ఫ్లోరైడ్ స్కీమ్స్‌ను ప్రభుత్వం ప్రారంభించిది. 5 సంవత్సరాల క్రితం మొదటి దశకు డబ్బు కేటాయించడం, పనులు పూర్తి కావడం జరిగింది. రెండవ దశకు సంబంధించి డబ్బులు ఇంత వరకు మంజూరు చేయలేదు. రెండవ దశ పెండింగ్‌లో ఉంది? రెండవ దశ పనులను కూడా పూర్తి చేస్తే ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుంది కాబట్టి డబ్బును విడుదల చేయవలసిందిగా ఈ సందర్భంగా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ చేరుపల్లి సీతారాములు : అధ్యక్షా, నల్గొండ జిల్లాలో 35 జనావాసాలకు త్రాగునీటి కోసం రూ.2 కోట్లు కేటాయించినట్లు చెప్పారు. నల్గొండ జిల్లాలో ఉన్న ఫ్లోరైడ్ గ్రామాలు ఎన్ని? ఇప్పటి వరకు ఎన్ని గ్రామాలకు నీళ్లు అందించారు? ఇంకా ఎన్ని గ్రామాలకు సురక్షిత మంచినీరు అందించాల్సి ఉంది? మిగిలిన గ్రామాలకు ఎప్పటి లోపు రక్షిత మంచినీరు అందిస్తారో సమాధానం చెప్పాల్సిందిగా మంత్రిగారిని మీ ద్వారా అడుగుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : ఇప్పటికే సమయం 11.05 అయింది కాబట్టి ఈ రోజు ఎడ్యుకేషన్ మీద డిస్కషన్ లేదు.

శ్రీ పి. విశ్వరూప్ : అధ్యక్షా, అత్యంత ప్రాధాన్యం కలిగిన అంశం ఇది. ఆంధ్రప్రదేశ్‌లోని 16 జిల్లాల్లో ఫ్లోరైడ్ సమస్య ఉంది. ఈ జిల్లాలోని ప్రజలు ఎక్కువగా స్కెలిటన్ మరియు డెంటల్ సమస్యలతో బాధపడుతున్నారు. ఈ సమస్యను తగ్గించడానికి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొనుట ద్వారా ప్రభుత్వం అనేక కార్యక్రమాలను చేపట్టింది. ఉదాహరణకు, 1.4.2004 వ సంవత్సరం నాటికి ఆంధ్రప్రదేశ్‌లో ఫ్లోరైడ్‌కు గురైన గ్రామాలు 3501 వరకు ఉన్నాయి. గత 5 సంవత్సరాలలో నిధులు మంజూరు చేసిన జనావాసాలు 3304 .

(హర్షధ్వానాలు)

పథకాలను పూర్తి చేసి రక్షిత మంచినీటిని అందిస్తున్న గ్రామాలు 2392. ఈ 2392 గ్రామాలు కూడా 3304 లోనే ఉన్నాయి. పనులు పురోగతిలో ఉన్న గ్రామాలు 912. అంటే, 2392 గ్రామాల ప్రజలకు ఇప్పటికే రక్షిత మంచినీరు ఇవ్వడం జరుగుతోంది. ఇంకా నిధులు మంజూరు కావలసిన జనావాసాలు 197 మాత్రమే. గత 5 సంవత్సరాలలో ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాల వివరాలు, సిపిడబ్ల్యుఎస్ స్కీమ్ క్రింద రూ.1886.28 కోట్లతో 88 యూనిట్ల ద్వారా 2280 ఫ్లోరైడుకు గురైన గ్రామాలకు రక్షిత త్రాగు నీరు అందించడానికి, పిడబ్ల్యుస్ (గ్రౌండ్ వాటర్) స్కీమ్ క్రింద రూ.59.76 కోట్లతో 839 గ్రామాలకు రక్షిత మంచినీటిని అందించడానికి, రూ.9 కోట్లుతో 3000 గ్రామాలలో వర్షపు నీటిని వడిసిపట్టె నిర్మాణాల కోసం, నల్గొండ జిల్లాలో రూ.2.10 కోట్లతో చేపట్టిన 35 ఊరనీల కోసం, ఆర్.ఓ. ప్లాంట్ ద్వారా రూ.15.50 కోట్లతో 150 గ్రామాలకు రక్షిత మంచినీటిని అందించడానికి, అదే విధంగా 90,000 ఇండివిడ్యువల్ గృహాలలో ఫ్లోరైడ్ నివారణకు ఇండివిడ్యువల్ ఫ్లోరైడ్ నిరోధక ఫిల్టర్ల కోసం రూ.13.50 కోట్లు కేటాయించడం జరిగింది. ఇప్పటివరకు చేసిన ఖర్చు మొత్తం రూ.1230.96 కోట్లు. అధ్యక్షా, 1.4.2004 నాటికి అంటే డా. రాజశేఖర రెడ్డి గారు ముఖ్యమంత్రిగారు పదవి చేపట్టేనాటికి నల్గొండ జిల్లాలో ఉన్న ఫ్లోరైడ్ గ్రామాల సంఖ్య 690. వీటిలో, గత ఐదు సంవత్సరాలలో రక్షిత మంచినీరు సరఫరా చేస్తున్న గ్రామాల సంఖ్య 514, దీనికి ఖర్చు చేసిన మొత్తం రూ.353.64కోట్లు, అదే విధంగా, పనులు జరుగుతున్న గ్రామాల సంఖ్య 147, నిధులు మంజూరు కావలసిన జనావాసాల సంఖ్య 29 అని ఈ సందర్భంగా గౌ. సభ్యులకు తెలియచేస్తున్నాను. అధ్యక్షా, గత నెలలో జరిగిన సమీక్షా సమావేశంలో నిధులు శాంక్షన్ అయిన గ్రామాలన్నింటికి రక్షిత మంచినీరు అందించడానికి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని, అలాగే మంత్రిత్వ శాఖ స్థాయిలో రక్షిత మంచినీరు అందిస్తున్న గ్రామాల పురోభివృద్ధి గురించి ప్రతి నెల సమీక్ష జరిపి వివరాలను ముఖ్యమంత్రి కార్యాలయానికి నెలవారీ నివేదిక సమర్పించాలని గౌరవ ముఖ్యమంత్రి గారు ఆదేశించిన విషయాన్ని ఈ సందర్భంగా సభకు తెలియచేస్తున్నాను. ముఖ్యమంత్రి గారి ఆదేశాల ప్రకారం యుద్ధప్రాతిపదికన పనులు పూర్తి చేసి అన్ని గ్రామాల ప్రజలకు రక్షిత మంచినీరు అందించడానికి తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

ఉ. 11.10

అదే విధంగా వారి ఆదేశాల ప్రకారం ప్రతి నెలా గ్రామాలకు మంచినీరు ఇవ్వాలనే విషయమ్పై మేము అధికారులతో మాట్లాడి, యుద్ధప్రాతిదికన పూర్తి చేయడం జరుగుతుందని మనవిచేస్తున్నాను. ప్రకాశం జిల్లాలో ఫ్లోరైడ్ సమస్య అధికంగా ఉంది. 1.4.2004 తేదీ నాటికి ఫ్లోరైడ్ సమస్యకు గురైన గ్రామాలు 367. గత అయిదు సంవత్సరాలలో మా ప్రభుత్వం చేసిన అనేక కార్యక్రమాల వల్ల 117 గ్రామాలలో మంచినీటిని ఇవ్వడం జరిగింది, అందుకు 81 కోట్ల 90 లక్షల రూపాయలు ఖర్చు పెట్టడం జరిగింది. 203 గ్రామాలలో పనులు జరుగుతున్నాయి, ఇంకా 43 జనావాసాలకు నిధులు మంజూరు కావలసి ఉంది. అదే విధంగా గుంటూరు జిల్లాకు వస్తే 1.4.2004 నాటికి 272 గ్రామాలు ఫ్లోరైడ్ సమస్యకు గురయ్యాయి. మేము చేసిన అనేక కార్యక్రమాల వల్ల 174 గ్రామాలకు మంచినీటిని ఇవ్వడం జరిగింది. అందుకు నూట ఇరవై ఒక్క కోట్ల 80 లక్షల రూపాయలు ఖర్చు చేసాము. ఇంకా అరవై గ్రామాలలో పనులు జరుగుతున్నాయి. నిధులు మంజూరు కావలసిన జనావాసాలు 38 ఉన్నాయి. అదే విధంగా కరీంనగర్ జిల్లాలో కూడా ఫ్లోరైడ్ సమస్య ఉంది. 1.4. 2004 నాటికి ఫ్లోరైడ్ సమస్యకు గురైన గ్రామాలు 363. గత అయిదు సంవత్సరాల మా ప్రభుత్వ విధానాల వల్ల 277 గ్రామాలకు పూర్తిగా రక్షిత మంచినీటిని సరఫరా చేసాము. అందుకు గాను 193 కోట్ల 90 లక్షల రూపాయలు ఖర్చు చేశాము. ఇంకా పనులు జరుగుతున్న గ్రామాలున్నాయి. ఆన్ గోయింగ్ ప్రాజెక్టులు అరవై. నిధులు మంజూరు కావలసిన జనావాసాలు 26 మాత్రమే. మహబూబ్‌నగర్ జిల్లాలో కూడా ఫ్లోరైడ్ సమస్య అత్యధికంగా ఉంది 1.4. 2004

నాటికి ఫ్లోరైడ్ సమస్యకు గురైన గ్రామాలు 209. ఈ 209 గ్రామాలలో 153 గ్రామాలకు రక్షిత మంచినీటికి సరఫరా చేయడం జరిగింది. అందుకు గాను నూట ఏడు కోట్ల తొంభై లక్షల రూపాయలు ఖర్చు చేశాము. పనులు జరుగుతున్న గ్రామాలు 31 ఉన్నాయి, నిధులు మంజూరు చేయవలసిన జనావాసాలు 25 ఉన్నాయి. ఈ విధంగా ప్రభుత్వం ఫ్లోరైడ్ సమస్యను తీవ్రమైన సమస్యగా గుర్తించి, ప్రతి గ్రామానికి రక్షిత మంచినీటిని ఇవ్వడానికి పథకాలు చేపడుతున్నారు. అదే విధంగా గత 9 సంవత్సరాల నుండి ప్రభుత్వం చేసిన నిర్లక్ష్యం ఫలితమే గ్రామాలలో ఈ విధమైన సమస్య నెలకొంది. రాజశేఖర రెడ్డి గారు మంచి నిర్ణయాలు తీసుకోవడం వల్ల అనేక గ్రామాలలో మంచినీటిని సరఫరా చేయడం చేయడం జరిగింది. మిగిలిన గ్రామాలకు తప్పనిసరిగా వచ్చే మార్చి నాటికి రక్షిత మంచినీటిని అందిస్తామని తెలుపుతున్నాను.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు: సార్, రక్షిత మంచినీటిని సప్లై చేయడానికి ప్రభుత్వం కొన్ని చర్యలు తీసుకుంటుంది. అందుకు సంబంధించి ఏ విధమైన డిస్ప్యూట్ మాకు లేదు. మాకు తెలిసున్నంతవరకూ చీఫ్ మినిస్టర్ గారు ఎప్పటికప్పుడు అన్ని శాఖలతో రెవ్యూ చేస్తున్నారు. మనం మీడియా ద్వారా చూస్తున్నాము. ఆయన శాఖల వారీగా సమీక్షిస్తున్నారు. It is the part of the Democracy. ఆయన డ్యూటీ అయన చేస్తున్నారు. We are very happy. ఇందులో మాకు ఏ విధమైన ఇబ్బంది లేదు. ఎప్పటిలోపు ఈ స్కీమ్స్ని కంప్లీట్ చేస్తారని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను. We are happy that they are taking some steps.

శ్రీ పి. విశ్వరూప్: అధ్యక్షా, శాంక్షన్ అయిన పనులను రాబోయే మార్చి 31వ తేదీకల్లా పూర్తి చేస్తాము. శాంక్షన్ కావలసిన పనులను రెండు సంవత్సరాలలో పూర్తి చేస్తాము. అదేవిధంగా గౌరవసభ్యులు సుబ్బారెడ్డి గారు పేపర్లో వచ్చిన సబ్జెక్ట్ గురించి మాట్లాడారు. అది కేవలం ఈనాడు న్యూస్పేపర్లో వచ్చింది తప్ప, హైకోర్టు ఏ విధమైన ఆదేశాలూ మా డిపార్ట్మెంట్కి ఇవ్వలేదని మనవిచేస్తున్నాను.

## <u>కొత్త విద్యా విధానం అమలు</u>

ప్రశ్న నెం. 99(2496)

సర్వశ్రీ నారాదాసు లక్ష్మణ్రావు(మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్), కపిలవాయి దిలీప్ కుమార్ (వరంగల్, ఖమ్మం, నల్గొండ) ;

గౌరవనీయులైన మైనారిటీ వర్గాల సంక్షేమం, ప్రాథమిక విద్య, ఎస్.ఎస్.ఏ, గ్రంథాలయాల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా,

అ) దివంగత శ్రీ రాజీవ్గాంధి ప్రవేశపెట్టిన నూతన విద్యా విధానం అమలు చేయడాన్ని నిలిపివేసిన మాట వాస్తవమేనా,

ఆ) నూతన విద్యా విధానానికి విరుద్ధంగా ప్రాథమిక పాఠశాలలను ఏకోపాధ్యాయ పాఠశాలలుగా మార్చాలన విషయం వాస్తవమేనా,

ఇ) అయితే, దానికి గల కారణాలేమిటి?

మైనారిటీ వర్గాల సంక్షేమం, ప్రాథమిక విద్య, ఎస్.ఎస్.ఏ, గ్రంథాలయాల శాఖ మంత్రి (మహ్మద్ అహ్మదుల్లా సయ్యద్)

అ. లేదండీ.

ఆ. లేదండీ.

ఇ. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు

శ్రీ నారదాసు లక్ష్మణ్ రావు : అధ్యక్షా మంత్రి గారు ఏ,బి ప్రశ్నలకు లేదని సమాధానమిచ్చారు. అది కరెక్టేనేమో అని అనిపిస్తుంది. ఎందుకంటే, ఆ రకంగా చెప్పడం ద్వారా రాజీవ్ గాంధి గారు ప్రవేశపెట్టిన నూతన విద్యా విధానాన్ని నిలిపివేసినట్లు భావించవలసి వస్తుంది. అధ్యక్షా, సమాధానం సరిగ్గా లేదు. ప్రాథమిక విద్య అనేది విద్యా రంగానికి పునాది అని, విద్య అందరికీ అందుబాటులోకి రావాలనే ఉద్దేశ్యంతో 1986వ సంవత్సరంలో సర్గీయ రాజీవ్‌గాంధి గారు ఉన్నతమైన లక్ష్యంతో నూతన విద్యావిధానాన్ని ప్రవేశపెట్టడం జరిగింది. వారు ప్రవేశపెట్టిన విద్యావిధానం ప్రకారం ప్రతి హ్యాబిటేషన్‌లో కనీసం ఒక పాఠశాల ఉండాలి. అదే విధంగా ప్రతి ప్రాథమిక పాఠశాలలో కనీసం ఇద్దరు ఉపాధ్యాయులుండాలి, కనీసం రెండు తరగతి గదులు ఉండాలి. అంతేకాకుండా, రాజీవ్ విద్యా మిషన్ ప్రకారం ముప్పై మందికి ఒక టీచర్‌ని గాని లేక విద్యా వాలంటీర్‌ని గాని నియమించాలని దీని యొక్క ఉద్దేశ్యం. ఆ రకంగా ఇప్పుడు ఉందా లేనట్లయితే రాజీవ్ గాంధి గారు ప్రవేశపెట్టిన నూతన విద్యా విధానానికి స్వస్తి చెప్పారా అని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ కపిలవాయి దిలీప్‌కుమార్ : అధ్యక్షా, అసలు ఈ సింగిల్ టీచర్ స్కూల్స్ ఎన్ని ఉన్నాయి? రాజీవ్ గాంధి గారు అనుకున్న పద్ధతి ప్రకారం ప్రతి స్కూల్‌లో మినిమమ్ ఇద్దరు టీచర్లు ఉండాలి. లేరంటే, ఆ విధానానికి స్వస్తి చెపినట్లు మాకు అర్థం అవుతుంది. విద్యా వాలంటీర్లను పెట్టకుండా ఇద్దరు టీచర్లను పెట్టాలి. టీచర్లకు బదులు విద్యా వాలంటీర్లను పెడుతున్నారా లేదా? ఒక వేళ ఆ విధంగా పెడితే రాష్ట్రంలో విద్యా వాలంటీర్లను ఎంతమందిని నియమించారని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ మహ్మద్ అహ్మదుల్లా సయ్యద్ : అధ్యక్షా, మొత్తం ప్రైమరీ స్కూల్స్, (గవర్నమెంట్ మరియు లోకల్‌బాడీస్ ) తో కలిపి యాభై ఏడు వేల రెండు ఉన్నాయి. సింగిల్ టీచర్ ఉన్న స్కూల్స్ 11,279 ఉన్నాయి. విద్యా వాలంటీర్లు ఉన్న స్కూల్స్ 5,370 ఉన్నాయి. విద్యా వాలంటీర్లను ఇచ్చిన తరువాత మిగిలిన సింగిల్ టీచర్ స్కూల్స్ 5909. ఈ స్కూల్స్‌లో ఎన్‌రోల్‌మెంట్ ఇరవై కన్నా తక్కువ ఉంది. ఎక్కడైనా విద్యావాలంటీర్లు అవసరమని చెబితే అక్కడ మేము అరేంజ్ చేస్తాము.

(ఈ దశలో శ్రీ కపిలవాయి దిలీప్‌కుమార్ తమకు అవకాశం ఇవ్వాలని కోరారు)

మిస్టర్ ఛైర్మన్ : సభ్యులు కో ఆపరేట్ చేయకపోతే ఎట్లా?

శ్రీ కపిలవాయి దిలీప్‌కుమార్ : అధ్యక్షా, ఈ ఇద్దరి టీచర్లను కంటిన్యూ చేస్తారా లేదంటే ఒక టీచర్‌ని పెడతారా, లేదంటే విద్యా వాలంటీర్లతో స్కూల్స్‌ని నడుపుతారా, వారి పాలసీ ఏమిటని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ బి. మోహన్‌రెడ్డి (మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్) : అధ్యక్షా, సింగిల్ టీచర్స్ కాజ్యువల్ లీవ్ పెట్టుకుంటే స్కూల్ క్లోజ్ అవుతుందా? స్కూల్ క్లోజ్ అయితే పిల్లలు బయట రోడ్ల పైన పడతారు. ఆ విధంగా జరిగితే ఉపాధ్యాయులకు చెడ్డపేరు వస్తుంది. ఒక ఉపాధ్యాయుడు ఉన్న చోట విద్యా వాలంటీర్‌ని నియమిస్తారా లేక మరొక ఉపాధ్యాయుడిని నియమిస్తారా అని మీ ద్వారా విద్యా మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ మహ్మద్ అహ్మదుల్లా సయ్యద్ : అధ్యక్షా, యాభై రెండు వేల టీచర్లను రిక్రూట్ చేస్తున్నాము. వారిని రిక్రూట్ చేసినతరువాత తగిన చర్యలు తీసుకుంటాము.

శ్రీ డి. మాణిక్య వరప్రసాద రావు (మాధ్యమిక విద్యాశాఖ మంత్రి) : అధ్యక్షా, జనరల్‌గా ఇది ఎడ్యుకేషన్ పాలసీకి సంబంధించింది కాబట్టి నా పార్ట్ కూడా ఉంది. నేను కూడా ఆన్సర్ చెప్పదలచుకున్నాను. ఈ నెలలో యాభై రెండు వేల మంది టీచర్లను గౌరవ ముఖ్యమంత్రి గారు రిక్రూట్‌చేయబోతున్నారు. భారతదేశ చరిత్రలోనే ఇది గ్రేటెస్ట్ రిక్రూట్‌మెంట్ సార్. ఆ రిక్రూట్‌మెంట్ అయితే సింగిల్ టీచర్ స్కూల్స్ రెడ్యూస్ అవుతాయి. ఇంకా ఎక్కడైనా ఉంటే, విద్యా వాలంటీర్ల ద్వారా పూర్తి చేస్తాము. నెక్స్ట్ డి.ఎస్.సి కూడా ఉంటుంది. దాని ద్వారా కూడా రిక్రూట్ చేస్తాము. గవర్నమెంట్ పాలసీ మాత్రం సింగిల్ టీచర్ స్కూల్స్ కాదు. ప్రతి స్కూల్‌లో ఇద్దరు టీచర్లుండాలనేది గవర్నమెంట్ పాలసీ.

ఉ. 11.20

(INTERRUPTIONS)

MR CHAIRMAN: I am not allowing anybody except Sri Dileep Kumar since he is a signatory.....Dileep Kumar garu, you are going beyond limits. I have allowed two supplementaries also.

శ్రీ కపిలవాయి దిలీప్‌కుమార్ ః అధ్యక్షా, We are happy that the Minister has given the information. నేను తమద్వారా మంత్రిగారిని కోరేదేమంటే ప్రభుత్వం జరుపుతున్న రిక్రూట్‌మెంట్ కేవలం ఖాళీలు భర్తీ చేయడానికే ఉంటోంది తప్ప అదనంగా ఏమైనా కొత్త వేకెన్సీలు క్రియేట్ చేశారా?

శ్రీ డి. మాణిక్య వరప్రసాద రావుః ప్రభుత్వం చేస్తున్న టీచర్ల రిక్రూట్‌మెంట్ విధానం ఒక ప్రాసెస్. ప్రతి సంవత్సరం చెయ్యాలనేది ప్రభుత్వ విధానంలో ఉన్నది. ఈ సంవత్సరం 52000ఖాళీలను భర్తీ చేస్తున్నాము. వచ్చే సంవత్సరం మిగతా ఖాళీలను పూర్తి చేస్తాము. అలా వరుసగా ఒక క్రమ పద్ధతి ప్రకారం అన్ని స్కూల్స్‌లో టీచర్లను ఇవ్వడం జరుగుతుంది. ఇది ముఖ్యమంత్రిగారి పాలసీ. గౌరవ ముఖ్యమంత్రిగారు విద్యావిధానానికి ఇస్తున్నటువంటి ప్రయారిటీ అటువంటిది.

<u>స్వల్పవ్యవధి ప్రశ్నలు</u>

<u>బుడమేరు డైవర్షను ఛానల్</u>

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం. 100 ఎ (21డి)

MR. CHAIRMAN: SNQ No. 21-D (100-A) is postponed at the request of the Member.

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం. 100 బి (22-డి)

సర్వశ్రీ యలమంచిలి వెంకట బాబు రాజేంద్రప్రసాద్, దాడి వీరభద్రరావు (విశాఖపట్నం), బోదకుంటి వెంకటేశ్వర్లు:

గౌరవనీయులైన పంచాయతీరాజ్ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) రాష్ట్రంలోని కొన్ని పంచాయతీ ప్రెసిడెంట్‌లకు చెక్ డ్రా చేసుకొనే అధికారాన్ని ఉపసంహరించిన విషయం వాస్తవమేనా;

ఆ)అయితే, విత్‌డ్రా తేదీలతోపాటు అట్టి ప్రెసిడెంట్‌ల జాబితా ఏమిటి;

ఇ) పరిపాలన పరమైన లోపాలను సరిదిద్దడానికి, చెక్ అధికారాలను పునరుద్ధరించడానికి తీసుకున్న చర్యలు ఏమిటి?

పంచాయతీరాజ్ శాఖా మంత్రి ( శ్రీ బొత్సా సత్యనారాయణ) :

అ) అవునండీ

ఆ) జాబితాను సభా సమక్షంలో ఉంచడమయింది.

ఇ) తప్పులను సరిదిద్దిన వెంటనే తగిన పరిశీలన తర్వాత నిధులు డ్రా చేయడంపై ఉన్న నిషేధాన్ని ఎత్తి వేయడానికి సమర్థ అధికారి చర్య తీసుకుంటారు.

(అనుబంధము -1)

శ్రీ యలమంచిలి వెంకట బాబు రాజేంద్రప్రసాద్ (కృష్ణా) : ఈ రోజు రాష్ట్రంలో మొత్తం21,943 మంది సర్పంచులు ఉన్నారు. వారియొక్క చెక్ పవర్‌ను రాజకీయ కారణాలతో రద్దు చేశారు. సర్పంచులు అధికార పార్టీకి చెందకుండా వేరే పార్టీకి చెందినవారైతే ఆసర్పంచులను ఎలా వేధించాలా అని చూసి వారికి చెక్‌పవర్‌ను రద్దు చేసి, వారిని బ్లాక్‌మెయిల్ చేసి, వేధింపులకు గురిచేస్తున్నారు. మంత్రిగారు రాష్ట్రం మొత్తంమీద ఇరవైరెండు జిల్లాలతో కలిపి జాబితాను ఇచ్చారు, దీని ద్వారా మంత్రిగారిని కోరేదేమంటే రాజకీయాలకు అతీతంగా గెలిచిన సర్పంచులను రాజకీయ కారణాలచేత ఇబ్బంది పెట్టవద్దని విజ్ఞప్తి చేస్తున్నాము.

శ్రీ బొత్సా సత్యనారాయణ : అధ్యక్షా, గౌరవ సభ్యులు వారు చెప్పిన ప్రకారం జాబితాను ఇవ్వడం జరిగింది. అందులో వారి నియోజకవర్గమైన కృష్ణాజిల్లాకు సంబంధించి 11మంది సర్పంచుల చెక్‌పవర్‌ను రద్దు చేయడమైనదని చెప్పడం జరిగింది. ఒకవేళ ఇంకా ఉన్నారని తెలియచేస్తే తప్పకుండా దానిని పరిశీలిస్తాము, తప్పు సమాచారం ఇచ్చినందుకు అధికారులమీద చర్య తీసుకోవడం జరుగుతుంది. ఇప్పటిదాకా ఇచ్చిన జాబితా వాస్తవమేనని తమ ద్వారా సభ్యుల దృష్టికి తీసుకువస్తున్నాను. రెండవ విషయం అధికార దుర్వినియోగం చేస్తూ రాజకీయ కక్షలతో ఈ రకంగా చేస్తున్నారని అన్నారు. అది వాస్తవము కాదు. ఒకవేళ అలాందేమన్నా ఉంటే సభ్యులు స్పెసిఫిక్‌గా తెలియచేస్తే తప్పకుండా చర్యలు తీసుకుంటాము. సర్పంచులపై ప్రభుత్వానికి ఎటువంటి కోపమూ లేదు. గాంధీజీ కలలు గన్న ఎగ్రామ స్వరాజ్యం తీసుకురావాలన్న ఆలోచనను ఈ రాష్ట్రంలో రాజశేఖరరెడ్డి గారి

నాయకత్వంలో ముందుకు నడిపించడం జరుగుతున్నది. ఈ విషయమై వేరే ఆలోచనలకు తావు లేదని గౌరవ సభ్యులకు తమ ద్వారా మనవి చేస్తున్నాను.

MR. CHAIRMAN: We have completed all the questions. Now, tea break for fifteen minutes.

(Then the House adjourned at 11.26 a.m., for fifteen minutes tea break)

ఉ. 11.50

(THE HOUSE REASSEMBLED AT 11.55 A.M. WITH HON'BLE CHAIRMAN IN THE CHAIR)

ప్రత్యేక ప్రస్తావనలు

MR. CHAIRMAN: Now, special mention by Sri P.V. Ranga Rao.

డా. పి.వి. రంగారావు (నామనేటెడ్) : అధ్యక్షా, 1945 ఆగస్టు 5,7 తేదీలు ప్రపంచ చరిత్రలో విషాదభరితమైన సంఘటనలు. రెండవ ప్రపంచ యుద్ధ కాలంలో అమెరికా ఆగస్టు 5,7 తేదీలలోనే హిరోషిమా, నాగసాకి మీద అణుబాంబులు వేసింది. కొన్ని లక్షల మంది ప్రజల ప్రాణాలు పోవడమే కాకుండా, కొన్ని తరాల ప్రజలు ఇప్పటి దాకా కాన్సర్, లుకేమియా లాంటి వ్యాధులతో బాధపడుతున్నారు. ప్రపంచంలోని అగ్రనేతలు, అగ్రదేశాలు, చిన్న దేశాలు, పెద్ద దేశాలు, ప్రజా సమూహాలు, పార్లమెంట్‌లో ప్రత్యేకంగా దీని ప్రస్తావన తీసుకువచ్చి, ప్రపంచమంతా అణ్వస్త్ర రహిత ప్రపంచంగా మారాలని, శాంతి పరిఢవిల్లాలని ఇంకెప్పుడూ మరో ప్రపంచ యుద్ధం రాకూడదని తీర్మానాలు చేస్తున్నారు. మన ముఖ్యమంత్రిగారి నాయకత్వంలో ప్రత్యేకమైన తీర్మానం తీసుకురావాలని కోరుతున్నాను.

MR. CHAIRMAN: You can come up with a non-official resolution on Thursday. నాన్ అఫీషియల్ తీర్మానాన్ని తీసుకువచ్చి రెండు సంవత్సరములైంది. You have not moved it. You are at liberty to move the non-official resolution. I will allow you.

అర్జీలసమర్పణ

శ్రీ దాచూరి రామిరెడ్డి :- అధ్యక్షా, 610 జీవో అమలుచేసే విషయంలో పాఠశాల విద్యాశాఖ జీవోకు వ్యతిరేకంగా ఉత్తర్వులు ఇస్తున్నారు. దానిమీద చర్య తీసుకోవాలని మీ ద్వారా పిటీషన్‌ను సమర్పిస్తున్నాను.

(సదరు పిటీషన్‌ను గౌ. ఛైర్మన్ గారికి సమర్పించడమైనది)

సభా కార్యక్రమము

ప్రోటోకల్, సౌకర్యాలు విశేషాధికారాలతో సహా శాసనపరిషత్తు సభ్యుల విధులు, భాద్యతలపై లఘుచర్చ చేపట్టడం గురించి

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు :- అధ్యక్షా, మీ ద్వారా ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు (లెజిస్లేటివ్ కౌన్సిల్) యొక్క స్థూలమైన అభిప్రాయాన్ని ప్రభుత్వానికి, ప్రభుత్వ అధినేత అయిన ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డిగారి దృష్టికి

తీసుకువెళ్ళాలనే అంశంతో మిమ్మల్ని పర్మిషన్ అడిగాను. ఎజెండాలో లిస్టు అయినా, ముఖ్యమంత్రిగారి సౌకర్యం ఎప్పుడైతే అప్పుడు ఈ అంశాన్ని వారి దృష్టికి తీసుకువెళ్ళి, పరిష్కారం కోసం మీ ద్వారా ప్రయత్నం చేయాలన్న అభిప్రాయంతో ఈ అంశాన్ని తీసుకు వస్తున్నాను. We are all requesting you, sir. ఎందుకనగా ఎజెండాలో చివరి అంశంగా ముఖ్యమంత్రిగారి అనుమతి ఉన్నందున ఈ రోజున పెట్టడం జరిగింది.

MR. CHAIRMAN: If the entire House agrees then there will be no problem. But we should have a very brief and precise discussion.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు :-అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు యొక్క అస్థిత్వమనేది ముఖ్యమంత్రి డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి గారు కాంగ్రెస్ పార్టీ తరఫున ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టి, ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తుని పునరుద్ధరించడానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు.

మ.12.00

ఈనాడు ఈ హౌజ్ existence లోకి రావడంలో మీ పాత్ర గురించి మాకు తెలుసు .....

మిస్టర్ ఛైర్మన్ : (ముఖ్యమంత్రినుద్దేశించి) వారు చొరవ తీసుకున్నారు. వారి వల్లనే వచ్చింది.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు : తప్పకుండా వారి కృషి వల్లే వచ్చింది....

(అధికార పక్ష సభ్యులు బల్లలు చరిచారు)

We know the history. We are very much thankful to you Sir. ఈ బై కెమెరల్ సిస్టమ్‌లో గతంలో ఉన్నటువంటి ఈ హౌజ్ రద్దు కావడానికి గల కారణాలు అందరికీ తెలుసు.....

మిస్టర్ ఛైర్మన్ : మనకన్నా ముందే తమిళనాడులో కరుణానిధి, పంజాబులో బియాంత్ సింగ్‌లు కౌన్సిల్ పునరుద్ధరణ కోసం తీర్మానాలు పాస్ చేశారు. కాని అక్కడ రాలేదు. మనకు వచ్చింది....

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు : ఆ రాష్ట్రాల ముఖ్యమంత్రులు పర్‌స్యూ చేయలేదు.

మిస్టర్ ఛైర్మన్ : అన్ని రాష్ట్రాలను పక్కన పెట్టి ఈ రాష్ట్రానికి ఇచ్చారు. All credit goes to you Sir.

(గౌ. సభ్యులు బల్లలను చరిచారు)

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు : రాజశేఖర్‌రెడ్డిగారు ప్రత్యేక ఇంటరెస్టు తీసుకోవడం వల్ల ఈ హౌజ్ వచ్చింది. దీని వెనుక ఆయన ఉన్నారు. వారు ఎంతో కృషి చేశారు. గ్రౌండ్ వర్క్ అంతా మీరు చేస్తే, వారేమో ప్రజల ముందు ఉంచినటువంటి మ్యానిఫెస్టోకు కట్టుబడి ఈ హౌజ్ పునరుద్ధరించేందుకు మనసా వాచా ప్రయత్నం చేశారు. దానివల్లనే తిరిగి ఈ హౌజ్ existence లోకి రావడం, మేమంతా మెంబర్స్ అయి ఇక్కడకు రావడం జరిగింది. సరే, రాజకీయ పక్షాలు ఏ అభిప్రాయాలు వ్యక్తం చేసినా, వారి (ముఖ్యమంత్రి) చొరవ వల్ల అప్పర్ హౌజ్ రావడం జరిగింది, for which we are very thankful to him.

(తిరిగి గౌ.సభ్యులు బల్లల్ని చరిచారు)

అయితే ఈ హౌజ్‌ను తిరిగి existence లోకి తీసుకుని వచ్చినపుడు, once it is established, దాన్ని full-fledged గా చేయమని మీ ద్వారా సి.ఎం.గారిని కోరుతున్నాను.....

మిస్టర్ ఛైర్మన్ : మొన్న చీఫ్ మినిస్టర్‌గారితోపాటు, మంత్రులందరూ నాతో అంటున్నారు ఇక్కడ సీట్లు చాలా బాగున్నాయని, comfortable గా కూర్చోగల్గుతున్నామని.

SRI PUVVADA NAGESWARA RAO: No doubt about it. అందులో మాకేమి సెకండ్ ఓపీనియన్ లేదండీ. మా సీట్లు బాగో లేవని మేము చెప్పడం లేదు. సీట్లు మెత్తగానే ఉన్నాయి. ఏ.సి. కూడా బాగానే ఉంది. అప్పుడప్పుడు ఎక్కువ అయినపుడు తగ్గించమని కూడా చెపుతున్నాము. అంతా బాగానే ఉంది కాని, మనం ఏ లక్ష్యం కోసమైతే ఈ హౌజ్‌ను పునరుద్ధరించామో, ఆ లక్ష్యాన్ని పరిపూర్ణం చేయడం కోసం మనం functioning చేస్తున్నామనేటటువంటి అభిప్రాయాన్ని ఆంధ్ర దేశ ప్రజల్లోకి రాజశేఖర్‌రెడ్డిగారు ప్రత్యేకమైన శ్రద్ధతో తీసుకుని వెళ్లాలి. మేము కూడా విలువలతో కూడిన విధంగానే మా డ్యూటీలను డిస్‌ఛార్జ్ చేస్తున్నామనే అభిప్రాయం ప్రజల్లో కలగాలి. Legislative Council is functioning on par with Legislative Assembly అనేటటువంటి అభిప్రాయం రావాలని మనసా, వాచా కోరుకుని వచ్చాము. రద్దు అయిన సభలో మీరు, మేము, రోశయ్యగారు కూడా సభ్యులుగా ఉన్నాము. I was also Member at that time. It is a fact. ఈ హౌజ్‌లో ప్రస్తుతం గతంలో రద్దు అయినపుడు ఉన్న పరిస్థితులు లేవు ....

డా.వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి (ముఖ్యమంత్రి) : అధ్యక్షా, డిస్‌కషన్ స్టార్ట్ చేశారా? అసెంబ్లీలో ధరల పెరుగుదల అంశానికి సంబంధించి డిస్‌కషన్ స్టార్ట్ అయింది. అది స్టార్ట్ కాగానే చెప్పమని చెప్పాను. ఇప్పుడు నేను అక్కడకు వెళ్లాలి. కాబట్టి తరువాత నేను కౌన్సిల్‌కు వచ్చే రోజు ఏదయితే ఉందో, ఆ రోజు దీన్ని టేకప్ చేస్తే బాగుంటుంది.

SRI PUVVADA NAGESWARA RAO: We will agree Sir. Let it be on 19th or 20th.

డా.వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి : నెక్స్ట్ సిట్టింగ్‌లో పెట్టండి.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు : నెక్స్ట్ సిట్టింగ్‌లో వారికి ఎప్పుడు కన్వీనియంట్‌గా ఉంటుందో అప్పుడే పెట్టండి.

డా.వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి : నో ప్రాబ్లమ్.

శ్రీ దాచూరి రామిరెడ్డి : అధ్యక్షా, ముఖ్యమంత్రి స్థాయిలో పరిష్కారం కావలసినవి కొన్ని ఉన్నాయి. ముఖ్యమంత్రి కాకుండా, డిపార్టుమెంట్ వాళ్లు పరిష్కరించవలసినవి ఇంకొన్ని ఉన్నాయి....

(అన్నీ ఒకేసారి తీసుకోమని సభ్యులు అన్నారు)

అన్నీ ఒకేసారి మాట్లాడుదామా? విడగొడదామా?

మిస్టర్ ఛైర్మన్ : అన్నీ ఒకేసారి తీసుకుందాము.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు : అధ్యక్షా, ముఖ్యమంత్రిగారికి కౌన్సిల్‌కు వచ్చే రోజు ఎప్పుడు ఉంటే, అప్పుడు వేరే ఏ ఐటెమ్ లేకుండా, కేవలం దీని గురించే చర్చకు అవకాశం ఇవ్వండి.

మిస్టర్ ఛైర్మన్ : ఒ.కే.

## 70 వ నియమం క్రింద హోం మంత్రి దృష్టికి తీసుకు రాబడిన అంశము

## శ్రీమతి నన్నపనేని రాజకుమారి మరో ముగ్గురు ఎమ్.ఎల్.సి.లు శాసనపరిషత్తు 70వ నియమం క్రింద ఇచ్చిన నోటీసు నెం.116కు సంబంధించిన చర్చ

శ్రీమతి నన్నపనేని రాజకుమారి (అసెంబ్లి) : అధ్యక్షా, గత నెల పదమూడవ తేదీన కారంచేడు గ్రామానికి నాతోటి శాసనమండలి సభ్యులతోనూ, మా పార్టీ నాయకులతోనూ, అలాగే కొంత మంది మహిళా శాసనసభ్యురాళ్లతోను నేను వెళ్లడం జరిగింది. స్థానిక సర్పంచ్ దగ్గుబాటి అనసూయ, దగ్గుబాటి నాగేశ్వరరావుగార్ల మీద ఏదో తప్పుడు కేసు పెట్టడం జరిగింది, దాని విషయమై సర్పంచ్ గారి తరఫున ఒక నిజ నిర్ధారణ కమిటీ వేయాలని మా పార్టీపరంగా మమ్మల్ని అక్కడకు పంపించడం జరిగింది, మేము వెళ్లడం జరిగింది. చీరాలలో ప్రెస్ కాన్ఫరెన్స్‌లో కూడా మాట్లాడాము. అది అయిన తర్వాత, అక్కడ నుండి మేము బయల్దేరేటప్పుడు కారంచేడులో మా మీద దాడి చేయడానికి దగ్గుబాటి వెంకటేశ్వరరావు రాత్రంతా నిద్ర లేకుండా కుట్ర పన్నాడని, 150 ప్లకార్డులు కూడా వ్రాయించాడని................

(అధికారపక్ష సభ్యుల నుండి అభ్యంతరం మరియు అంతరాయం)

నన్ను చెప్పనీయండి. ఏమిటండీ ఇది?

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి (అసెంబ్లి) : నోటీసు ఇష్యూ చేశారా? హౌజ్‌లో లేని మెంబర్ గురించి ఎలా ప్రస్తావిస్తారు నోటీసు లేకుండా?

శ్రీమతి నన్నపనేని రాజకుమారి : ఈ హౌజ్‌కు చెందిన నా మీద ఆ హౌజ్‌లోని వ్యక్తి ం దాడి చేసిన మాట యదార్థం. ఒక శాసనమండలి సభ్యురాలిగా నాకు జరిగినటువంటి అన్యాయాన్ని, నా మీద దాడి చేసిన వ్యక్తి పేరు చెప్పకుండా ఎలా ఉంటాము? పోనీ ఎవరు దాడి చేశారని చెప్పమంటారో చెప్పండి.

SRI V. VASANT KUMAR (MINISTER FOR RURAL DEVELOPMENT) : When the person is not able to defend himself, this kind of accusation is being made. The names cannot be raised here. That is the rule position.

శ్రీమతి నన్నపనేని రాజకుమారి : సార్, నాకు వచ్చిన సమాచారం అది. సరే మొత్తానికి మేము అక్కడకు వెళ్లిన తర్వాత, అక్కడి పరిస్థితులు చూసిన తర్వాత, కారు దిగి ముందుకు వెళ్లవలసిందే, వెనకడుగు వేసేది లేదనుకున్నామే తప్ప, ఇంత సీరియస్‌గా ఉంటుందని ఊహించలేదు. ఈ కేసులో ఉన్న నల్గురు మనుష్యులు

మాత్రమే అక్కడి వారు, మిగిలిన వారందర్నీ బయట నుండి తీసుకుని వచ్చారు. కావాలని దళితులను తీసుకుని వచ్చారు. ఎందుకంటే వారు దాడి చేస్తే తిరిగి మనం దాడి చేయలేమని, దాడి చేస్తే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీస్ కేసు పెట్టవచ్చునని. ఇదొక కుట్రతో జరిగిందనే యదార్థ విషయాన్ని మీ ముందు ఉంచుతున్నాను. అక్కడకు వెళ్లిన తర్వాత, నన్ను చూసిన దగ్గర నుండి అసభ్యకరంగా మాట్లాడటం మొదలుపెట్టారు. వారు ఉపయోగించిన అసభ్యపదజాలం అన్ని పత్రికల్లో వచ్చింది, అన్ని ఛానళ్లో వచ్చింది. జుట్టు పట్టుకుని కింద పడేయటం దగ్గర నుంచి చీర లాగడం వరకు అన్నీ మీరు ఛానళ్లో చూశారు. దాడి జరిగిన తర్వాత, కారంచేడు అతను జాగీరు అన్న మాట వాస్తవం. తర్వాత నన్ను నేనేదో వండి పెట్టి చేశాను, అది చేశాను, ఇది చేశాను అని అన్నప్పుడు, మీరేమి చేసి పదవులు తెచ్చుకున్నారని అన్న మాట నిజం. అంతే తప్ప అసభ్యపదజాలాన్ని నేను ఉపయోగించలేదు. ఇప్పుడు అతను ఒక స్టేట్‌మెంట్ ఇచ్చాడు. అతను ఏమంటారంటరే, చితకబాదారు, తగిన శాస్తి జరిగింది అంటున్నాడు. నిన్న మొన్న కూడా ఆ భార్యాభర్తలిద్దరూ ఆ గ్రామానికి వెళ్లి, మీటింగ్ పెట్టి కారంచేడులో పలానా తేదీన జరిగిన సంఘటనకు మీ ఊరి వాళ్లకు మేం జీవితాంతం ఋణపడి ఉంటాము, మీరు స్పందించిన తీరు అమోఘమని చెప్పి వచ్చాడు అధ్యక్షా. ఇక్కడ నేను ఎవర్నీ కూడా నిందించడం లేదు. ఇది అతను చేశాడనే నేను చెపుతున్నాను. ఈ విధంగా ఒక గౌరవ శాసనమండలి సభ్యురాలిపైన వాళ్లు ఇంత దారుణంగా దాడి చేస్తే, గన్‌మ్యాన్ వల్ల నేను బతికి బయటపడ్డాను. ఆ సందర్భంగా నా గన్‌మ్యాన్ గాయపడితే, అంటారు అధ్యక్షా, గన్‌మ్యాన్‌కు గాయమై, రక్తం కారింది, ఆ రక్తాన్ని ఈమె పూసుకుని నాటకమాడిందని అన్నారు అధ్యక్షా. తగిలిన దెబ్బలు కన్నా, అతను అన్న మాట చాలా బాధ కల్గిస్తోంది. నేను ఇక్కడ గుర్తు చేస్తున్నాను. గన్‌మ్యాన్‌ది ప్రాణం కాదా అధ్యక్షా? అతనికి దెబ్బ తగిలితే, దెబ్బ తగలడం కాదా? మంత్రిగారి సమాధానంలో ఏం చెప్పారంటే నన్ను లేపపోతే, అక్కడ ఉన్న టేబుల్ తగిలి గన్‌మ్యాన్‌కు దెబ్బ తగిలింది అని ఇచ్చారు. ఇదెక్కడి న్యాయమండీ ! నన్ను కొట్టబోతుంటే, గన్‌మ్యాన్ అడ్డం వచ్చాడు, అడ్డం రావడంతో అతనికి దెబ్బలు తగిలాయి. అతనికి కుట్లు పడ్డాయి. అతనిది ప్రాణం కాదా? ఒక పక్కనే అతనే చితకబాధమంటాడు, మరో పక్క నిన్న కారంచేడుకు పోయి, ఊరు వాళ్లు స్పందించిన తీరు అమోఘం అంటాడు. ధైర్యంగా నన్ను ఎదుర్కోలేక, దళితుల్ని అడ్డం పెట్టుకుని, ఎందుకు నా మీద దాడి చేయించాలి? ఒక గౌరవ శాసనసభ్యుడికి అది తగునా? అటువంటి సంఘటనల్ని ఖండించవలసిందిపోయి, ఈ విధంగా నా మీద దాడి చేయించడం ఎంతవరకు సబబో దయచేసి ఆలోచించవలసిందిగా కోరుతున్నాను. మా హక్కుల్ని కాపాడండి, ముఖ్యమంత్రిగారు కూడా హౌజ్‌లో ఉన్నారు. హోమ్ మినిస్టర్ ఉన్నారు. నాతోపాటు తోటి మహిళా సభ్యురాళ్లు ఉన్నారు. నాకు జరిగిన అవమానం, నాకు కల్గిన బాధ ఇంకొకరికి జరగకూడదు. 61 సంవత్సరాలు నిండిన దాన్ని. ఈ వయసులో నేను అక్కడకు వెళ్లి దాడి చేశానని చెప్పడం ఎంతవరకు సమంజసం? కాబట్టి నాకు న్యాయం చేయమని కోరుతున్నాను.

మ . 12 . 10

నేను రౌడీని కాను, గూండాను కాను, ఒక గౌరవనీయమైన శాసనమండలి సభ్యురాలిని, సీనియర్ నాయకురాలిగా వున్నాను. ఇంత వయస్సున్న మహిళను పట్టుకుని ఇంత దుర్భాషలాడతారా? నేను వివరంగా చెప్పలేను. పేపర్లలో వచ్చింది అన్నింటిలో వచ్చింది. ఆ వివరాలు మీ దగ్గరకు పంపుతున్నాను. ఏది ఏమైనా ఈ సంఘటనను తీవ్రంగా ఖండించడమే కాదు. వారికి తగిన శిక్ష వేయాల్సిన అవసరం ఉంది. అతనిని అరెస్ చేయడంతో పాటు అతని పదవిని రద్దు చేయాలనీ, అతనిపైన చర్యలు తీసుకోవడంతో పాటు వా వైపు నుండి శాసనమండలి సభ్యులంతా దీనిని ఖండించడంలో మద్దతునివ్వాలని కోరుకుంటున్నాను.

C·A-I

**శ్రీమతి నన్నపనేని రాజకుమారి మరో ముగ్గురు ఎంఎల్‌సి లు శాసనపరిషత్తు 70వ నియమం క్రింద ఇచ్చిన 116వ నోటీసుకు సమాధానంగా హోం శాఖ మంత్రి శ్రీమతి సబితా ఇంద్రా రెడ్డిగారు శాసనపరిషత్తులో చేయు వివరణ.**

6-7-2009 తేదీన కారంచేడులో ఎంఎల్‌సి శ్రీమతి ఎన్. రాజకుమారి పై దౌర్జన్యం జరపడం గురించిః

ఎంఎల్‌సి శ్రీమతి ఎన్. రాజకుమారి పై దౌర్జన్యం

గుజ్జరయిపూడి సురేష్ పై చేయి చేసుకుని అవమానించినందుకు, ఎంఎల్ ఏ శ్రీ దగ్గుబాటి వెంకటేశ్వరరావు కారును అడ్డగించినందుకు, టిడిపి పార్టీ కార్యకర్తల పై కారంచేడు పోలీసు స్టేషన్లో ఐపిసి 323, 352 సెక్షన్ల క్రింద 1989 ఎస్.సి. ఎస్.టి. ( పిఓఎ) చట్టంలోని 3 (1) (X) సెక్షన్ల క్రింద నేరం నెం. 67/09గా, ఐపిసి లోని 34 తోపాటు 143, 341, 506 సెక్షన్ల క్రింద నేరం నెం. 68/09 గా రెండు కేసులను నమోదు చేసినందుకు నిరసనగా జిల్లాలో తెలుగుదేశం పార్టీ ఆందోళన కార్యక్రమాలను చేపట్టింది. తెలుగు దేశం పార్టీ 13-7-2009 తేదీన (1) ఎంఎల్ సి శ్రీమతి ఎన్. రాజకుమారి (2) మాజీ ఎంఎల్ ఏ శ్రీ కె. బలరామ కృష్ణమూర్తి, (3) ఎంఎల్ సి శ్రీ ఎస్. రాఘవ రావు (4) సత్యవేడు ఎంఎల్ ఏ శ్రీమతి జె. హేమలత (5) శృంగవరపు కోట ఎంఎల్ఏ శ్రీమతి కె. లలిత కుమారి, ఇతర జిల్లా తెలుగుదేశం నాయకులతో కూడిన ఒక నిజ నిర్ధారణ బృందాన్ని కారంచేడు గ్రామానికి పంపింది. 13-7-09 తేదీన సుమారు 12.30 గంటల సమయంలో ఈ నిజ నిర్ధారణ బృందం కారంచేడు పంచాయతీ కార్యాలయానికి వెళ్ళి తెలుగుదేశం పార్టీ వర్క్ గ్రూపు కూలీలతో మాట్లాడింది. ఈలోగా కాంగ్రెస్- ఐ పార్టీ మద్దతుదారులు కూడా గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద గుమికూడారు. కూలీలతో చర్చిస్తుండగా " ఆడదాని మీద కేసు పెడతాడా వీడేమి మగాడు, వీడేమి ఎంఎల్ ఏ " అని పర్చూరు ఎంఎల్ ఏ డా|| డి. వెంకటేశ్వరరావు పై ఎంఎల్‌సి శ్రీమతి ఎన్. రాజకుమారి వ్యాఖ్యానించింది. పర్చూరు ఎంఎల్ఏ డా|| డి. వెంకటేశ్వరరావు పై చేసిన పరువు నష్టం కలిగించే వ్యాఖ్యలను విన్న యార్లగడ్డ కిశోర్, యార్లగడ్డ నాగేశ్వరరావు, మన్నెం చిరంజీవి అలియాస్ శ్రీను, యార్లగడ్డ శ్రీకాంత్ అనే కాంగ్రెస్-ఐ పార్టీ కార్యకర్తలు, ఇతరులు కోపం తెచ్చుకొని తమ నాయకుని పై చేసిన పరువు

-2-

నష్టం కలిగించే వ్యాఖ్యలకు ఆక్షేపిస్తూ ఎంఎల్ సి శ్రీమతి ఎన్. రాజకుమారిని దూషించారు. కాంగ్రెస్ (ఐ), తెలుగు దేశం పార్టీల మద్దతుదారుల మధ్య మాట మాట పెరిగి ఘర్షణ జరిగింది. ఈ గందరగోళంలో ఎంఎల్ సి ఎన్. రాజకుమారి జారి క్రింద పడిపోయారు. ఎంఎల్ సి శ్రీమతి ఎన్. రాజకుమారి పిఎస్ఓ అయిన శ్రీ ఎం. శ్రీనివాసులు ఆమెను లేపడంలో సహాయ పడేందుకు ప్రయత్నిస్తుండగా ఇనుప టేబుల్‌కు కొనగా ఉన్న అంచు తగలడం వల్ల ఆయన ఎడమ కంటి క్రింద రక్త గాయలైనాయి. ఈ సంఘటనలో అద్దంకి మాజీ ఎంఎల్ఏ శ్రీ కె. బలరామకృష్ణమూర్తికి చెందిన నెం. ఎ పి 27 ఎ బి 4747 టొయోటా ఇన్నోవా వాహనానికి కారంచేడు గ్రామస్తులు నష్టం కలిగించారు.

ఈలోగా, బందోబస్తు డ్యూటీలో వున్న పోలీసు సిబ్బంది ఇరువర్గాలను చెదర గొట్టారు. ఎంఎల్ సి శ్రీమతి ఎన్. రాజకుమారి, గాయపడిన ఆమె పిఎస్ఓ ఎం. శ్రీనివాసులు చీరాలకు వెళ్ళి డా॥ అన్నె భవాని ప్రసాద్ అనే ప్రయివేటు ఆసుపత్రిలో చేరి చికిత్స పొందారు. ఆసుపత్రి నుండి సమాచారం అందిన మీదట చీరాల ఒకటవ టౌన్ పోలీసులు ఎంఎల్ సి శ్రీమతి ఎన్. రాజకుమారి స్టేటుమెంటును రికార్డు చేసి కారంచేడు పోలీసు స్టేషను ఎస్ హెచ్ ఓ కు పంపారు. ఐపిసి 149 తోపాటు 143, 354, 324, 427 సెక్షన్ల క్రింద నేరం నెం. 75/09గా ఎం ఎల్ సి శ్రీమతి ఎన్. రాజకుమారి ఇచ్చిన స్టేటుమెంటును 13-7-09 తేదీన 19.30 గంటల సమయంలో కారంచేడు పోలీసు స్టేషన్ ఎస్.ఐ. నమోదు చేసారు. ఈ కేసు పై ఇంకొల్లు సి.ఐ. దర్యాప్తు చేపట్టారు. ప్రత్యక్ష సాక్షుల సాక్ష్యాధారం ద్వారా 354, 324, సెక్షన్లను తొలగించి 323, 509, 506 సెక్షన్లను ఈ కేసుకు చేర్చడమయింది. ఈ కేసులో (1) యార్లగడ్డ కిశోర్ (2) యార్లగడ్డ నాగేశ్వరరావు (3) మన్నెం చిరంజీవి, అలియాస్ శ్రీను (4) యార్లగడ్డ శ్రీకాంత్ నిందితులుగా గుర్తించడమయింది. వారిని 27-7-09 తేదీన అరెస్టు చేసి రిమాండుకు పంపడమయింది. ఈ కేసును 23-7-09 తేదీన చార్జ్ చేయడమయింది. సిసి నెం. అందాల్సి వుంది.

**పి. సబితా ఇంద్రా రెడ్డి,**
**హోం శాఖ మంత్రి.**

శ్రీ యలమంచిలి వెంకట బాబు రాజేంద్రప్రసాద్ : అధ్యక్షా, ఆ రోజు కారంచేడులో రాజకుమారిగారికి జరిగిన అవమానానికి ప్రత్యక్షసాక్షిని నేను. వాళ్లు చాలా దారుణంగా ఎంఎల్ఏగారు పంపారు అని చెబుతూ తాగివచ్చి, ఆమె చీరపట్టుకుని లాగడం, బూతులు వాడడం, జుట్టు పట్టుకుని టేబుల్‌కు తలను కొట్టడం జరిగింది. వీటిని హోం మినిస్టరుగారు మెన్షన్ చేయలేదు.

(టిడిపి నుండి అంతరాయం)

శ్రీమతి నన్నపనేని రాజకుమారి ః నా సహనాన్ని పరీక్షించకండి .

(కాంగ్రెస్ పార్టీ గౌరవసభ్యులు సర్వశ్రీ పి. సుధాకర రెడ్డి ప్రభృతులు తమస్థానాల నుండి అభ్యంతరం చెబుతూ లేచి నిలబడ్డారు)

శ్రీ పి . సుధాకర రెడ్డి ః అధ్యక్షా, వారు ఆడవారి మీద కామెంట్ చేస్తే ఎట్లా సార్ ? మినిస్టరుగారి గురించి కామెంట్ చేశారు . మీకూ ఆడవాళ్లు ఉన్నారు, ఆయన మొగవాడేనా అలాంటి మాటలు ఏమిటండీ ? అందరికీ ఆడవాళ్లు ఉంటారు, అందరికీ మొగవాళ్లు ఉంటారు . కూర్చోండి . అధ్యక్షా, తమరు ఆ పదం తీసివేయండి .

MR.CHAIRMAN: Please, sit down. I will go through the entire record. ఇది సబ్ జుడీస్ కాదు. The case is under the investigation. The case has been registered against the accused and F.I.R has been issued. రాజేంద్ర ప్రసాద్‌గారూ ఒక్క నిముషం కూర్చోండి . Madam Home Minister kindly take interest and see that the investigation is done expeditiously. గౌరవ సభ్యురాలి ఫిర్యాదు సభముందుకు వచ్చింది కాబట్టి తగిన చర్య తీసుకోవాలి. దీనిపైన చర్చ అనవసరం. Now, I am going to take up next question. రాజేంద్రప్రసాద్ గారూ కూర్చోండి . I am not allowing any discussion.

శ్రీ యలమంచిలి వెంకట బాబు రాజేం ద్ర ప్రసాద్ ః ప్రశ్న ఒకటి వేస్తే జవాబు ఒకటి వచ్చింది .

మిస్టర్ ఛైర్మన్ ః ప్రశ్న లేదు, జవాబు లేదు . కూర్చోండి నాకు తెలుసు .

శ్రీమతి పి. సబితా ఇంద్రా రెడ్డి ః అధ్యక్షా, ఈ కేసుకు సంబంధించి రెండు మూడు రిలేటెడ్ విషయాలు సభకు తెలియజేస్తాను . మా శాఖ పరంగా ఇన్వెస్టిగేషన్ చేయడమే కాకుండా , కొంతమంది వద్ద వాంగ్మూలం తీసుకోవడం జరిగింది . సురేష్ ఇచ్చిన కంప్లయింట్ మీద అక్కడ వున్న సర్పంచ్, మిగిలిన వాళ్లమీద కేసులు బుక్‌చేశాము . ఎంఎల్‌సిగారి మీద జరిగిన దాడి గురించి కేసు బుక్ చేయడమే కాదు . దానికి సంబంధించిన వారిని అరెస్ట్ చేయడం కూడా జరిగింది. వారికి వివరాలు పంపాము . ఎంఎల్‌సిగారు ధర్నా చేయడానికి మరుసటి రోజు 14న ప్రకాశం జిల్లా కలక్టరేట్ ముందుకు వెళుతుంటే, అక్కడ అప్పటికే 144 సెక్షన్ విధించడం జరిగింది .

మ. 12.20

తరువాత ఏమైనా రాలీలు, ధర్నాలు చేయాలనుకున్నపుడు పోలీసుల పర్మిషన్‌ను తీసుకోవాలి. ఆ విధంగా పర్మిషన్‌ను తీసుకోకుండా వీరు ధర్నాకు ఉపక్రమించడమే కాకుండా, కలెక్టరేట్‌లోకి డ్యూటీకి అటెండ్ అవుతున్న సిబ్బందిని వెళ్లనీయకుండా అటకాయించడం జరిగింది. ఆ రోజు అక్కడ వున్న ఇబ్బందులను గమనించి, పోలీసులు చెబుతున్నప్పటికీ వినకుండా, చట్టానికి వ్యతిరేకంగా వారు ధర్నా చేస్తున్నపుడు, బందోబస్తులో వున్న పోలీసులు ప్రజల సౌకర్యార్థము, అక్కడ వున్న మాజీ శాసనసభ్యులు శ్రీ కరణం బలరామకృష్ణమూర్తి గారిని, ఎంఎల్‌సి వై.వి.బాబూ రాజేంద్ర ప్రసాద్ గారిని, ఎంఎల్‌సి శ్రీ సిద్ధా రాఘవ రావు గారిని, ఎంఎల్‌సి శ్రీమతి నన్నపనేని

రాజకుమారి గారిని, వీరితో సహా మొత్తం 64 మందిని, ట్రాఫిక్‌ను కంట్రోల్ చేయాలనే ఉద్దేశ్యంతో అరెస్టు చేయడం జరిగింది.

వారిని ఒంగోలు 2 టౌన్ పోలీసు స్టేషనులో క్రైమ్ నెం. 175/09/యు/341188 ఆర్/డబ్ల్యు/34 ఐపిసి క్రింద కేసును నమోదు చేయడం జరిగింది. ఎంఎల్‌సి నన్నపనేని రాజకుమారి గారిని తప్ప మిగతా వారిని అరెస్టు చేయడం జరిగింది. మిగతా ఎంఎల్‌సిలను అరెస్టు చేసినట్లుగా గౌరవ కౌన్సిల్ ఛైర్మన్ గారికి టెలిగ్రామ్ ద్వారా మెసేజ్ పంపించడం జరిగింది.

( తెలుగుదేశం సభ్యులచే తీవ్ర అంతరాయం )

మిస్టర్ ఛైర్మన్ : ఈ ప్రక్క, ఆ ప్రక్క ఆర్గ్యుమెంట్స్‌కు House is not ready to hear. Now, I am going to item No.3. I have given direction to the Home Minister to take up investigation perfectly, expeditiously and take action according to Law. This incident has happened outside the House and I have instructed to take immediate action. You contest the matter in the Court of Law but not here. I confined to your safety. I have already given direction to the Home Minister. I have given enough time. Smt. Ganga Bhavani please take your seat. I am not allowing anybody. That is the reason why I have given precedent.

SRI GADE VENKATA REDDY (MINISTER FOR ENDOWMENT): Shall I give some clarification?

MR. CHAIRMAN: It is not good. House expressed its concern. That is over. Beyond this do not make any politics here. As a Chairman I have expressed my concern. House also expressed its concern. Members also told me. What more you want? You want to settle the issue on the floor itself. Now, on the Condolence Motion.

శ్రీ దాడి వీరభద్ర రావు : ఛైర్మన్ గారికి అన్ని విషయాలూ తెలుసు కాబట్టి, సభ్యురాలి పిటిషన్‌ను వారు ఎండార్స్ కూడా చేయడం జరిగింది. హౌజ్‌లో స్పష్టంగా దీని మీద తగిన చర్య తీసుకోమని, సరియైన విచారణను జరిపించి చర్య తీసుకోవాలని ఛైర్మన్ గారు స్పష్టమైన ఆదేశాలను జారీ చేసారు. కాబట్టి మనమందరమూ ఛైర్మన్ గారితో సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

భవిష్యత్తులో ఏదైనా డెలిగేషన్ వెళ్లేటపుడు, వారికి ఇష్టం వుండవచ్చు, లేకపోవచ్చు, కాని ఇటువంటి సందర్భాలలో, అంటే నిజనిర్ధారణ కమిటీలు వెళ్లేటపుడు కూడా పోలీసు బందోబస్తు కూడా ఇచ్చి ప్రొటెక్ట్ చేసి, ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

## సంతాప ప్రతిపాదన

### మాజీ శాసన పరిషత్తు సభ్యులు శ్రీ బోళ్ల వెంకట సత్యనారాయణ మూర్తి గారి మృతి పట్ల సంతాపం

మిస్టర్ ఛైర్మన్ : ''ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన పరిషత్తు మాజీ శాసన సభ్యులు శ్రీ బోళ్ల వెంకట సత్యనారాయణ మూర్తి గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది''.

శ్రీ బోళ్ల వెంకట సత్యనారాయణ మూర్తి గారు 1936 నవంబరు 25వ తేదీన తూర్పు గోదావరి జిల్లాలో జన్మించారు. వీరు 1980 సంవత్సరంలో స్థానిక సంస్థల నుండి శాసన పరిషత్తు సభ్యునిగా ఎన్నికైనారు. వీరు 1959 నుంచి 1987 వరకూ పి. గన్నవరం పంచాయతీ సమితి ప్రెసిడెంట్‌గా వ్యవహరించారు. వీరు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ సలహా సమితి, మరియు జోనల్ రైల్వే ప్రయాణీకుల సమితులకు సభ్యునిగా కొనసాగారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ పరిశ్రమల సంస్థ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వాణిజ్య సంస్థ మరియు ఎస్‌కెసి సెంట్రల్ బ్యాంకుకు డైరక్టర్‌గా పని చేసారు. వీరు జిల్లా అభివృద్ధికి ఎంతో కృషి చేసారు.

వీరు 2009 సంవత్సరం జూలై 9వ తేదీన మరణించారు. వీరి వయస్సు 73 సంవత్సరములు. వీరి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ రెండు నిమిషముల పాటు మౌనం పాటిద్దాము.

(సభ రెండు నిమిషాలు మౌనం పాటించింది)

## సభా సమక్షంలో ఉంచిన పత్రాలు

MR.CHAIRMAN: All the papers are deemed to have been laid on the Table of the House.

1. A copy of the notification issued in G.O.Ms. No. 20, Industries & Commerce (Tex) Department, dated 29.01.2009, declaring the Yemmiganur Handloom Weavers Co-operative Society Limited, (H.W.C.S., Ltd., ) Yemmiganur, as relief undertaking under the provisions of the A.P. Relief Undertakings (Special Provision) Act, 1971, as required under Section 6 of the said Act, and

2. A copy of the 21st Annual Report of the Andhra Pradesh Beverages Corporation Limited for the year 2007-2008, in compliance with Section 619 (3) of the Companies Act, 1956.

## ప్రభుత్వ ప్రతిపాదనలు

## 2009-2010 సవత్సరపు ఆర్థిక సమితుల సభ్యుల ఎన్నిక గురించి.

MR. CHAIRMAN: Sri Gade Venkata Reddy, Minister for Endowments Move the Motion on behalf of the Chief Minister Dr.Y.S.Rajayasekhara Reddy:

SRI GADE VENKAT REDDY (ON BEHALF OF CHIEF MINISTER, MINISTER FOR ENDOWMENTS)

Mr.Chairman Sir, I beg to move:

1. "That the Members of this House do proceed to elect 5 Members from among its Members as Members of the Committee on Public Accounts for the year 2009-2010, in the manner required under Rule 263 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Council,"

2. "That the Members of this House do proceed to elect 5 Members from among its Members as Members of the Committee on Estimates for the year 2009-2010, in the manner required under Rule 264 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Council," and

3. "That the Members of this House do proceed to elect 5 members from among its Members as Members of the Committee on Public Undertakings for the year 2009-2010, in the manner required under Rule 265 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Council."

శ్రీ దాడి వీరభద్ర రావు : సర్, స్టాట్యుటరీ కమిటీలు ఏవైతే వున్నాయో, వాటిలో ఒక్కదానికైనా చైర్మన్‌షిప్‌ను మన కౌన్సిల్ సభ్యులలో ఎవరైనా ఒకరికి ఇవ్వ వలసిందిగా కోరుతున్నాను.

SRI GADE VENKATA REDDY: So far as Assembly rules are concerned those Members can only be appointed as Chairman of the PAC. You have to amend those rules.

MR. CHAIRMAN: Only for Financial Committees?

SRI GADE VENKATA REDDY: For all the three Committees Sir.

శ్రీ దాడి వీరభద్ర రావు : కౌన్సిల్ ఏర్పడక ముందు అసెంబ్లీ రూల్స్ వున్నాయి. కౌన్సిల్ ఏర్పడిన తరువాత అసెంబ్లీ రూల్స్‌ను మార్చవలసిన అవసరం వుంది. మనం చైర్మన్ గారి అధ్యక్షతన కౌన్సిల్‌కు సంబంధించి కొన్ని రూల్స్‌ను తయారు చేయడం జరిగింది. ఆ విధంగానే అసెంబ్లీ రూల్స్‌ను కూడా మాడిఫై చేయవలసిన అవసరం వుంది. కౌన్సిల్‌ను కూడా దృష్టిలో వుంచుకునే జాయింట్ కమిటీలను వేస్తున్నారు కదా.

SRI GADE VENKATA REDDY: I hope the concerned Minister will communicate to the Speaker and I think they will consider.

MR. CHAIRMAN: I have already discussed with the Speaker and the matter is under process.

శ్రీ గాదె వెంకట రెడ్డి : నేను అన్నదీ అదే కదా సర్, ........ It is under the process.

శ్రీ దాడి వీరభద్ర రావు : చైర్మన్ గారు ఆల్‌రెడీ మాట్లాడారు కాబట్టి మంత్రి గారు కూడా దానిని కన్‌సిడర్ చేస్తే బాగుంటుంది.

SRI GADE VENKATA REDDY: I have already given answer. డెసిషన్ తీసుకోలేదు కాబట్టి కన్‌సిడరేషన్ అనే మాట వచ్చింది కదా.

MR.CHAIRMAN: All the 87 Members gave a representation to me duly signed.

Motions moved. The question is ;

1. "That the Members of this House do proceed to elect 5 Members from among its Members as Members of the Committee on Public Accounts for the year 2009-2010, in the manner required under Rule 263 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Council,"

2."That the Members of this House do proceed to elect 5 Members from among its Members as Members of the Committee on Estimates for the year 2009-2010, in the manner required under Rule 264 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Council," and

3. "That the Members of this House do proceed to elect 5 members from among its Members as Members of the Committee on Public Undertakings for the year 2009-2010, in the manner required under Rule 265 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Council."

(pause)

The motions were adoped.

మ.12.30

<u>ప్రకటన</u>

<u>**2009-2010** సంవత్సరపు ఆర్థిక సమితుల ఎన్నికల కార్యక్రమ అనుసూచి గురించి</u>

MR. CHAIRMANI am to announce to the House that in accordance with the regulations made by me for the Conduct of Elections according to the principle of proportional representation by means of single transferable vote, I fix the following programme of dates for the elections to the Committee on Public Accounts, Committee on Estimates and Committee on Public Undertakings for the year 2009-2010 :

| | | |
|---|---|---|
| i) | Last date for filing of Nominations | : upto 3.00 P.M. on 17-8-2009 (Monday) |
| ii) | Date for scrutiny of Nominations | : at 11.00 A.M. on 19-8-2009 (Wednesday) |
| iii) | Last date for withdrawal of Candidatures | : upto 3.00 P.M. on 21-8-2009 (Friday) |
| iv) | Date on which a poll shall, if necessary be held | : from 9.00 A.M. to 2.00 P.M. on 28-8-2009 (Friday) |

Now discussion on Higher Education.

<u>లఘుచర్చ</u>

<u>ఉన్నత మరియు సాంకేతిక విద్యపై చర్చ</u>

(అనుబంధము-2)

శ్రీ డాచూరి రామిరెడ్డిః అధ్యక్షా, ఇప్పుడు హయ్యర్ ఎడ్యుకేషన్‌లో, టెక్నికల్ ఎడ్యుకేషన్ ఉంది.తమరు అంగీకరిస్తే, లక్ష్మణరావుగారు టెక్నికల్ ఎడ్యుకేషన్‌కి సంబంధించి రెండు నిమిషాలు ఐఐఐటి., సీట్స్‌కి సంబంధించి మాట్లాడిన తరుహాత హయ్యర్ ఎడ్యుకేషన్ తీసుకుంటే బాగుంటుంది.

శ్రీ పోట్ల నాగేశ్వరరావు (ఖమ్మం) : ఈ రాష్ట్రంలో ఉన్నత విద్య, సాంకేతిక విద్య, మొత్తంగా ప్రైవేట్ బాట పట్టింది. ఇటీవల ఢిల్లీలో జరిగిన పరిణామాలు చూసాము. అక్కడ జరిగిన పరిణామాలు ఇంత పెద్ద స్థాయిలో ఉన్నత విద్యకి, సాంకేతిక విద్యకి సంబంధించి అటానమస్ బాడీస్ పెద్ద ఎత్తున లంచాలమయం అయిన పరిస్థితి మన అందరి దృష్టికి వచ్చింది. దీనినిబట్టి ఈ రాష్ట్రంలో సాంకేతిక విద్య, ఏఐసిటిఇకి సంబంధించి ఎలా జరుగుతు న్నాయో, దాని పరిణామాలు మెంబర్ సెక్రటరి జైలుకి వెళ్లడం, సిబిఐ కేసులు పెట్టడం ఈ విధంగా ఏఐసిటిఇ. పెద్ద ఎత్తున అవినీతితో కూరుకుపోవడం జరిగింది. ఇబ్బడిముబ్బడిగా సౌకర్యాలు లేకున్నా అధ్యాపకులు లేకిన్నా ఈ రాష్ట్రంలో ఇంజనీరింగ్ కాలేజీలు పుట్టగొడుగుల్లా పుట్టుకు వచ్చాయి. 2009-10లో ఒక ఇంజనీరింగ్ కాలేజ్‌కి ప్రిన్సిపాల్ లేక జెఎన్‌టియు., కండీషన్స్ పెట్టి వారికి అఫీలియేషన్ ఇచ్చింది. ఇవ్వడం కూడా ఎలా ఇచ్చిందంటే, ఒక ఇంజనీరింగ్ కాలేజ్‌కి ప్రిన్సిపాల్ దొరకలేదు. అయినాకూడా అఫీలియేషన్ వచ్చింది. జెఎన్‌టియు కండీషన్స్ ఏమి పెట్టిందంటే, ఆరు మాసాలలో పిహెచ్‌డి, ఉన్న ప్రిన్సిపాల్‌ని తీసుకురాగలిగితే మీ అఫీలియేషన్ కొనసాగుతుంద న్నారు. ఒక ప్రిన్సిపాల్ పోస్టుకి, పిహెచ్‌డి., దొరకని పరిస్థితి ఈ రాష్ట్రంలో వచ్చిన తరువాత ఈ రాష్ట్రంలో సాంకేతిక విద్య తగిన స్థాయిలో జరుగుతోందని అనుకోవచ్చునా? నాసిగా అధ్యాపకులు ఉన్నారు. కేవలం బిటెక్., గ్రాడ్యుయే ట్స్‌తో వారికి పాఠాలు చెప్పిస్తున్నారు. సాంకేతిక విద్య ఇంత స్థాయికి దిగజారింది. కనీసం ఒక డిపార్ట్‌మెంట్‌కి ఎంటెక్., పిహెచ్‌డి., లేకుండా ఉండడం, భవిష్యత్తులో మన దగ్గర నుండి ప్రొడ్యూస్‌అయ్యేవారు టెక్నికల్ ఎడ్యుకేష న్‌కి సంబంధించి విద్యార్థులు పనికి రాకుండా పోయే ప్రమాదం ఉంది. వీరంతా అత్యంత బలమయిన ఆంధ్ర రాష్ట్రం నుండి బిటెక్ విద్యార్థులు అవమానపడే పరిస్థితి రాకూడదని సాంకేతిక విద్యాశాఖామంత్రిగారికి తమ ద్వారా కోరుతున్నాను.

(గౌరవ డెప్యూటీ ఛైర్మన్ అధ్యక్ష స్థానం వహించారు)

ఎంబిఏ., ఎంసిఏ., పిజి.,డిగ్రీ కాలేజీల విషయంలో ఈ రాష్ట్రంలో రేకుల షెడ్డుల క్రింద పిజి., కళాశాలలు నడుస్తున్నాయి. భవనాలు లేకుండా, వసతులు లేకుండా అధ్యాపకులు లేకుండా ఏ రకమైన సౌకర్యాలు లేకుండా విద్య కొనసాగుతోంది. వీటంతటికి కారణం ప్రైవేట్‌కి విద్య ఇవ్వడమే. ఎక్కువ శాతం డైల్యూట్ అయిందనే మాట అందరూ మాట్లాడుతున్న విషయం. మన రాష్ట్ర ప్రభుత్వ బడ్జట్ చూస్తే, సాంకేతిక విద్యకి బడ్జట్ పోయిన సంవ త్సరంకన్నా ఈ సంవత్సరం అలొకేషన్ తక్కువ గా ఉంది. హెచ్‌ఆర్ డెవలప్‌మెంట్‌లో మన రాష్ట్రం పెద్ద ఎత్తున స్కాలర్‌షిప్స్ ఇచ్చి మానవ వనరులు ఉత్పత్తి చేసి భవిష్యత్తులో సంపదను తయారు చేస్తున్నామని చెపుతున్నారు.

అయినా, మన రాష్ట్రం విద్యాభివృద్ధిలో ఈ దేశంలో 15వ స్థానంలో ఉన్న మాట వాస్తవం కాదా? మానవ వనరుల అభివృద్ధిలో మన ఆంధ్ర రాష్ట్రం 10వ స్థానంలో ఉన్న మాట వాస్తవం కాదా? ఈ పరిస్థితులు ఉంటే, మనందరం ఈ రాష్ట్రంలో పెద్ద ఎత్తున అభివృద్ధి జరుగుతుంది, విద్యాభివృద్ధి జరుగుతుంది, స్కాలర్‌షిప్స్ ఇస్తు న్నాము, దానితో అంతా జరుగుతుందని చెబుతున్నాము. నేను కోరేదేమంటే, ఈ రాష్ట్రంలో విశ్వవిద్యాలయాలలో ఉన్నత విద్యకి ఏమి కేటాయింపులు ఇచ్చాము. వాటిలో ఎంత ఖర్చు పెడుతున్నాము? ఈ రాష్ట్రంలో జిల్లాకు ఒక విశ్వవిద్యాలయం స్థాపించాలని అనుకున్నాము. మంచిదే. అదే విధంగా, వాటికి కావలసిన నిధులు ఇవ్వవలసిన బాధ్యత ప్రభుత్వానిదే. వాటికి సరిపోయిన స్థాయిఅని చెబుతూ, నిన్న గౌరవసభ్యులు రామయ్యగారు మాట్లా డారు. ఉస్మానియా విశ్వవిద్యాలయ దీన పరిస్థితి దాని ఆర్థిక స్థితిగతులు, ఏ విధంగా వైస్ ఛాన్సిలర్ డిపార్ట్‌మెంట్‌లో బడ్జట్ కోసం అర్థించవలసిన పరిస్థితి ఎలా వచ్చిందో చెప్పారు. ఈ రాష్ట్రంలో ఉన్నత, సాంకేతిక విద్య రెండూ పడి పోయే ప్రమాదం ఉంది. ఈ రాష్ట్రంలో వరల్డ్ బ్యాంక్ ద్వారా ఆర్థిక సహాయం ఇప్పించాలి. ప్రభుత్వం ఏమీ ఇవ్వవల సిన అవసరం లేదు. ప్రభుత్వం ఇనీషియేట్ చేసి 20,25 సంవత్సరాల నుండి మంచి కళాశాలలుగా పేరు తెచ్చు

కొని నేషనల్ బోర్డ్ ఆఫ్ అక్రెడిటేషన్ గుర్తింపు పొందిన కళాశాలలకు వరల్డ్ బ్యాంక్ ద్వారా ప్రభుత్వాన్ని లైజన్ చేసి రీసర్చ్ అండ్ డెవలప్‌మెంట్‌కానీ, పిహెచ్‌డిలు జరిపే పరిస్థితులు తీసుకురావాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఇచ్చిన వరల్డ్ బ్యాంక్ అప్పును ఆ కళాశాలలే భరించి అభివృద్ధి చేసుకుని వారే తిరుగి చెల్లించే విధంగా ప్రభుత్వం లైజన్ చేస్తే బాగుంటుంది. దీని ద్వారా ఈ రాష్ట్రంలో ఒక మంచి టెక్నికల్ స్కిల్, టీచింగ్ స్టాఫ్ ప్రొడ్యూజ్ అవుతారని ఆశాభావం. ఈ రాష్ట్రంలో ఈ విధమైన అభివృద్ధికి వరల్డ్ బ్యాంక్ నుంచి ఇనీషియేట్ చేసిన కాలేజీలు మూడు ఉన్నాయి. బాపట్ల ఇంజనీరింగ్ కాలేజీకి, శ్రీనిధి ఇంజనీరింగ్ కాలేజీకి, నంద్యాలలోని రాజీవ్ గాంధి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఈ మూడింటికి వరల్డ్ బ్యాంక్ డైరెక్ట్‌గా లోన్ ఇచ్చింది. ఎవరు అక్రెడిషన్ కలిగి ఉన్నారో వారందరికి ప్రభుత్వం వరల్డ్‌బ్యాంక్ ద్వారా లైజన్ చేసి అప్పులు ఇవ్వమని తద్వారా రీసర్చ్ అండ్ డెవలప్‌మెంట్ వచ్చే అవకాశం ఉంటుందని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

మ. 12.40

అధ్యక్షా, ప్రభుత్వం రాష్ట్రంలో ఆర్భాటంగా ప్రకటించి నామమాత్రంగా ప్రారంభించిన విశ్వవిద్యాలయాలన్నింటినీ క్వాలిటీ కలిగిన విశ్వవిద్యాలయాలుగా తయారుచేయాలని నేను ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. మరొక చిత్రమైన పరిస్థితి ఏమిటంటే, రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యాలు ప్రతి ఒక్కరు ఏఐసీటీఈ అధికారులకు లంచం ఇచ్చి తెచ్చుకొన్నారు. ఉదాహరణకు ఇటీవల ఏఐసీటీఈ సభ్యుని సీబీఐ అరెస్ట్ చేయడమే దీనికి నిదర్శనం. క్వాలిటీ ఉండి కూడా డబ్బు లంచం ఇవ్వనిదే ఇంజనీరింగ్ కళాశాలలకు అనుమతులు తెచ్చుకోలేనట్టి పరిస్థితి ఏర్పడింది. క్వాలిటీ ఉండి, ఏఐసీటీఈ నార్మ్స్ మెయిన్‌టేయిన్ చేసిన కాలేజీ యాజమాన్యాలకు ఇది చాలా అసౌకర్యం కలిగించింది. క్వాలిటీ లేని మరియు ఏఐసీటీఈ నార్మ్స్ మెయిన్‌టేయిన్ చేయని వాళ్లతోపాటు ఏఐసీటీఈ గైడ్‌లైన్స్ ప్రకారం అన్ని సమకూర్చుకున్న వాళ్లకు కూడా ఇది అసౌకర్యం కలిగించింది. దీని వల్ల మెరిట్ వాళ్లకు కూడా ఇబ్బంది కలిగింది.

అదే విధంగా, రాష్ట్రంలో ప్రస్తుతం జరుగుతున్న ఎంసెట్ వెబ్ కౌన్సిలింగ్ గురించి విద్యార్థులు, తల్లిదండ్రులు చాలా ఆవేదన చెందుతున్నారు. ఇది ఫెయిల్ అయ్యే అవకాశం ఉందని తల్లిదండ్రులలో చాలా ఆందోళన ఉంది. విద్యార్థులకు అన్యాయం జరుగుతుందనే భయం, ఆందోళన తల్లిదండ్రులను పీడుస్తున్నది. నిన్న జరిగిన ఐఐటీ అలాట్‌మెంట్‌లో జరిగినటువంటి లోపాలు తిరిగి ఎంసెట్ వెబ్ కౌన్సిలింగ్‌లో కూడా జరుగుతాయేమోననే అందోళనను తల్లిదండ్రులు వ్యక్తం చేస్తున్నారు. 2.40 లక్షల మంది విద్యార్థులకు అన్యాయం జరగకుండా చూడాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ చుక్కా రామయ్య (నల్గొండ, వరంగల్, ఖమ్మం) : అధ్యక్షా, ఏ రంగంలో అయితే నేను 50 సంవత్సరాలు గడిపానో ఆ రంగం గురించి ఈరోజు రెండు, మూడు సూచనలు చేస్తాను.

ఒకటి, ఇప్పుడు మనం ట్రాన్సిషన్ పీరియడ్‌లో ఉన్నాం అధ్యక్షా. హైదరాబాద్‌లోని నాగోలు దగ్గర గత 10 సంవత్సరాల నుండి ఎస్సీ, ఎస్టీల పిల్లల్లో ఉన్న ప్రతిభను బయటకు తీసుకురావాలనే ఉద్దేశంతో ఒక స్కూలు రన్ చేస్తున్నాను. ఓపిక ఉంటే మీరు ఒకసారి అక్కడకి వెళ్లి చూడండి. ఈ సంవత్సరం ఆ స్కూలు నుండి వెళ్లిన 40 మంది ఎస్సీ, ఎస్టీ విద్యార్థులలో 12 మంది ఐఐటీ కి సెలక్ట్ అయ్యారనే విషయాన్ని మీకు మనవి చేస్తున్నాను.

(హర్షధ్వానాలు)

అదే కాకుండా, అదే స్కూలు నుండి మరో 8 మంది ఎన్ఐటీలకు సెలక్టయ్యారనే విషయాన్ని తెలియచేస్తున్నాను. అంటే, మనం ఒక ట్రాన్సిషన్ పీరియడ్‌లో ఉన్నాము. హయ్యర్ ఎడ్యుకేషన్ ఇప్పటివరకు అలైటిస్ట్‌గా ఉంది. అది ఈనాడు మాస్ ఎడ్యుకేషన్‌గా మారుతోంది. మాస్ ఎడ్యుకేషన్‌గానే కాకుండా యూనివర్సల్ ఎడ్యుకేషన్‌గా కూడా మారుతోంది. ఇది ఒక గొప్ప పరిణామం. ఈ పరిణామాన్ని ఆంధ్రప్రదేశ్ విద్యార్థులే తీసుకువచ్చారనే విషయాన్ని మనవి చేస్తున్నాను.

(ప్రస్తుత ప్రభుత్వమే తీసుకువచ్చిందని ట్రెజరీబెంచ్‌స్ నుండి అభిప్రాయం వ్యక్తం చేశారు.)

ప్రభుత్వం ఒక భాగమే కాని, మొత్తం ఎడ్యుకేషన్‌ను ఇంజన్ చేస్తున్నది మాత్రం విద్యార్థులే అని మనవి చేస్తున్నాను. రాజకీయరంగుతో నేను మాట్లాడటం లేదు. ఏ ప్రభుత్వమైనా అధికారంలో ఉండవచ్చు కాని గత 25 సంవత్సరాల నుండి ఆంధ్రప్రదేశ్ లో వచ్చినటువంటి ఈ సైలెంట్ విప్లవాన్ని తీసుకువచ్చింది మన విద్యార్థులే అనే విషయాన్ని మనందరం ఒప్పుకొని తీరాలనే విషయాన్ని మనవి చేస్తున్నాను. అంతేకాకుండా, క్లాస్ బ్యారియర్స్‌ను కూడా మనం దాటుతున్నాం. ఇది చాలా ప్రధాన అంశం. చదువు యొక్క ప్రత్యేక లక్ష్యం సమాజ పరివర్తనను తీసుకురావడం. ఆ సమాజ పరివర్తనకు ఈనాటి చదువు దోహద పడుతోంది. నిన్న, మొన్నటి వరకు పై ఉద్యోగ వర్గం వాళ్లు ఉపయోగించే విమానాన్నే కాదు చిన్న బండిని కూడా చూడనటువంటి ఎస్సీ,ఎస్టీ లకు చెందిన పిల్లలు ఈ రోజు విమానంలో హైయస్ట్ సైంటిస్టులతోపాటు కూర్చొని ప్రపంచంలోని సైన్సు విషయాలమీద జరుగుతున్న చర్చలలో పాల్గొనడం వల్ల వాళ్ల యొక్క ఆత్మ విశ్వాసం ఎంత పెరుగుతుందో ఒకసారి చూడవలసిందని మనవి చేస్తున్నాను. అంటే, హయ్యర్ ఎడ్యుకేషన్ లోపల ప్రజాస్వామీకరణ జరుగుతుందని మనవి చేస్తున్నాను. అలాంటి టైంలో ఈరోజు హయ్యర్ ఎడ్యుకేషన్ గురించి మాట్లాడటానికి ఒకప్రక్క నాకు ఎంతో సంతోషంగా ఉన్నా , మన దగ్గరున్న కాలేజీల పరిస్థితి చూస్తుంటే మరొకప్రక్క చాలా బాధ అనిపిస్తోంది. రాష్ట్రంలో సుమారు 500 ఇంజనీరింగ్ కాలేజీలను తీసుకురావడంలో ప్లాన్ ఉందా అని అడుగుతున్నాను. హయ్యర్ ఎడ్యుకేషన్ అనేది కేవలం విద్యాలయాల కోసమే కాదు అది మన ఆర్థిక రంగానికి సహాయపడుతూ ఉండాలి. హయ్యర్ ఎడ్యుకేషన్ యొక్క ప్రధాన లక్ష్యం ఎకనామిక్ ప్రోగ్రెస్‌కు సహాయపడాలి కాబట్టి ప్లానింగ్ చాలా అవసరం. మన రాష్ట్రంలో ఉన్న 500 ఇంజనీరింగ్ కాలేజీలలో దాదాపు 2 లక్షలకు పైగా సీట్లు ఉన్నాయి. ఒకసారి ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్‌ను కనుక పరిశీలించినట్లయితే, ఇంటర్మీడియట్‌లో మాథ్స్ సబ్జెక్ట్ కలిగిన ఎంపీసీ గ్రూపు దినదినం పెరుగుతోంది. బైపీసీ గ్రూపు దినదినం తగ్గుతోంది. ఈ సంవత్సరం ఎక్కడికి వచ్చింది అంటే, గత రెండు సంవత్సరాల కంటే ముందు 30000 ఉన్న బైపీసీ విద్యార్థుల సంఖ్య ఈరోజు 20000 గా మాత్రమే ఉంది. ఈ విధంగా గొప్ప ఎత్తున మార్పు వస్తోంది. ఒకనాడు ఎంపీసీ సెక్షన్ల సంఖ్య చాలా తక్కువగా ఉండేవి. బైపీసీ సెక్షన్లు ఎక్కువగా ఉండేవి. ఈనాడు ఎంపీసీ సెక్షన్ల సంఖ్య పెరగడం వల్ల వేల కొద్ది ఎంపీసీ విద్యార్థులు తయారవుతున్నారు. బైపీసీ విద్యార్థుల సంఖ్య నానాటికి తగ్గిపోవ్వందువల్ల అన్-ప్లాన్డ్ డెవలప్‌మెంట్ జరుగుతుందనే విషయాన్ని మనవి చేస్తున్నాను. అన్-ప్లాన్డ్ డెవలప్‌మెంట్ ఎకానమీకి దోహదపడదనే మాటను నేను మీకు మనవి చేస్తున్నాను. 500 ఇంజనీరింగ్ కాలేజీలు వచ్చేటప్పటికి ఈనాడు పరిస్థితి ఏ విధంగా ఉందంటే, 10 రోజుల క్రితం వచ్చిన ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం రిజల్ట్సును చూస్తే, ఫస్ట్ ఇయర్‌లో 29 శాతం మంది విద్యార్థులు తప్పడం జరిగింది. ఎందువల్ల ఇలా జరుగుతుందనేది మనం ఆలోచించాల్సిన అవసరముంది. మామూలు క్లాసులలో తప్పడం వేరు ఇంజనీరింగ్‌లో తప్పడం వేరు. ఎంసెట్ దాటిన తరువాత ఎన్నో ఆశలతో ఇంజనీరింగ్ కాలేజీలలో చేరుతున్న వాళ్లు మొదటి సంవత్సరంలోనే తప్పుతున్నారనే దానిని మర్చిపోకూడదనే విషయాన్ని మనవి చేస్తూ, దాని గురించి ప్రభుత్వం ఏమి ఆలోచిస్తుందని అడుగుతున్నాను. దీనికి, ఆల్టర్నేటివ్ ప్రొపోజల్ మీ ముందు పెడుతున్నాను. ఏ విధంగా

అయితే మిగతా విద్యకు సంబంధించి ర్యాంకింగ్ జరుగుతుందో అదే విధంగా ఇంజనీరింగ్ కళాశాలలన్నింటినికి కూడా ర్యాంకింగ్ ఇవ్వండి. ర్యాంకింగ్ చేసి మొదటి సంవత్సరం, రెండవ సంవత్సరం, మూడవ సంవత్సరం, నాల్గవ సంవత్సరంలో ఒక్కొక్క కాలేజీలో ఉన్న డిపార్టుమెంట్ వారీగా ఏమి రిజల్ట్స్ ఉన్నాయనే వివరాలను ఎంసెట్ కౌన్సిలింగ్ జరుగుతున్నప్పుడే తల్లిదండ్రులకు తెలియచేస్తే దానిని ఆధారం చేసుకొని తల్లిదండ్రులు కాలేజీలకు, బ్రాంచీలకు ఆప్షన్ చేసే అవకాశం ఏర్పడుతుంది. అది లేకుండా కాలేజీ గోడలు చూపించి లేకుంటే లేని టీచింగ్ స్టాఫ్‌ను ఉన్నట్లు గా చూపించి తల్లిదండ్రులను భ్రమ పెట్టే దాని కన్నా ర్యాంకింగ్ ఇస్తే చాలా బాగుంటుంది. ఇంజనీరింగ్ కాలేజీలకు ఇచ్చే ర్యాంకింగ్ ఆధారంతో ఆప్షన్ చేసే అవకాశాన్ని కనీసం వచ్చే విద్యా సంవత్సరం నుండి అయినా కల్పించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఈ సంవత్సరం రిజల్ట్స్‌ను ఆధారం చేసుకొని వచ్చే సంవత్సరం ఎంసెట్ జరిగే లోపు ఇంజనీరింగ్ కాలేజీలకు ర్యాంకింగ్ ఇచ్చే పద్ధతిని ప్రవేశపెట్టి తద్వారా ఈ సమాచారాన్ని ఎంసెట్‌కు హాజరయ్యే విద్యార్థులకు ఇవ్వండని రిక్వెస్ట్ చేస్తున్నాను.

రెండవది, ఇంజనీరింగ్ కళాశాలల యొక్క చదువును తీసుకుంటే, ఈ మధ్యనే ఇన్ఫోసిస్ అధినేత నారాయణమూర్తి గారు వ్రాసిన పుస్తకంలో స్పష్టంగా ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఇంజనీరింగ్ విద్యార్థులకు నైపుణ్యం కొరవడిందని, కనీసం వాళ్లకు రెండు, మూడు సంవత్సరాలు ట్రైనింగ్ ఇచ్చిన తరువాత మాత్రమే సంస్థలో అబ్జార్బ్ చేసుకోవలసిన పరిస్థితి వస్తోందని తెలియచేశారనే విషయాన్ని సభకు తెలియచేస్తున్నాను. ఇక్కడ టీచింగ్ చాలా హారిబుల్‌గా ఉందనే విషయాన్ని మనవి చేస్తూ, దీని గురించి కూడా ప్రభుత్వం ఆలోచించాల్సిన అవసరముంది. నేను సభ యొక్క సమయాన్ని వృథా చేయదలచుకోలేదు. అఫిలియేషన్ అంటే కేవలం సర్టిఫికేట్లు ఇవ్వడమే కాదు యూనివర్శిటీ ప్రొఫెసర్స్ ఆ అఫిలియేటెడ్ కాలేజీలకు వెళ్లి అక్కడున్న టీచింగ్ స్టాఫ్‌తో కొంత కాలం గడపాలి. జెఎన్‌టీయూలో ఎంత మంది ప్రొఫెసర్స్ ఉన్నారు? బోర్డు మార్చగానే యూనివర్శిటీలు కావు. అఫిలియేటెడ్ కాలేజీల టీచింగ్ స్టాఫ్‌ను, ఆ కాలేజీల సంఖ్యను దృష్టిలో పెట్టుకొని యూనివర్శిటీ తన యొక్క ప్రొఫెసర్స్ సంఖ్యను పెంచాల్సిన అవసరముంది కాబట్టి దీని గురించి కూడా ఆలోచించవలసిందిగా మనవి చేస్తున్నాను.

మూడవది, యూనివర్శిటీ కాలేజీల యొక్క అకడెమిక్ వర్క్‌ను కంట్రోల్ చేయడానికి ప్రత్యేకంగా ఒక రెగ్యులేటరీ బాడీని పెట్టాలని సూచిస్తున్నాను. రెగ్యులేటరీ బాడీగా ఇప్పటివరకు ఉన్న కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ ఇచ్చిన రిపోర్టును బయటపెట్టకపోవడం వల్ల తల్లిదండ్రులు భ్రమలో ఉంటున్నారు. కాబట్టి ఒక పర్మినెంట్ రెగ్యులేటరీ మిషనరీని ఏర్పాటు చేసి, ఇంజనీరింగ్ కాలేజీల అకడెమిక్ వర్క్‌ను కంట్రోల్ చేసేందుకు ఆ రెగ్యులేటరీ మిషనరీకి అవకాశం కల్పించవలసిందిగా మనవి చేస్తూ, టెక్నికల్ ఎడ్యుకేషన్‌కు సంబంధించి మూడు ప్రొపోజల్స్ ప్రభుత్వం ముందు పెట్టాను.

మ. 12.50

మీరు 12 యూనివర్శిటీలను పెట్టారు. నేను చాలా సంతోషించాను. యూనివర్శిటీ అంటే ఏమిటి? A University is a place where ideas germinate. A University is a place where ideas grow. A University is a place where ideas stand. ప్రపంచంలో ఉన్న ఐడియాస్ ఎక్కడైతే జర్మినేట్ అవుతాయో దానిని యూనివర్శిటీ అంటారు. కేవలం బోర్డు పెడితే యూనివర్శిటీ అయిపోదు. యూనివర్శిటీలలో ఏమి జరుగుతున్నాయో ఒకసారి చూడండి. యూనివర్శిటీలకు ఎంత డబ్బు ఖర్చుపెట్టాము? యష్పాల్ కమిటీ యొక్క రిపోర్ట్‌ని చదవమని రిక్వెస్ట్ చేస్తున్నాను. మన దగ్గర రీసర్చ్ గురించి అందరూ ఆందోళన చేస్తున్నారు. ఒకప్పుడు ఐ.ఐ.టీలు లేవు. ఒకప్పుడు ఒక డిపార్ట్‌మెంట్ నుండి అరవై పేపర్లు వచ్చేవి, ఈనాడు రెండు పేపర్లు

కూడా రావడం లేదు. నేను ఐ.ఐ.టీల గురించి మాత్రమే చెబుతున్నాను. ఈ యాభై సంవత్సరాలలో మనం ఎంతమంది నోబుల్ లారేట్స్‌ని తయారుచేశాము? మన దగ్గర రీసర్చ్ దారుణంగా పడిపోతుంది. యూనివర్శిటీలలో ప్రధానంగా రీసర్చ్ జరగాలి. ఆ రీసర్చ్ గురించి ఏ విధమైన ప్రయత్నం చేస్తున్నాము? యూనివర్శిటీలను పెట్టామని మనం సంతృప్తి పడుతున్నాము. యూనివర్శిటీల మెయిన్ ఫంక్షన్ ఏమిటంటే, రీసర్చ్ జరగాలి.

అధ్యక్షా, నేను టీచింగ్ దగ్గరకు వస్తాను. టీచింగ్ అంటే కేవలం యూనివర్శిటీలలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ చదువు చెప్పడం కాదు. ప్రతి యూనివర్శిటీకి అఫిలియేటెడ్ కాలేజీలు కొన్ని ఉంటాయి. ఇతర దేశాలలో డిగ్రీ ఎడ్యుకేషన్ అఫిలియేటెడ్ కాలేజీలలో జరుగుతుంది. యూనివర్శిటీలలో పి.జి ఎడ్యుకేషన్ జరుగుతుంది. పోస్ట్ గ్రాడ్యుయేషన్ టీచర్లకు, అండర్ గ్రాడ్యుయేషన్ టీచర్లకు మధ్య ఒక విధమైన తేడా వచ్చింది. ఇతర దేశాలలో అది లేదు. ఇతర దేశాలలో ప్రొఫెసర్స్ అందరూ కొంతకాలం అండర్ గ్రాడ్యుయేట్ కాలేజీలలో పనిచేస్తారు. ఆ ఇంటరాక్షన్ ఉన్నట్లయితే టీచర్‌కి, కొత్తగా వచ్చే విద్యార్థి యొక్క మెదడు, ఆలోచనా పద్ధతి తెలుస్తుంది. అనుభవం గల ప్రొఫెసర్స్‌కి ఆ విధంగా తెలియాలి. ఆ ఇంటరాక్షన్ మన దగ్గర లేదని చెబుతున్నాను. కాలేజీలలో చదువుని ఎవరు పట్టించుకుంటున్నారో ఆలోచించండి. అండర్ గ్రాడ్యుయేట్ ఎడ్యుకేషన్ రోజురోజుకీ భ్రష్టుపట్టిపోతుంది. ఏ యూనివర్శిటీ ప్రొఫెసర్ కూడా డిగ్రీ కాలేజీకి వెళ్లడం లేదు. డిగ్రీ కాలేజీకి వెళ్లి కొంతకాలం పనిచేయాలి. ఇతర దేశాలలోని ప్రొఫెసర్స్ అండర్ గ్రాడ్యుయేట్ కాలేజీలలో పనిచేస్తారు. ఆ టీచర్లతో తిరుగుతారు. ఆ పిల్లల యొక్క అభిప్రాయాలను కనుక్కుంటారు. అండర్ గ్రాడ్యుయేట్ ఎడ్యుకేషన్ లోపల ఐడియాస్ జర్మినేట్ అవుతాయి. దానిని మనం మరచిపోతున్నాము. మనం యూనివర్శిటీలలో ఉన్నాము కాబట్టి పోస్ట్ గ్రాడ్యుయేషన్ చదువునే చూసుకుంటున్నాము. ఎక్కడైతే యూనివర్శిటీలు అండర్ గ్రాడ్యుయేట్ ఎడ్యుకేషన్‌ని నిర్లక్ష్యం చెస్తాయో అక్కడ పోస్ట్ గ్రాడ్యుయేషన్ పడిపోతుంది. మన పోస్ట్ గ్రాడ్యుయేట్ స్టడీస్ ఏమయ్యిందంటే ఫీజు కట్టుకొని, ప్రొఫెసర్లతో తమ డిపార్ట్‌మెంట్స్‌ని బ్రతికించుకుంటున్నారని మనవి చేస్తున్నాను. రీసర్చ్ లేదు. బోర్డులను చూసి మనం సంతోషపడుతున్నాము. నేను ఆల్టర్నేటీవ్‌గా మీ ముందు ఒక ప్రపోజల్ పెడుతున్నాను. Every University has to depute few professors to the affiliated colleges. Let them work there for few years. I don't say that their whole service be spent there. కొంత కాలం అక్కడ పనిచేయాలి. పనిచేసినట్లయితే అక్కడ కొత్తగా వచ్చిన విదార్థుల అభిప్రాయాలను తెలుసుకోడానికి వీలు ఉంటుంది. చదువు ఏ స్థాయిలో ఉందో కూడా తెలుస్తుంది. టీచర్లను ఇన్‌స్పైర్ చేసిన వారు కూడా అవుతారు. You can take the teachers to the frontiers of knowledge. అఫిలియేటెడ్ కాలేజీల చదువు గురించి యూనివర్శిటీ వాళ్లు ఆలోచించాలి.

అధ్యక్షా, రెండవ పాయింట్‌కి వస్తాను. అది ఎక్స్‌టెన్షన్. ఇతర యూనివర్శిటీలు ఏమి చేస్తున్నాయి? ఇదే హౌస్‌లో నేను రెండు, మూడు సార్లు చెప్పాను. మళ్లీ ఒకసారి చెబుతాను. మన దగ్గర ఈనాడు 34 విద్యాసంస్థలు ఉన్నాయి. రాష్ట్రం యొక్క అడల్ట్ లిటరసీ అరవై శాతం ఉంది. వియత్నాంలో అడల్ట్ ఎడ్యుకేషన్ లిటరసీని యూనివర్శిటీ విద్యార్థులు తీసుకొచ్చారు. కాబట్టి యూనివర్శిటీ విద్యార్థులకు దానిని సోషల్ వర్క్‌గా పెట్టాలి. దానిని ఆధారం చేసుకొని రెండు సంవత్సరాలలో మనం లిటరసీని పూర్తి చేసుకోవచ్చు.

(అంతరాయం)

అధ్యక్షా, యూనివర్శిటీలోని టీచింగ్ గురించి మనం చెప్పుకుంటున్నాము. టీచింగ్‌లో మనం ఫెయిల్ అవుతున్నాము. ఎక్స్‌టెన్షన్‌లో, రీసర్చ్‌లలో కూడా మనం ఫెయిల్ అవుతున్నాము. యూనివర్శిటీలను మనం

స్థాపించామని చెప్పుకుంటున్నాము. యూనివర్శిటీలు ఏ అవసరం కోసమైతే ఉన్నాయో, ఆ అవసరాల గురించి మనం తక్కువగా ఆలోచిస్తున్నాము. ఎక్కడైతే ఇంటలెక్చ్యువల్ ప్రొడెక్ట్ పడిపోతుందో అక్కడ ఎకనామిక్ ప్రాస్పరిటీ కూడా పడిపోతుందని చెబుతున్నాను. వచ్చే యాభై సంవత్సరాలలో మనం పరితపించవలసి వస్తుంది. హయ్యర్ ఎడ్యుకేషన్‌ని మనం నెగ్లెక్ట్ చేసినందుకు ఎకానమీ ఏ స్థాయికి వస్తుందో ఆలోచించాలని మీకు మనవి చేస్తున్నాను. అప్పటి దాకా నేను బ్రతకకపోవచ్చు. మీరు కాలేజీలను పెట్టారు.

అధ్యక్షా, నేను హయ్యర్ ఎడ్యుకేషన్‌కి వస్తాను. మీరు యాభై కాలేజీలను వెనుకబడిన ప్రాంతాలలో పెట్టారు. చేర్యాల, భూపాల్‌పల్లిలలో పెట్టారు. అక్కడ ప్రిన్సిపాల్స్, టీచర్స్ ఎవరూ లేరు. కేవలం బోర్డులు తగిలించి మేము యాభై కాలేజీలను పెట్టామని చెబుతున్నారు. బోర్డులున్నంతమాత్రాన కాలేజీలు పెట్టినట్లు కాదు. వెనుకబడిన ప్రాంతాలలోని కాలేజీలలో పర్మినెంట్ స్టాఫ్‌ని ఇవ్వాలి. దానికి ఖర్చు అవుతుందన్న మాట వాస్తవమే. It is a means for social transformation. తెలంగాణా ప్రాంతంలోని సోషల్ ట్రాన్స్‌ఫర్మేషన్ గురించి ఘంటాపథంగా చెబుతున్నారు. కేవలం కాంట్రాక్ట్ లెక్చరర్స్‌తో కాలం గడుపుతామంటే ఆ ప్రాంతాలలో ఉన్న పరిస్థితిని ఇంకా కొనసాగించినట్లు అవుతుందని మనవిచేస్తున్నాను. మీరు కాలేజీలకు ఫండ్స్ ఎంత ఇచ్చారని అడుగుతున్నాను. యూనివర్శిటీల పరిస్థితి గురించి ఆలోచించాలి. మంచానికి నాలుగు కోళ్లు అంటారు. చివరికి వచ్చేసరకి ఒకటి అవుతుంది. 530 కోట్ల రూపాయల నిధులని చెప్పారు. ఉస్మానియా యూనివర్శిటీ గురించి మొన్ననే చెప్పాను. కేవలం ఆ యూనివర్శిటీనే కాదు. శాతవాహన యూనివర్శిటీని తీసుకోండి లేక మరే యూనివర్శిటీనైనా తీసుకోండి. యూనివర్శిటీల బోర్డులు కాకుండా, యూనివర్శిటీకి కావలసిన సదుపాయాలు వచ్చాయా లేదో చూడండని మిమ్మల్ని ప్రార్థిస్తున్నాను.

మ. 1.00

ఒకనాడు ప్రైమరీ ఎడ్యుకేషన్ మెరిటోరియస్‌గా ఉండేది. ఈనాడు హయ్యర్ ఎడ్యుకేషన్ మెరిటోరియస్‌గా ఉన్నది. దాని యొక్క ప్రతిఫలం తొందరలొ ఎకానమీలో కనబడుతుంది. అంతేగాకుండా అది ఏ వర్గానికి చెందాలో ఆ వర్గాని చెందితే సమాజంలో పరివర్తన వస్తుంది. ఇటువంటి దానిని మీరు ఈజీగా తీసుకుంటున్నారు. హయ్యర్ ఎడ్యుకేషన్ బాగుపడాలంటే సెకండరీ ఎడ్యుకేషన్ యొక్క క్వాలిటీ మెరుగుపడాలి. ట్రిపుల్ ఐటీ ని పెట్టారు. సంతోషం . నానో కెమిస్ట్రీ పెడుతున్నామంటే సిలబస్ చూసి పెట్టమని చెప్పాను. సిలబస్ నిర్ణయించింది ఎవరు? టీచర్లు కాదు, ఐఐటి ప్రొఫెసర్లు నిర్ణయించారు. రెండు సంవత్సరాలైంది ఒకసారి ఎవాల్యుయేట్ చేసుకోమని చెప్పాను. మూడు ప్రాంతాలలో ఉన్న ట్రిపుల్ ఐటీలకు వెళ్లాను. నూజివీడులో చదువు ఉన్నది, భవనాలు ఉన్నాయి. రెండవది పులివెందుల వెళ్లాను అక్కడ చదువు లేదు బిల్డింగ్ ఉన్నది. మూడవది బాసర వెడితే అక్కడ బిల్డింగ్ లేదు, చదువు లేదు. మూడింటికీ మూడు పద్ధతులు. కాంపోజిషన్ చూడండి ఎలా ఉన్నదో. రెండు సంవత్సరాలైపోయింది కాబట్టి ఆ పిల్లలకు జరిగిన నష్టాన్ని దృష్టిలో పెట్టుకోమని చెబుతున్నాను, గానీ రాజకీయాలగురించి మాట్లాడడం లేదు. రెండు సంవత్సరాలలో దాదాపు పన్నెండువేల మంది పిల్లల్ని తీసుకున్నాము. వారి గతి ఏమవుతుందోనని నా ఆలోచన. మీరు పిల్లల యొక్క ఆశయాలు పెంచుతున్నారు. ఆశయాలకు అనుగుణంగా పిల్లవాడు పెరగకపోతే ఏవిధంగా నిరాశపడతాడో మీరు ఆలోచించండి. ట్రిపుల్ ఐటీలలో కమిటీలు వేశారు. క్రమంగా ఐఐటి ప్రొఫెసర్లందరూ విత్‌డ్రా అయిపోయారు. కొత్తవాళ్లతో దానిని రీకాన్స్టిట్యూట్ చెయ్యలేదు. నేను ఈ సభ ద్వారా రిక్వెస్ట్ చేసేదేమంటే ప్రతి ట్రిపుల్ ఐటీని తిరగండి, ఒక హౌస్ కమిటీని వెయ్యండి. అందరం కలిసి వెడదాం. నేను వెళ్లగానే, బిల్డింగ్స్ చూపిస్తారు, లాప్‌టాప్‌లు చూపిస్తారు, నేను లాప్‌టాప్‌లు చూసి సంతోషపడేవాడిని కాదు, క్లాస్‌రూములో టీచింగ్ చూడాలనే ఉద్దేశ్యంతో వెళ్లాను, కానీ నాకు

చూపించలేదు. The Classroom determines the caliber of the student. ఇదే కాకుండా తల్లిదండ్రులకు ఎన్నో ఆశలు ఉంటాయి. గ్రామీణ ప్రాంతాలలోని పిల్లలు ట్రిపుల్ ఐటీ చదవాలని కోరుకుంటారు. వాళ్లకు ఇంగ్లీషు రాదు. వాళ్ల తల్లిదండ్రులకు చదువు రాదు. అలాంటివాళ్లకు అన్యాయం జరిగితే చెప్పుకునే అవకాశమే ఉండడం లేదని మనవి చేసుకుంటున్నాను. వాళ్లకు ఎక్కడికి వెళ్లాలో తెలియదు. ఒక పిల్లవాడు తనకు 560 మార్కులు వచ్చాయి, ట్రిపుల్ ఐటీలో వస్తుందని అనుకున్నాడు. కానీ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్‌కు వెళ్లాలని వానికి తెలియదు, అతని తల్లిదండ్రులకు తెలియదు. కాబట్టి నేను నిన్ననే కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ ఛైర్మన్‌ను అడిగాను అయ్యా కనీసం ఒక గ్రీవాన్సెస్ సెల్ ఏర్పాటు చేస్తే , అన్యాయం జరిగినవాళ్లు కనీసం తమ బాధను చెప్పుకునే అవకాశముంటుందని అంటే ఆయన తప్పకుండా అటువంటిది ఏర్పాటు చేస్తామని చెప్పారు కాబట్టి ఈ వేదిక నుండి వారికి కృతజ్ఞత తెలియచేసుకుంటున్నాను.

శ్రీ బి. మోహన్ రెడ్డి : అధ్యక్షా, రాజశేఖరరెడ్డిగారి ప్రభుత్వంలో విద్యావిధానం తప్పకుండా బాగుపడుతుందని నమ్మే వాళ్లలో నేను ఒకడిని. శ్రీధర్ బాబుగారి ముఖం ఎంత వర్చస్సుతో ఉంటుందో అంతే ఫెయిర్‌గా హయ్యర్ ఎడ్యుకేషన్ విధానముంటుందని నేను నమ్ముతున్నాను. శ్రీధర్‌బాబుగారు అంత అందంగా దానిని తీర్చిదిద్దుతారని నేను అనుకుంటున్నాను.

(శ్రీ చెంగలరాయుడు గారు మోహన్ రెడ్డిగారి బట్టతల గురించి వ్యాఖ్యానించారు.)

అయ్యా చెంగల్ రాయుడు బట్టతల ఉన్నవాళ్లు చాలా అదృష్టవంతులము, కనీసం అడ్వర్టైజ్‌మెంట్ రాసుకొని బ్రతుకుతాము. మీరేం రాసుకొని బ్రతుకుతారయ్యా? కాబట్టి బట్టతల వాళ్లతో పెట్టుకోవద్దు.

(సభలో నవ్వులు)

అధ్యక్షా, ఉన్నతవిద్య అనేటువంటిది సమాజంలో మంచి ప్రమాణాలు పెంపొందించడానికి సోపానంగా భావించాలి. ప్రాథమిక విద్యలో ఫౌండేషన్ ఎంత బాగుంటే ఉన్నత విద్య అంత బాగుంటుంది. మనం ఇక్కడ నిర్లక్ష్యం చేస్తాం, అక్కడ పట్టుబడతాము. సారూప్యం లేక ఉన్నత విద్య అనుకున్నంతగా అభివృద్ధి చెందలేదు. ఇంజనీరింగ్ విషయమై ఎన్ని కాలేజీలలో క్వాలిఫైడ్ ప్రిన్సిపల్స్ ఉన్నారని నేను మంత్రిగారిని అడుగుతున్నాను. ఈ రాష్ట్రంలో ఇంజనీరింగ్ కాలేజీలున్నంతగా, డిగ్రీ కాలేజీలు లేవు. వికారాబాద్‌లో మొన్నమొన్నటివరకు డిగ్రీ కాలేజీ లేదు. రంగారెడ్డి జిల్లాలో ప్రభుత్వ డిగ్రీ కాలేజీలు లేవు. కానీ ఇంజనీరింగ్ కాలేజీలు ఉన్నాయి.

(అంతరాయం)

అధ్యక్షా, జనార్ధనరెడ్డిగారికి కూడా తెలుసు – ప్రిన్సిపాల్‌కి డిగ్రీలేకపోతే వేరేవాళ్ల సర్టిఫికేట్ చూపించి నడుపుతున్నారు. వాస్తవాలు చెప్పుకోవాలి. తప్పులేదు. అటువంటి పద్ధతిని సరిచెయ్యవలసిన అవసరం మనకు ఉన్నది. భవిష్యత్తులో పిల్లలు మంచి ప్రమాణాలు సాధించి ఈ సమాజాన్ని ముందుకు తీసుకెళ్లడానికి అవకాశముంటుందని మీ ద్వారా మంత్రిగారికి విన్నవించుకుంటున్నాను. ఇప్పుడు అనేక కాలేజీలు పెడుతున్నాం. ఇన్ని కాలేజీలలో మౌలిక సదుపాయాలున్నాయా అని అడుగుతున్నాను. లెక్చరర్లుంటే ప్రిన్సిపాల్ ఉండరు, ప్రిన్సిపాల్ ఉంటే లెక్చరర్ ఉండరు, ఇద్దరూ ఉంటే మౌలిక సదుపాయాలుండవు.

మ. 1.10

అధ్యక్షా, కాలేజీలకు ఇవ్వవలసినటువంటి శ్రద్ధ స్థాపకులు ఇవ్వకపోవడంతో ప్రభుత్వం చూసీ చూడనట్లుగా వదిలేస్తున్నది. ఏఐసిటి చైర్మన్‌ని తొలగించారంటే పరిస్థితి ఎలా ఉన్నదో మీరు ఆలోచించండి. దేశ వ్యాప్తంగా ఉన్నత విద్య గురించి ఇలాంటి పరిస్థితి జరిగిందనే విషయాన్ని సభ దృష్టికి తీసుకువస్తున్నాను. ముఖ్యమంత్రిగారి ఆలోచనా విధానంలో విద్యాపరంగా మన రాష్ట్రంలో మరికొన్ని యూనివర్శిటీలు, ఇంజనీరింగ్ కాలేజీలు పెట్టి అభివృద్ధి చెయ్యాలి. నా అభిప్రాయమేమిటంటే దశల వారీగా ప్లాన్ చేసుకుని, బిల్డింగ్, మౌలిక సదుపాయాలు, లెక్చరర్లు, ప్రిన్సిపల్ ఏది ముందు, ఏది వెనుక ఏ పద్ధతిలో పాటించాలో ఆలోచించి ప్లాన్ చేసుకుంటే ఖచ్చితంగా ఆశించిన ఫలితాలు వస్తాయి. అన్నీ ఒక్కసారే రావాలంటే మన దగ్గర 'అల్లా ఉద్దీన్ అద్భుతదీపం' లేదు. గతంలో ఉన్న ప్రభుత్వ హయాములలో ఒక యూనివర్శిటీ లేక రెండు యూనివర్శిటీలు తీసుకువచ్చారని రోశయ్యగారన్నారు. కానీ ముఖ్యమంత్రి డాక్టర్ వై. ఎస్. రాజశేఖర్ రెడ్డిగారి పరిపాలనా కాలంలో సుమారు 16 యూనివర్శిటీలు తీసుకు వచ్చారంటే మామూలు విషయం కాదు. ధైర్యం, చొరవ అవసరం. ఏదైనా చేస్తామనే విల్ పవర్ కావాలి. దానికి ఉదాహరణ నేనే. ఎందుకంటే చదవకపోయినా ప్యాసవుతాననే విల్ పవర్ నాకు ఉంది. విల్ పవర్ మనిషిని ముందుకు తీసుకువెడుతుంది.

(అంతరాయం)

సొమ్మొకడిది, సోకొకడిది లెక్కన అయిపోతున్నది. అయినా మేము ఊరుకుంటున్నాము. అధ్యక్షా, నేను వాస్తవం చెబుతున్నాను, కౌన్సిల్ సజావుగా నడవాలని మేము పద్ధతి మార్చి సైలెంట్‌గా ఉంటున్నాము. నేను గతంలో కౌన్సిల్ చూశాను, 8 మంది ఎం.ఎల్.సి.లు నడిపించేవారు. మినిస్టర్లు గానీ, మిగతా ఎం.ఎల్.సి.లు ప్రేక్షకుల్లాగా ఉండేవారు. ఇది నిజం. టీచర్ ఎం.ఎల్.సి.ల కొరకే ఈ కౌన్సిల్‌ని రద్దుచేసిన మాట వాస్తవం. శ్రీ ఎన్.టి.రామారావుగారు ఇద్దరు, ముగ్గురు నాయకులను తట్టుకోలేక కౌన్సిల్‌ని రద్దు చేశారు. మేము ఆ పరిస్థితి రావద్దని, చాలా జాగ్రత్తగా మేనేజ్ చేస్తున్నాము. ఎన్.టి.ఆర్ గారు నా అభిమాన హీరో.

(అంతరాయం)

అధ్యక్షా, ప్రతి కాలేజీలలో కంప్యూటర్లు, పరిశోధనాశాలలు విధిగా ఉండాలి. అవి లేకపోతే మనం విద్యార్థులని తీర్చి దిద్దలేము, దానివలన విద్యార్థులు మిగతా రాష్ట్రాల విద్యార్థులతో పోటీ పడలేరు. రెండు సంవత్సరముల క్రితం వరకు డిగ్రీ కాలేజీలలో ప్రిన్సిపాల్ పోస్టులు 50 శాతం, 60 శాతం ఖాళీలుండేవి. మేమంతాకలిసి హయ్యర్ ఎడ్యుకేషన్ కమీషనర్ వెంటపడి ఆ పోస్టులను భర్తీ చేయించేవాళ్ళం. ఇప్పుడు ఎన్ని ఖాళీలున్నాయో, వాటిని భర్తీ చేయించవలసిందిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. ప్రభుత్వం కాలేజీలలో ప్రతి నెలా 5,6 తేదీలలో ఒక తేదీని నిర్ణయించి, ఖాళీలన్నింటిని కూడా పూర్తి చేసే పద్ధతి తీసుకురావాలి. ఏ పోస్టు వేకెన్సీ ఉండకుండా ప్రమోషన్ లిస్ట్ భర్తీ చేసుకుంటూ వెడితే విలువలు పెరుగుతాయి, విద్యార్థుల భవిష్యత్తు బాగుంటుంది. ప్రిన్సిపాల్ పోస్టులు ఖాళీ అయ్యాయంటే, 3,4 సంవత్సరముల వరకూ భర్తీ కాదు. లెక్చరర్లు రిటైర్ అయ్యారంటే, 4,5 సంవత్సరముల వరకూ ఖాళీనే, రిక్రూట్‌మెంటే లేదు. ప్రత్యక్ష ఉదాహరణ ఏమిటంటే... ఈరోజు కాలేజీలలో 4,500 లెక్చరర్ల పోస్టులు ఖాళీలున్నాయి. ఈ పోస్టులన్నీ స్కూల్ అసిస్టెంట్ల నుంచి భర్తీ కావాల్సి ఉంది. కొన్ని సాంకేతిక కారణాల వల్ల ఈ పోస్టులు భర్తీ కాలేకపోతున్నాయి, దానికి మేమేమీ చెయ్యలేకపోతున్నాము. ఎం.బి.బి.ఎస్. కాలేజీలు, ఇంజనీరింగ్ కాలేజీలు, డిగ్రీ కాలేజీలకు మేము వెళ్ళినప్పుడు ఒక డిగ్రీ కాలేజీలో టాయ్‌లెట్ల నిర్వహణ సరిగ్గా లేదు. దీనివలన విద్యార్థులు, లెక్చరర్లు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. ఇందుకు వెంటనే తగు చర్యలు తీసుకోవలసినవసరం ఉంది.

నేటి పరీక్షా విధానాలలో మార్పులు తీసుకురావలసినవసరం ఉంది. కాలేజీలు, ప్రిన్సిపాల్స్, లెక్చరర్స్‌ని నియమించడంతోనే సరికాదు, మనము ఎప్పటి పరీక్షా విధానం నడుపుతున్నామో ఒకసారి ఆలోచించండి. మనము ఉన్నత విద్యామండలిని ఏర్పాటు చేసుకున్నాము. హయ్యర్ ఎడ్యుకేషన్ స్టేట్ కౌన్సిల్‌కి శ్రీ కె.సి. రెడ్డిని ఛైర్మన్‌గా నియమించుకున్నాము. కానీ ఖచ్చితంగా ఈ పరీక్షా విధానం మారాలి. పరీక్షా విధానం మారితే, ఉపాధ్యాయులు, లెక్చరర్లు, ప్రొఫెసర్ల యొక్క కష్టం కనపడుతుంది. విద్యార్థులు ఎక్కువ మంది ఉత్తీర్ణులవడానికి అవకాశం ఉంటుంది. కావున హయ్యర్ ఎడ్యుకేషన్‌లో అన్ని మౌలిక వసతులను కల్పించడంతోపాటు, పరీక్షా విధానం సంస్కరించవలసిన అవసరం ఉందని భావిస్తూ నాకు ఈ అవకాశం ఇచ్చిన అధ్యక్షులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ కందుల లక్ష్మీ దుర్గేష్ ప్రసాద్ (అసెంబ్లి) : అధ్యక్షా, దశాబ్దాల తరబడి ఉన్నత విద్యా, సాంకేతిక విద్యావసరాల కోసం ఇతర రాష్ట్రాల మీద ఆధారపడేటటువంటి దౌర్భాగ్య పరిస్థితుల నుంచి మరియు అక్కడ జాయిన్ అయిన తరువాత మోసాలకు గురికాబడి, అనేకరకాల అగచాట్లు పడేటటువంటి పరిస్థితి నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యార్థులకి ఒక సువర్ణవకాశాన్ని కలిగించిన నాయకుడు డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి. 20సంవత్సరముల క్రితం చూస్తే ఇంజనీరింగ్ చదవాలన్నా, మెడిసిన్ చదవాలంటే, తప్పనిసరిగా వేరే రాష్ట్రాల మీద ఆధారపడవలసినటువంటి పరిస్థితి ఉండెను. ఈరోజు ఈ రాష్ట్రంలో ఇంజనీరింగ్, వైద్య కళాశాలలను నెలకొల్పి ఉన్నత స్థాయిలో విరివిగా విద్య లభించేట్లుగా అవకాశాలు కల్పించిన ఘనత కేవలం ఈ ప్రభుత్వానికే దక్కుతుందన్న విషయాన్ని మీకు మరోసారి మనవి చేస్తున్నాను. బిట్స్ క్యాంపస్, ఐఐటి క్యాంపస్ కానివ్వండి, రాజీవ్ టెక్నాలజీ మిషన్, వృత్తి విద్యామిషన్ కార్యక్రమం, ట్రిపుల్ ఐటి కానివ్వండి, ఏ విధంగా చూసుకున్నా ఈ రాష్ట్రంలో ఉన్నత విద్య, సాంకేతిక విద్య గురించి ఈ ప్రభుత్వం చాలా దార్శనికతతో ఆలోచించి, ఆచరణలోకి తీసుకువచ్చేటటువంటి ప్రయత్నాన్ని ఈ సభ ద్వారా మనమందరం అభినందించవలసినవసరం ఉంది. పెద్దలు రామయ్యగారు వ్యవస్థలో ఉన్నటువంటి లోటుపాట్ల గురించి చెప్పారు. ఏ వ్యవస్థ అయినా కాళ్లూనుకునే సమయంలో కొన్ని బాలారిష్టాలుంటాయి. వాటినన్నింటిని అధిగమించి ఒక సుస్థిరమైన వ్యవస్థగా రూపొందడానికి మనందరి సలహాలు అవసరమే గానీ, దానిని వెనక్కి లాగేటటువంటి ప్రయత్నం మాత్రం చేయకూడదనేటటువంటి విషయాన్ని ఈ సందర్భంగా మీకు మనవి చేస్తున్నాను. సాధారణ ప్రభుత్వ పాఠశాలలో చదివేటటువంటి విద్యార్థులు, రాజమండ్రి పట్టణ ప్రాంతంలోని మున్సిపాలిటీలలో చదివేటటువంటి విద్యార్థులలో 550 మార్కులు సంపాదించినవారు 13 ఉంటే, వారికి ట్రిపుల్ ఐటిలో జాయిన్ అయ్యేటటువంటి అవకాశం లభించింది. దారిద్ర్య రేఖకు దిగువన నివసించే కుటుంబాల వారి పిల్లలకి ఇలాంటి ట్రిపుల్ ఐటిలో చదువుకునేటటువంటి అవకాశం లభించిందంటే ఈ ప్రభుత్వం తీసుకున్న ప్రత్యేకమైన శ్రద్ధే కారణమని మనవి చేస్తున్నాను. ఎలాంటి ఇన్‌స్టిట్యూషన్‌లో అయినా ప్రభుత్వం యొక్క చొరవ వలన విద్యార్థులందరూ లాభపడుతున్నారు.

మ.1.20

ముఖ్యంగా విశ్వవిద్యాలయాల ఏర్పాటు. మీకు తెలుసు ఆ రోజుల్లో మా ప్రాంతానికి సంబంధించి ఆంధ్ర విశ్వ కళాపరిషత్‌లో విద్యార్థిగా ఉండాలంటే అదొక స్వప్నంగా ఉండేది. ఆ స్వప్నం సాకారం చేసుకోవాలని అనుకున్నా, ఆనాటి విద్యార్థుల ఉద్యమాల వల్ల, మేము అక్కడ సీట్లు సంపాదించుకోలేక, కేవలం చిన్న చిన్న కళాశాలల్లో పి.జి. పూర్తి చేసుకోవలసిన పరిస్థితి ఆ రోజున వచ్చింది. ఈ రోజు ఏ విద్యార్థి అయినా ఉన్నత చదువులు చదువుకోవాలనే ఆసక్తి ఉన్నట్లయితే, పెద్ద పెద్ద విశ్వవిద్యాలయాల్లోనే చదువుకునే మహత్తర అవకాశం కల్పిస్తున్న ప్రభుత్వం ఈ ప్రభుత్వం అనే మాట మీకు మనవి చేస్తున్నాను. అన్నిటి కంటే ముఖ్యమైనది, మనం

విద్యను మానవీయ కోణంలో చూడాలనే మాట చెపుతున్నాము. ఆ మానవీయ కోణంలో ప్రతి కార్యక్రమాన్ని అమలుచేయడమే రివాజుగా మార్చుకున్న ఈ ప్రభుత్వం, ఎవరైతే సాంకేతిక విద్య చదువుకోవాలనుకుంటున్నారో, వారు ఆర్థికంగా వెనకబడినట్లయితే , వారు కుల రీత్యా వెనకబడినట్లయితే, వారందరూ చదువుకోవడానికి వీలుగా ఫీజు రీఇంబర్స్‌మెంట్ అనే కార్యక్రమాన్ని అమలు చేస్తోంది. ఈ కార్యక్రమ వల్ల ఈవేళ ఈ రాష్ట్రంలో ఉన్నత విద్యలో గాని, సాంకేతిక విద్యలో గాని అత్యుత్తమ వ్యక్తుల్ని తయారుచేసే అవకాశాన్ని ఈ ప్రభుత్వం కల్పిస్తోంది.

ముఖ్యంగా మానవ వనరుల అభివృద్ధి గురించి మనం మాట్లాడుతున్నాం. మానవ వనరుల అభివృద్దే సూచికగా చాలా విషయాలు చెపుతుంటాము. ప్రపంచ వ్యాప్తంగా మానవ వనరుల అభివృద్ధి చేసుకోవాలనే తలంపు ఏదయితే ఉందో, అందులో భాగంగానే ఈవేళ ఉపాధి అవకాశాలతో కూడిన విద్యను అందించాలనే ఆలోచనతో ఈ ప్రభుత్వం చేస్తున్న ప్రత్యేక కార్యక్రమం వృత్తి విద్యా మిషన్. హైస్కూల్ చదువు పూర్తయిన తర్వాత, ఎవరైతే విద్యారులు తమ చదువులు కొనసాగించాలనుకుంటున్నారో, అటువంటి వారు సమకాలీన వృత్తి విద్యల్లో రాణించగలరనే ఉద్దేశ్యంతో, ఆ రకమైన విద్యా కోర్సులను ఏర్పాటు చేయడానికి పూనుకున్న ఈ ప్రభుత్వానికి మనమందరం పూర్తి స్థాయిలో తప్పనిసరిగా సహాయం అందించవలసిన అవసరం ఉంది. దానితోపాటు, మరో ముఖ్యమైన అంశం ఇంటర్మీడియేట్ స్థాయికి వచ్చేటప్పటికి ఈవేళ మన రాష్ట్రంలో మెడిసన్ చదవాలంటే కేవలం బైపిసి మాత్రమే తీసుకోవాలి. అదే విధంగా ఇంజనీర్ కావాలంటే ఎం.పి.సి. తీసుకోవాలి. అయితే పక్కనున్న తమిళనాడు, కర్ణాటకల్లో అయితే ఎంబైపిసి అనే కోర్సు ఉంది. అది చదివిన వారు అటు మెడిసన్ చదవడానికి, ఇటు ఇంజనీరింగ్ చదవడానికి అవకాశాలున్నాయి. కాబట్టి మన రాష్ట్రంలో కూడా ఇంటర్మీడియేట్ స్థాయిలో ఎంబైపిసి సబ్జెక్టులు పెట్టినట్లయితే, తర్వాతి కాలంలో వారు వైద్య విద్య, ఇంజనీరింగ్ విద్య చదువుకోవడానికి అవకాశం ఉంటుంది, కాబట్టి ఆ రకంగా ఆలోచించివలసిన అవసరం ఉందనే మాట మీకు మనవి చేస్తున్నాను. ఫీజు రీఇంబర్స్‌మెంట్ విషయంలో ప్రభుత్వం కేవలం వెనుకబడిన తరగతుల విద్యార్థులకు మాత్రేమే కాకుండా, ఆర్థికంగా వెనుకబడిన ఇతర కులాలకు చెందిన విద్యార్థులకు కూడా ఈవేళ ప్రభుత్వం వర్తింపచేస్తోంది. ఈవేళ మన సమాజాన్ని చూసుకుంటే, disparities బాగా పెరిగిపోయాయి. దాని వల్ల అనేక ఇతర కులాల వారు ఆర్థికంగా పరిపుష్టిగా లేకపోవడం వల్ల మేధావుల్లాంటి పిల్లల్ని కన్నప్పటికీ కూడా, వారిని చదివించుకోలేని పరిస్థితి ఈ వేళ ఉన్న సందర్భంలో ప్రభుత్వం ముందుకు వచ్చి, వారికి బాసటగా నిలిచి, వారికి చదువుకునే అవకాశాన్ని కల్పిస్తోంది ఈ ఫీజు రీఇంబర్స్‌మెంట్ విధానంతో. అదే విధంగా ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి మైనార్టీ విద్యార్థులు ఎవరైతే ఉన్నారో, వారికి కూడా నాలుగు శాతం రిజర్వేషన్ సౌకర్యం కల్పించడం వల్ల ఈవేల అనేక వేల మంది మైనార్టీ విద్యార్థులు మెడిసన్, ఇంజనీరింగ్ వంటి ఉన్నత చదువులు చదువుకునే అవకాశాలు పొందుతున్నారనే మాట ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ముఖ్యంగా వృత్తి విద్యా కోర్సులకు వచ్చేటప్పటికీ, ఈ విషయంలో కూడా మనం స్థానికంగా లభ్యమయ్యే వనరుల్ని దృష్టిలో పెట్టుకుని, వనరుల ద్వారా ఏ రకమైనటువంటి కార్యక్రమాలు, ఏ రకమైన చదువు చదువుకోవచ్చే ఆ రిసోర్సెస్ బేస్డ్‌గా ఆ ప్రాంతంలో ఆ వృత్తి విద్యా కోర్సుల్ని ప్రారంభించాలనే మాట మనవి చేస్తున్నాను.

మరొక అంశం ఏమిటంటే, ఎంతో ఘనకీర్తి చరిత్ర గల్గిన రాజమహేంద్రవరంలో నన్నయ విశ్వ విద్యాలయాన్ని ప్రారంభించడం జరిగింది. అయితే ఈ విశ్వ విద్యాలయానికి కావలసిన భవనాలు నిర్మించేందుకు అవసరమైన స్థల సేకరణ విషయం పెద్ద సమస్యగా మారింది. కాబట్టి ఈ సందర్భంగా ప్రభుత్వానికి మనవి చేసేదేమనగా, మామూలుగా బలహీన వర్గాల కొరకు ఇళ్లు నిర్మించేందుకు అవసరమైన స్థల సేకరణ చేసేందుకు ఆయా జిల్లా కలెక్టర్లకు ప్రభుత్వం ఏ విధంగా అయితే విచక్షణా అధికారాలను ఇస్తుందో, అదే పద్ధతిలో విద్యా

రంగానికి భూములు కావలసి వచ్చినపుడు, భూసేకరణ విషయంలో అటువంటి విచక్షణా అధికారాలను ఇచ్చినట్లయితే ఈ భూసేకరణ అనేది తొందరగా జరుగుతుంది, జరిగి తద్వారా ప్రతి విశ్వ విద్యాలయం కూడా మనం కోరుకున్న విధంగా అన్ని రకాలుగా ఉన్నత విద్యా రంగంలో ముందుకు వెళ్లగల్గుతుందనే ప్రగాఢ నమ్మకం నాకు ఉంది. అటువంటి కార్యక్రమాలు చేపట్టవలసిన అవసరం ఉందనే మాట మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, ఈవేళ ఉన్నత విద్య ఒక మంచి రూపాన్ని సంతరించుకునే పరిస్థితులు రాష్ట్రంలో నెలకొన్నాయి. ఇందాక పెద్దలు చెప్పినట్లుగా, ఉన్నత విద్య పట్ల ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంది, దానితోపాటు మంచి progressive thoughts ఉన్న ఒక మంచి మంత్రి కూడా ఉన్నారు. ఈ సందర్భంగా ఉన్నత విద్యకు సంబంధించి, సాంకేతిక విద్యకు సంబంధించి ఏవైనా లోపాలుంటే, బాలారిష్టాలుంటే, వాటిని సరిదిద్దడానికి, అధిగమించడానికి సాధ్యమైనంతమేరకు మనమందరం కలిసి పనిచేసే ఒక ప్రయత్నం చేద్దాం. ఆ ప్రయత్నం ఈవేళ కొడగట్టిన దీపంలాగా ఉన్నదని భావించినట్లయితే, మనమందరం ఆ దీపం గాలిలో ఆరిపోకుండా ఆ దీపానికి చేతులు అడ్డం పెడదాం, ఆ దీపం మరింత ఉజ్వలంగా వెలిగేలా మనమందరం కలిసి కృషి చేద్దామనే మాట చెపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బి. మోహన్ రెడ్డి : సార్, గతంలో మంత్రిగారు యూనివర్సిటీల పాలక మండళ్లల్లో ఎమ్.ఎల్.సి.లను కూడా సభ్యులుగా చేరుస్తామని హామి ఇచ్చారు. వారు ఇప్పుడు ఇచ్చే రిప్లయ్‌లో మరొకసారి దాన్ని ప్రస్తావించి, అది అమలు జరిగేలా చూడవలసిందిగా గౌ.మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ వి. భూపాల్ రెడ్డి (మెదక్) : అధ్యక్షా, సాంకేతిక విద్య గురించి కొన్ని విషయాలు చెప్పదలచుకున్నాను. మాకు ఒక ఇంజనీరింగ్ కళాశాల ఉంది. ఇంజనీరింగ్ కళాశాలలకు సంబంధించి కొన్ని సమస్యలున్నాయి. వాటిని ప్రభుత్వ దృష్టికి తీసుకుని రావాలనే అభిప్రాయంతో చెప్పడం జరుగుతోంది. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో సుమారు 617 ఇంజనీరింగ్ కళాశాలలు ఉన్నాయి. ఒకవైపేమో ఇంజనీరింగ్ సీట్ల సంఖ్య పెరుగుతుంటే, మరో వైపు విద్యార్థుల సంఖ్య తగ్గి, కళాశాలల యాజమాన్యాలకు చాలా ఇబ్బందులు కల్గుతున్నాయి. ముఖ్యంగా ఇంజనీరింగ్ కళాశాలల్లో అడ్మిషన్ల విషయం వచ్చేసరికి, జూన్, జూలై నెలల్లో అడ్మిషన్లు జరపవలసింది పోయి, ఆగష్టు, సెప్టెంబరు దాకా జరపకపోవడం వల్ల మొదటి సంవత్సరం విద్యార్థుల్లో దాదాపు 22 శాతం మంది ఫేయిల్ అవుతూ వస్తున్నారు. దాని వల్ల చివరి సంవత్సరం వచ్చేసరికి విద్యార్థుల విద్యా ప్రమాణాలు తగ్గి, ఉద్యోగావకాశాలు కోల్పోతున్నారు. అటు కాలేజీల యాజమాన్యాలకు నష్టం, ఇటు విద్యార్థులకు నష్టం జరుగుతోంది. కనుక నేను ప్రభుత్వాన్ని కోరేదేమిటంటే, జూన్, జూలై నెలల్లోగా అడ్మిషన్లు పూర్తయ్యే విధంగా చూసినట్లయితే సాంకేతిక విద్య సవ్యంగా సాగుతుంది. కాబట్టి ఈ విషయంలో ప్రభుత్వం తప్పకుండా శ్రద్ధ తీసుకోవాలి.

ఆ తర్వాత ఇంజనీరింగ్ విద్యార్థుల సంఖ్య పెరుగుతుంటే, మరో పక్క డిప్లొమా విద్యార్థుల సంఖ్య తగ్గుతూ వస్తోంది. ఇంజనీరింగ్, డిప్లొమా విద్యార్థుల నిష్పత్తి 1: 4 ఉన్నట్లయితే విద్యా విధానం సవ్యంగా ఉంటుంది. కాని మన రాష్ట్రంలో రాను రాను డిప్లొమా కోర్సులు నేర్పే కళాశాలల సంఖ్య తగ్గుతూ వస్తోంది. కాబట్టి తప్పనిసరిగా కాలేజీల్లో డిప్లొమా కోర్సులను ప్రవేశపెట్టాలి. లేకపోతే కాలేజీలకు పర్మిషన్ ఇవ్వమని ఖచ్చితంగా చెప్పాలి. అప్పటికి గాని కొరత తీరదు.

అంతేకాకుండా, అడ్మిషన్లు పూర్తయిన తర్వాత కలిగే కష్టనష్టాల గురించి తెల్పడం జరిగింది. సాంకేతిక విద్యలో ప్రొఫెషనల్ కోర్సుల వల్ల ఎవరికీ లాభం కల్గడం లేదు. విద్యార్థులకు ప్రయోగాత్మకంగా ఉపయోగపడే విధంగా జాబ్ ఓరియంటెడ్ కోర్సులను పెట్టినట్లయితే చాలా బాగుంటుందనే అభిప్రాయం చాలా మంది మనస్సుల్లో ఉంది. కాబట్టి జాబ్ ఓరియంటెడ్ కోర్సులను ప్రవేశపెట్టవలసిందిగా నేను మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

విద్యార్థులో నైపుణ్యాన్ని పెంచడానికి గాను కేసు స్టడీ అనే ప్రయోగాత్మక పద్ధతుల్ని ఎందుకు అమలుపరచడం లేదు ప్రయోగాత్మక కళాశాలలను ఎందుకు ఆధునీకరించడం లేదు అనే మాట ఒకటి ఉంది. మారుమూల గ్రామీణ ప్రాంత విద్యార్థుల ప్రయోజనాల కోసం నిష్ణాతులైన ఉపన్యాసకుల చేత వారి ఉపన్యాసాలను వినిపించడానికి వీలుగా e-learning; e-lessons విధానాల్ని ప్రవేశపెట్టినట్లయితే, వారు ఇచ్చే ఉపన్యాసాలు మారుమూల ప్రాంత విద్యార్థులకు లాభం చేకూరుతుంది. కాబట్టి అటువంటి విధానాల్ని ప్రవేశపెట్టవలసిందిగా నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

మ. 1.30

ఇ లెర్నింగ్ వలన మారుమూల విద్యార్థులకు ఉపాధ్యాయులకు కూడా అవకాశం ఉంటుంది. చూచి చెప్పే దానిలో మార్పు వస్తుంది కనుక ఇది చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఇంజనీరింగ్ విద్యార్థులు నాలుగు సంవత్సరాలు చదివిన తరువాత అప్రెంటీస్‌కు పోవలసి ఉంటుంది. దీనికి చాలా మంది పరిశ్రమల యజమానులుఒప్పుకోవడంలేదు. నేను ప్రభుత్వాన్ని కోరేది మనం పరిశ్రమలకు ఏదయితే అనుమతి ఇస్తున్నామో, వారు తప్పనిసరిగా ఇంతమంది విద్యార్యులను అప్రెంటీస్‌లుగా తీసుకోవాలనే విధానం పెడితే, సరైన పద్ధతిలో విద్యార్థులకు అవకాశం వస్తుంది. ఆ సర్టిఫికెట్‌తో ఉద్యోగం దొరుకుతుంది. లేకపోతే పలుకుబడి ఉన్నవారికి అవకాశం ఉంటున్నది లేకపోతే చాలా కష్టంగా ఉంది. కాబట్టి ప్రభుత్వం దీనిని దృష్టిలో పెట్టుకుని ఈ నిబంధన చేయాలని మీదృష్టికి తెస్తున్నాను. విద్యార్థులు చాలా గ్రామాల నుండి వచ్చేవారికి ట్రాన్స్‌పోర్టేషన్ సమస్య ఎక్కువగా ఉంది. కొన్ని కాలేజ్‌లు రవాణా ఏర్పాటుచేస్తున్నాయి. కొన్నిచోట్ల లేవు. దీనికి ఆర్‌టిసి బస్సులు గానీ, లేకపోతే మరొక ఏర్పాటు గాని ప్రభుత్వం ఆలోచిస్తే బాగుంటుందనే విషయం మనవిచేస్తూ, నా ఆలోచనలను పరిగణనలోకి తీసుకుని తప్పకుండా తగు నిర్ణయం తీసుకోవాలని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

MR.DEPUTY CHAIRMAN: The House is adjourned to meet again at 10.00 A.M. on 19th August, 2009.

(Then the House adjourned at 1.32 P.M. to meet again at 10.00 A.M. on 19th August, 2009).